
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, : fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 340 పేజీలు: 12 వెల: 6.50

## తమిళ అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్


## ప్రశాంత్ కిశోర్ దీక్ష భగ్నం, రిమాండ్‌కు తరలింపు

9లో

# కొత్త వైరస్‌పై హైఅలర్ట్

### అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో ఐసోలేషన్ వార్డులను సిద్ధంగా ఉంచాలన్న సిఎం చంద్రబాబు

### ఇప్పటి దాకా ఎటువంటి అనుమానిత కేసులు రాలేదన్న అధికారులు



**విజయవాడ, జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో హెచ్‌ఎంపీవీ (వైరస్) కేసులు వెలుగు చూడటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈవైరస్ లక్షణాలకు సంబంధించి పూర్తి శాస్త్రీయ సమాచారంతో పాటు, వైద్యచికిత్స, నివారణ విధానాలపై అవగాహన కలిగి ఉండేలా వైద్యులకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పూర్తి అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో హెచ్‌ఎంపీవీ కేసులు ఇప్పటివరకు ఒక్కటి కూడా నమోదు కాలేదని అధికారులు ముఖ్యమంత్రికి తెలియచేశారు. రాష్ట్రంలోకి కొత్తగా వచ్చి వెళ్లే వాళ్ళపై దృష్టి పెట్టాలని, ఎక్కడ అనుమానం ఉన్నా పూర్తిస్థాయి పరీక్షలు జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్ధేశించారు. గత రెండు రోజులుగా కర్నాటక మరియు గుజరాత్‌లో నమోద్యైన కొన్ని కేసులు మరియు సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న వార్తల నేపథ్యంలో హెచ్.ఎం.పి.విపై టెలికాన్ఫరెన్స్‌లో అత్యంత జాగురకతతో వ్యవహరించాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో హెచ్.ఎం.పి.వి ప్రస్తుత పరిస్థితిపై భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్య మంత్రి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, సీ.హెచ్.ఎఫ్.డబ్ల్యూ ఆరోగ్య శాఖ అన్ని విభాగాధిపతులు. శాఖ సీనియర్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఇంటార్టక్ అయ్యారు. 2001 నుండి ఈ వైరస్ ఉనికిలో ఉందని, మరణాల రేటు చాలా తక్కువగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రాష్ట్రంలో సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్ (SARI) మరియు ఇన్‌ఫ్లుయెంజా లైక్ ఇన్‌ఫెక్షన్ కేసుల్లో పెరుగుదల లేదని. ఎటువంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు. ఈ వైరస్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు ముఖ్యమంత్రికి, ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్‌లకు తెలిపారు. అక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్. ఇన్‌ఫ్లుయెంజా లైక్ ఇన్‌ఫెక్షన్ కేసులపై అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వా >>2





## వ్యాపిస్తున్న హెచ్‌ఎంపివి

### మూడు కేసులు నమోదు

### అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, జనవరి 6:** ఆసియా అగ్రదేశం చైనాలో వెలుగులోకి వచ్చిన హెచ్‌ఎంపివి వైరస్ ఇపుడు భారత్‌లోకి ప్రవేశించింది. చైనాకు పొరుగుననే ఉన్న మరికొన్ని దేశాలకు ఈ వైరస్ విస్తరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా శీతలప్రాంతం ఉన్న దేశాల్లో ఈవైరస్ వ్యాపిస్తోంది. చైనాలో కట్టుదిట్టమైన చర్యలుచేపట్టినప్పటికీ వైరస్ విస్తరిస్తోంది. అదే వైరస్ ఇపుడు భారతలో కూడా వెలుగులోకి వచ్చింది. మొత్తం మూడుకేసు >>2



క్రాప్స్‌పేలోడ్‌లో మొలకెత్తిన అలసంద విత్తనాలు

## అంతరిక్షంలో మొలకెత్తిన అలసంద విత్తనాలు

### ఇస్రో పరిశోధనకు రెక్కలొచ్చే రోజు సమీపంలోనే..

**శ్రీహరికోట (తడ), జనవరి 6 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎప్పటికప్పుడు సరికొత్త ప్రయోగాలు చేస్తూనే ఉంది. ప్రస్తుతం అంతరిక్ష కక్ష్యలోనే అలసంద విత్తనాలు ప్రవేశపెట్టి అవి మొలకలెత్తడంతో శాస్త్రవేత్తలు సంబరపడుతున్నారు. గత నెల 30న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్లో రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలతో పాటు మరో 24 పేలోడ్లను కక్ష్యలోకి చేర్చిన విషయం తెలిసిందే. ఈ 24 పేలోడ్లలో నాలుగవ నంబర్‌లో క్రాప్స్ (కాంపాక్ట్ రీసెర్చ్) అనే పేలోడ్ కూడా ఉంది. ఈ పేలోడ్‌లో తమకు తాము పరిభ్రమించకుండా రాకెట్ 4వదశలో ఏర్పాటు చేసిన పోయంలో అమర్చబడి ఉంటాయి. ఇందు >>2



## నేటి నుంచి సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,జనవరి 6,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజలు నూతన సంవత్సరంలో ఆనందోత్సహాలతో జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే నేటి నుంచి సంక్రాంతి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07078 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7న మంగళవారం రాత్రి 8గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి బుధవారం ఉదయం 8గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. 13న నాందేడ్ నుంచి కాకినాడటౌన్‌కు వెళ్లే నెంబర్ 07487ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.25గంటలకు నాందేడ్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.10గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినా టౌన్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07488ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7,14వ >>2

# సంపద సృష్టించి సంక్షేమం




సోమవారం కుప్పం ద్రవిడ వర్సిటీ ఆడిటోరియంలో స్వర్ణకుప్పం విజన్ డాక్యుమెంట్-2029ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, తదితరులు

### లక్ష్యాల సాధనకు వెనుకాడను

### రూపాయి అవినీతి జరిగినా వదలను..

### 7నెలల్లోనే 5లక్షల కోట్ల పెట్టుబడులు: సిఎం చంద్రబాబు

### స్వర్ణకుప్పం విజన్ డాక్యుమెంట్-2029 లాంఛనంగా ప్రారంభం

**కుప్పం, జనవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని పైకి తేవాలన్నదే తన లక్ష్యమని రాష్ట్రంలో స ంపద సృష్టించి ప్రజలకు స ంక్షేమ పథకాలు అందిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సోమవారం కుప్పం ద్రవిడ వర్సిటీలో స్వర్ణకుప్పం విజన్ డాక్యుమెంట్ 2029ను సిఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజలు, మేధావులు, యువత, విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసం గించారు. తాను లక్ష్యాల సాధనకు వెనుకాడనని పేర్కొన్నారు. రాష్ట్రంలో రూపాయి అవినీతి జరిగినా వదిలిపెట్టేది లేదన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ విధ్వంసకపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని విమర్శించారు. అభివృద్ధి ఆపేసి ప్రజల్ని అణిచే ప్రయత్నాలు చేశారన్నారు. భూ కబ్జాలు, బలవంతంగా భూములు లాక్కోవడం, 22ఎలో భూములు నమోదు చేయడం వంటి చర్య లకు పాల్పడ్డారన్నారు. తమకు వస్తున్న సమస్యల్లో 50-60శాతం భూసమస్యలపైనేనన్నారు. త్వరలోనే రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. తాను, ప్రధాని మోడీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముగ్గురూ కలసి ఎన్నికలకు వస్తే ప్రజలు తమపై నమ్మకంతో 93శాతం ఓట్లతో గెలిపించారన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలల్లోనే రాష్టానికి 4-5లక్షల కోట్ల పెట్టుబడులు, 5లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఇది ప్రభుత్వంపై ఉన్న విశ్వాసంతో సాధ్యమైందన్నారు. రాజధాని అమరావతిని లైన్‌లో పెట్టామని, పోలవరం ప్రాజెక్టు పనులు సైతం చేస్తున్నామన్నారు. తనకు అధికారులనుంచి హార్డ్‌వర్క్ అవసరం లేదని స్మార్ట్ వర్క్ ఉంటే చాలని సిఎం పేర్కొన్నారు.

**ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ నెంబర్‌వన్ :** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో వికసిత భారత్ లక్ష్యాలతో 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్‌వన్ అవుతుందని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. దేశ విదేశాల్లో సైతం భారతీయులు నెంబర్‌వన్‌గా ఉంటారన్నారు. యుఎస్‌ఎలో ఆ దేశస్తుల తలసరి ఆదాయం 60 వేలు ఉంటే, భారతీయులది 1.20లక్షలుగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తాను విజన్ 2047కు శ్రీకారం చుట్టానన్నారు. హైదరాబాద్‌ను హైటెక్ సిటీ, ఐటి పరిశ్రమలతో తాను అభివృద్ధి చేశాక ఇప్పుడు మహానగరం అయిందని తెలంగాణకు వచ్చే ఆదాయం హైదరాబాద్‌నుంచే వస్తోందన్నారు. 2014-19మధ్య సిఎజిఆర్ 13.5శాతం ఉంటే వైఎస్సార్సీ పాలనలో నాలుగుశాతానికి తగ్గిందన్నారు. తద్వారా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు.

**ప్రతి నియోజకవర్గానికి ఓ విజన్ రూపకల్పన :** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఓవిజన్ రూపకల్పన చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అలాగే ప్రతి ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావడమే తన విజన్ అని పేర్కొన్నారు. శాసనసభ్యులు తమ నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండాలని వారి సమస్యలు పరిష్కరిస్తే ప్రజల అభిమానంతో శాశ్వతంగా ఎమ్మెల్యేలుగా ఉండ వచ్చన్నారు. అందుకు కుప్పం నియోజకవర్గం ఉదాహరణ అన్నారు. ఇక్కడ తెదేపా జెండా తప్ప మరొకటి ఇంతవరకు ఎగరలే దనే విషయం గుర్తుచేశారు. నిర్దిష్ట ఆశయాలతో డా॥ >>2

## రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 4,14,40,447

### పురుషులు 2,02,88,543

### మహిళలు 2,10,81,814

### జాబితా విడుదల చేసిన ఇసి

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814 మందిగా నమోదు కాగా పురుష ఓటర్లు సంఖ్య 2,02,88,543గా నమోదు అయ్యింది. సర్వీసు ఓటర్ల సంఖ్య 66,690గా ఉంది. థర్డ్ జండర్ ఓటర్ల సంఖ్య 3400గా ఉన్నారు. రాష్ట్రంలోని పోలింగ్ కేంద్రాల సంఖ్య 46,397కు పెరిగింది.

గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాల పెరుగుదల నమోదు అయ్యింది. గత జాబితాతో పోలిస్తే 1819 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్ల సంఖ్య 5,14,646 గా నమోదు అయ్యారు. ఈ మేరకు ఓటర్ల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి విడుదల చేసారు.

## పిల్లల్ని హత్యచేసి దంపతుల ఆత్మహత్య..

9లో

### బెంగళూరులో ఐటి భార్యాభర్తల విషాద ఉదంతం

# ఇంటి నిర్మాణానికి కొత్త పాలసీ

### అన్ని అనుమతులు ఒకే పోర్టల్ నుంచి

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఇల్లు కట్టుకోవాలన్నా, లే అవుట్లకు అనుమతులు కావాలన్నా ఇకపై రోజుల తరబడి వేచి చూడాల్సిన పని లేదు. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం అంతకన్నా లేదు. కూటమి ప్రభుత్వం సింగిల్ విండో విధానం ద్వారా భవన నిర్మాణాలకు అన్నిరకాల అనుమతులు ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది. స్థిరాస్తి వ్యాపారానికి ఊరట కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైఎస్సార్సీపీ పాలనలో కుదేలైన భవనాలు, లేఅవుట్ల అనుమతులు సులభతరం చేసింది. భవన నిర్మాణాలకు అన్ని రకాల అనుమతులు సింగిల్ విండో విధానం ద్వారా ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది. గత వైఎస్సార్సీపీ ఐదేళ్ల హయాంలో పట్టణాభివృద్ధి సంస్థ అను >>2

# భద్రతా దళాల వాహనం పేల్చివేత



### ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల పంజా

### 9 మంది జవాన్ల మృతి

### ఆరుగురికి తీవ్రగాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**చర్ల : జనవరి 6, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కుత్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేలి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టి వాహనంలో తిరుగు ప్రమాణం అయిన భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు శక్తివంతమైన ఐఈడి బాంబ్ ను పేల్చడంతో వాహనంలో ఉన్న ఎనిమిది మంది డిఆర్జీ జవాన్లతోపాటు వాహన డ్రైవర్ మృతిచెందారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన సమయంలో వాహనంలో పదిహేను ప్రమాణిస్తున్నట్లు తెలిసింది. మావోయిస్టులు అమర్చిన ఐఈడితో బలగాలు ప్రమాణిస్తున్న వాహనం నుజ్జునుజ్జు అయ్యింది. ఆప్రాంతంలో భారీ గొయ్యి పడింది. గాయపడిన బలగాలను హుటాహుటిని బీజాపూర్ జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. ఈ ఘటనపై బస్తర్ రేంజి డిఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ మావోయిస్టు దాడిలో తొమ్మిది మంది మృతిచెందారని ఘటనా ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందని ఆయన అన్నారు. ఘటనకు గల కారణాలపై అన్వేషిస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. కాగా యేడాది కాలంగా ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులపై >>2

## పొగమంచు ప్రమాదం శ్రీవారి భక్తులపైకి దూసుకెళ్లిన 108 అంబులెన్స్

### ఇద్దరు మహిళలు మృతి

### ముగ్గురికి గాయాలు

**చంద్రగిరి, జనవరి 6 ప్రభాతవార్త:** దట్టమైన పొగుమంచు కమ్ముకోవడంతో కానరాని శ్రీవారి భక్తులపైకి 108 అంబులెన్స్ దూసుకెళ్ళిన దుర్ఘటన సోమవారం వేకువజామున నరశింగాపుం-ఏ.రంగంపేట మధ్యన చోటు చేసుకున్నది. వివరాల్లోకెళితే మదనపల్లికి చెందిన వ్యక్తి గుండెపోటుకు గురవడంతో 108 అంబులెన్స్‌లో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలిస్తున్నారు. అదేవిధంగా అన్నమయ్యజిల్లా, రామసముద్రం మండలం, చం పాలపల్లికి చెందిన రెడ్డెమ్మ(40), లక్ష్మమ్మ (45), యశోద, తులశమ్మ, రమేష్ కాలి నడకన తిరుమల శ్రీవారి దర్శనార్థం వస్తున్నారు. తిరుపతి-మదనపల్లి జాతీయ రహదారి నరశింగారం-ఏ.రంగంపేట మధ్యన నడచి వస్తుండగా వెనుక నుండి వేగంగా వచ్చిన 108 అంబులెన్స్ పొగమంచులో ముందు వెళ్తున యాత్రికులను గుర్తించే లోపునే దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో రెడ్డెమ్మ, లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. మిగినలి ముగ్గురు గాయాలపాలయ్యారు. సమాచారం >>2

# రాజకీయాలకు అతీతంగా విద్య

### చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు, ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్:మంత్రి లోకేష్




సోమవారం ఉండి నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్. చిత్రంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ

**భీమవరం: జనవరి 6,ప్రభాతవార్త:** విద్యార్థులు భవిష్యత్ మార్గ నిర్దేశకులు అని, పాఠశాల విద్య నుండే ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తుకు ఏర్పరచుకోవాలని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోమవారం ఉండి నియో జకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకు స్థాపన చేశారు. ఈ సంధర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యా రంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి, వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ అభిమతం అన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నేను మొదటి నిర్ణయం తీసుకున్నాను అన్నారు. నేను మంత్రి అయిన వెంటనే రాజకీయ నాయకుల ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేసానన్నారు. స్కూల్స్‌లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. 108 ఏళ్ల చరిత్ర కలిగి ఇటీవల ఆధునీకరించిన ఉండి జెడ్పిహై స్కూల్ భవనంతోపాటు బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులను మంత్రి లోకేష్ ప్రారంభించారు. హైస్కూలునుంచి గ్రామంలోకి రూ.18లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఉండి హైస్కూలు నుంచి పెదఅమిరంలో దివంగత రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత రతన్ టాటా మార్గ్‌గా నామకరణం చేసిన భీమవరం - ఉండి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. సాగి ప్రసాదరాజు సౌజన్యంతో 35లక్షలతో వాటర్ ప్లాంట్‌ను మంత్రి లోకేష్ వేదికపై నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన అమిరంలోని ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ 108ఏళ్ల చరిత్ర కలిగిన ఈ స్కూలు ప్రారంభోత్సవానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. మనసున్న మహారాజు పీవీజీ రాజు విద్యాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారన్నారు. ఆయన >>2

## ఆరులేన్ల హైవేకి రూ.963.93 కోట్లు

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం రోడ్ల అనుసంధానం చేసే దిశలో కార్యచరణ చేపట్టింది. అన్ని ప్రధాన జాతీయ రహదారులను రాష్ట్ర రాజధాని అమరావతికి అనుసంధానం చేసే దిశలో అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అన్ని జాతీయ రహదారులను అనుసంధానం చేసి. రాజధానికి రాష్ట్రం పరిధిలోని అన్ని కీలక ప్రాంతాల నడుమ దూరాభారం తగ్గించాలనుకుంటుంది. ఈ క్రమంలో కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో పథకానికి అవకాశం కల్పించింది. ఏపీ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పలు జాతీయ రహదారుల విస్తరణకు ఇటీవల కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదే క్రమంలో తాజాగా అనకాపల్లి -అనంతపురం ఎన్ హెచ్ 16 కారిడార్‌ను ఎన్ హెచ్ 516డి లో షీలా నగర్ జంక్షన్ ను >>2

7-1pg2exHMNWJQE.qxd:7-1pg2exHMNWJQE.qxd 01/01/01 9:56 AM Page 1





సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల

# భద్రతా దళాల వాహనం పేల్చివేత

>> అక్కడి బిజెపి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది. ఈ క్రమంలో అనేక ఎన్ కౌంటర్లు జరిగాయి. ఇప్పటికి వరకు జరిగిన ఎదురుకాల్పుల్లో 200 మంది వరకు మావోయిస్టులు చనిపోగా మరో 180 మందిని అదుపులోకి తీసుకున్నారు. బస్తర్ అటవి ప్రాంతంలో మావోలపై భద్రతా బలగాలు క్రమక్రమంగా పట్టు సాధిస్తున్నాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు. మరోవైపు మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలలో యుద్ధప్రాతిపదికన బేస్ క్యాంపుల నిర్మాణాలు చేపట్టి మావోయిస్టుల అణిచివేతకు నిత్యం కూంబింగ్ ను ముమ్మరం చేసారు. జిల్లాలో మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలైన కొండపల్లి జీడిపల్లి కవ్వరుగుట్ట గ్రామాలలో నూతన క్యాంపుల నిర్మాణం చేపట్టి అడవిని జల్లెడ పడుతున్నారు. అబూజ్ మడ్ అటవి ప్రాంతంలో ఆదివారం జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా మరో జవాన్ చనిపోయాడు. ఈ ఘటన జరిగి ఇరవై నాలుగు గంటలు గడవకముందే కుత్రు అటవి ప్రాంతంలో మందుపాతర పేల్చి సంచలనం కలిగించారు. ఏడాది కాలంలో మావోయిస్టులు అనేక దఫాలు భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపిన పెద్దగా నష్టపోయిన సందర్భాలు లేవు బేస్ క్యాంపులపై రాకెట్ లాంఛర్లతో దాడులు చేసిన వాటిని భద్రతా బలగాలు తిప్పికొట్టాయి. కుత్రు ఘటనలో భద్రతా బలగాలపై మావోయిస్టులు మెరుపు దాడికి తెగి పైచేయి సాధించాయని చెప్పవచ్చు.

## శ్రీవారి భక్తులపైకి దూసుకెళ్లిన 108 అంబులెన్స్

>> అందుకున్న చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి సంఘటనా స్థలికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారిని దర్శించుకుందుకు వస్తున్న భక్తులు ప్రమాదానికి గురై మరణించడం పట్ల చూపరులను కంటతడిపెట్టించింది. పోలీసులు కేసునమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# నేటి నుంచి సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

>> తేదీల్లో సాయంత్రం 6.30గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 3.10గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. చర్లపల్లి నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07033ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7,9,13,15,17వ తేదీల్లో సాయంత్రం 7.30గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 5.50గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07034 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 8,10,14,16,18తేదీల్లో రాత్రి 8గంటలకు నర్సాపూర్ నుంచి బయలుదేరి మరసటిరోజు ఉదయం 8గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ నెల 8,11,15వ తేదీల్లో చర్లపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 02764ఎక్స్‌ప్రెస్ చర్లపల్లి నుంచి సాయంత్రం 6.55గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.15గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 02763ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9,12,16వ తేదీల్లో సాయంత్రం 4.55గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది.

కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07655ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9,16వ తేదీల్లో సాయంత్రం 5.30గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07656 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10,17వ తేదీల్లో రాత్రి 8.5గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.30గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.

# కొత్త వైరస్‌పై హైఅలర్ట్

>> నికి సాంకేతిక సలహాలు అందించడానికి. తదుపరి నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలకు మైక్రో బయాలజిస్ట్, పీడియాట్రీషియన్స్, పల్మోనాలజిస్ట్, నివారణ వైద్య ప్రొఫెసర్లతో టాస్క్ ఫోర్స్ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయబడింది సీఎం చంద్రబాబు వివరించారు. సమీక్షలో, హెచ్ఎంపీవీ ఒక సాధారణ కాలానుగుణ వ్యాధి. స్వల్పమైనదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రికి అధికారులు స్పష్టంగా వివరించారు. ఇది ఒక నిర్దిష్ట వైరస్ కాబట్టి, పరీక్షల కోసం, ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి వైరస్‌ను పరీక్షించడానికి యూనిప్లెక్స్ కిట్లను కొనుగోలు చేయాలని అధికారులను సూచించారు. అన్ని ప్రభుత్వ బోధనా. జిల్లా ఆసుపత్రులలో 20 పడకల ఐసోలేషన్ వార్డులను సిద్ధంగా ఉంచాలని. అవసరమైతే వాటిని పెంచుతామని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల అన్ని ప్రాంతాలలో ఆటో శానిటైజర్ డిస్పెన్సర్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. హెచ్ఎంపీవీ వైరస్‌పై అనుసరించవలసిన కార్యాచరణ ప్రణాళికలపై భారత ప్రభుత్వం విస్తృత సలహాను జారీ చేస్తుందని ఆ సలహా అందిన వెంటనే, దానిని రాష్ట్రంలో అనుసరిస్తామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అన్ని ఆసుపత్రులలో నిరంతరాయమైన ఆక్సిజన్ సరఫరా, ఆక్సిజన్ పైప్‌లైన్‌లు, లిక్విడ్ ఆక్సిజన్ సరఫరా ప్లాంట్లు లభ్యతను నిర్ధారించుకోవడానికి మాక్ డ్రిల్ నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.

# వ్యాపిస్తున్న హెచ్‌ఎంపివి

>> లు నమోదయినట్టు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. కర్ణాటక రాజధాని బెంగళూరు బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3,8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులకు ఈ వైరస్ సోకింది. అలాగే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కూడా ఒకరికి ఈ వైరస్ పాజిటివ్ వచ్చినట్టుగా ఐసిఎంఆర్ నిర్ధారించింది. అయితే ఈకేసులేవీ విదేశాలనుంచి భారత్‌కు వచ్చినవారిలో వెలుగుచూసినవి కావని, ఇక్కడే ఉద్భవించినవని చైనా, మలేసియా మరే ఇతర దేశంతో సంబంధంలేదని భారత్‌ప్రకటించింది. దేశవ్యాప్తంగా శ్వాసకోశ వ్యాధుల పరంగా ఐసిఎంఆర్ పర్యవేక్షణలోభాగంగా ఈరెండుకేసులు వెలుగులోకి వచ్చాయని కేంద్రం వెల్లడించింది. భారత్‌తోసహా ప్రపంచంలోని పలుదేశాల్లో ఈవైరస్ వ్యాప్తిలో ఉందని అనేక కేసులు కూడా నమోదయ్యాయని అయితే ఆందోళన చెందేస్థాయిలో లేదని వెల్లడించింది బెంగళూరులో మూడునెలల చిన్నారి వైరస్‌నుంచి రికవరీ అయి డిశ్చార్జికాగా మరో చిన్నారి చికిత్స పొందుతోంది. రాజస్థాన్‌కు చెందిన రెండునెలల బాలుడు శ్వాసకోశ సమస్యలతో అహ్మదాబాద్‌లోని ఆసుపత్రిలోచేరితే వైద్యులు హెచ్ఎంపివి పాజిటివ్‌గా గుర్తించారు. గతేడాది డిసెంబరు 26న గుర్తించినా ప్రైవేటు ఆసుపత్రి ఆలస్యంగా ప్రకటించిందని అహ్మదాబాద్‌మున్సిపల్ వైద్యాధికారి బావిన్ సోలంకి తెలిపారు. ప్రస్తుత ఐసోలేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. అయితే ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని అటు కర్ణాటక వైద్యఆరోగ్యమంత్రి దినేశ్‌గుండూరావు, గుజరాత్ ఆరోగ్యమంత్రి రిషికేశ్ పాటిల్‌లు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కేసు వెలుగులోకి వచ్చిన దేశాల్లో ఈ కుటుంబాలు ప్రయాణాలుచేయలేదని తెలిపారు. ఫ్లూ, ఇతరశ్వాసకోశ ఇన్ఫెక్షన్ తరహాలోనే ఉంటాయని చెబుతున్నారు. దగ్గు, జ్వరం, ముక్కుదిబ్బడ అనిపించడం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువ ఉంటే బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీస్తుంది. వ్యాధిలక్షణాలు కనిపించేందుకు మూడునుంచి ఆరురోజులు పడుతుందని వైద్యఆరోగ్యశాఖ వెల్లడించింది. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు ఈవైరస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్(హెచ్ఎంపివి)తోపాటు పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న ప్రచారంతో భారత్ అప్రమత్తం అయింది. డైరెక్టరేట్ ఆఫ్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్‌గ్రూప్ సమావేశం నిర్వహించింది. శీతాకాలంలో చోటుచేసుకున్న మార్పులకారణంగానే చైనాలో ఇన్ఫ్లుయెంజా ఆర్ఎస్‌వి, హెచ్ఎంపివితరహా వైరస్‌లు వస్తున్నట్లు జెఎంజి స్పష్టంచేసింది. భారత్ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందస్తుచర్యల్లోభాగంగా అన్నిఆసుపత్రులకి పరీక్షలు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్‌జనరల్ డాక్టర్ అతుల్‌గోయల్ "మాట్లాడుతూ ఆందోళన అవసరంలేదని, సీజనల్ శ్వాసకోశ సంబంధితకేసులు ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి పడకలు ఇతర వసతులతో భారత్‌లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు.

# ఇంటి నిర్మాణానికి కొత్త పాలసీ

>> మతులు లేకుండా విచ్చలవిడిగా లేఅవుట్లు వెలిశాయి. స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ యజమానులు, బిల్డర్లు అనుమతులు పొందాలంటే ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు తోడు లక్షలు సమర్పించుకోవాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో వీటన్నింటినీ రూపు మాపడం ద్వారా పారదర్శక సేవలు అందించడం కోసం కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వైఎస్సార్సీపీ పాలనలో కుదేలైన భవనాలు, లేఅవుట్ల అనుమతులు సులభతరం చేసింది. భవన నిర్మాణాలకు అన్నిరకాల అనుమతులు సింగిల్ విండో విధానం ద్వారా ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది. గత వైఎస్సార్సీపీ ఐదేళ్ల హయాంలో పట్టణాభివృద్ధి సంస్థ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా లేఅవుట్లు వెలిశాయి. స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ యజమానులు, బిల్డర్లు అనుమతులు పొందాలంటే ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు తోడు లక్షలు సమర్పించుకోవాల్సి వచ్చేది. అదనంగా కొన్నిచోట్ల స్థానిక ప్రజాప్రతినిధులకు ప్లాట్లు సైతం కానుకలు అందజేయాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో వీటన్నింటినీ రూపు మాపడం ద్వారా పారదర్శక సేవలు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. లే అవుట్లు, భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేయడంతో నిర్మాణదారులు, లేఅవుట్ యజమానులకు కొండంత ఊరటగా చెప్పుకోవచ్చు. అనుమతుల కోసం పట్టణాల్లో కార్యాలయాలు చుట్టూ తిరిగే పనిలేకుండా పోయింది. ఆన్‌లైన్ ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులు తీసుకునే వెసులుబాటు కల్పించడంతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐదు అంతస్తుల భవనాలకు అనుమతులన్నీ ప్రభుత్వ గుర్తింపు కలిగిన సర్వేయర్లే ఇవ్వనున్నారు. భవన నిర్మాణ ప్లాను దరఖాస్తును సర్వేయర్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి నిర్ణీత ఫీజు చెల్లిస్తే వెంటనే అనుమతులు వచ్చేస్తాయి. పునాది దశ నుంచి సర్వేయర్లే పూర్తి బాధ్యత వహించాలి. బిల్డర్లు ముందుగా పొందిన అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడితే పట్టణ ప్రణాళిక అధికారులు సర్వేయర్ లైసెన్సును రద్దు చేస్తారు. అదనంగా క్రిమినల్ కేసులు పెట్టేందుకు అవకాశం ఉంది.

తిరుపతి, నాయుడుపేట, శ్రీకాళహస్తి, గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట జాతీయ రహదారులకు దగ్గరగా ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంది. దీంతో ఆయా పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.



సోమవారం పలు వాణిజ్యసంఘాల ప్రతినిధులతో
బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# అంతరిక్షంలో మొలకెత్తిన అలసంద విత్తనాలు

>> లో ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన క్రాప్స్ పేలోడ్‌లో 8 అలసంద విత్తనాలను పంపించి ఉన్నారు. త్రివేండ్రంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్ ఈ పరిశోధన అభివృద్ధి చేసింది. సూక్ష్మ గురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల ఎదుగుదలపై అధ్యయనం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ ప్రయోగం జరిగిన కొన్నిరోజులకు క్రాప్స్‌లో ఉన్న 8 విత్తనాలు మొలకలెత్తినట్లు ఇస్రో గుర్తించింది. వాటికి త్వరలోనే ఆకులు కూడా వస్తాయని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అంకురోత్పత్తిని ఎప్పటికప్పుడు కెమెరాతో చిత్రీకరిస్తున్నారు. ఆక్సిజన్, కార్బన్‌డయాక్సైడ్ గాఢతను కొలవడం, నేల తేమ పర్యవేక్షణకు కూడా ఇందులో కొన్ని ఏర్పాట్లు ఉన్నాయి. సుదీర్ఘ అంతరిక్ష యాత్రలకు ఇటువంటి పరిశోధన మేలవుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ముఖ్యంగా వ్యోమగాములు తమ ఆహారాన్ని రోదశిలోనే ఉత్పత్తి చేసుకోవాల్సి ఉంటుంది. అలసంద విత్తనాలు తమిళనాడులో కరకామనిఅని కూడా పిలుస్తారు. ఇవి ప్రస్తుతం మొలకలెత్తాయని, రెండు ఆకుల దశకు చేరుకునే వరకు ఈ ప్రయోగం కొనసాగుతుందని శాస్త్రవేత్తలు చెప్పారు. ఇవి ప్రస్తుతం ఒకపెట్టెలోఉండి తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.

**9 నుంచి స్పేడెక్స్ పరిశోధన:** అంతరిక్షంలోని ఉపగ్రహాల అనుసంధానం కార్యక్రమం ఈ నెల 9 నుంచి మొదలవుతుందని ఇస్రో సోమవారం ప్రకటించింది. గత నెల 30న ప్రయోగించిన రెండు స్పేడెక్స్ ఉపగ్రహాల డాకింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 7 నుంచి జరుగుతుందని మొదట ప్రకటించారు. అయితే మరికొన్ని కీలక సునిశితమైన పరిశోధనల అనంతరం రెండురోజుల తర్వాతే ఇస్ట్రాక్ భూకేంద్రం నుంచి శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయనున్నారు.

# సంపద సృష్టించి సంక్షేమం

>> అంబేద్కర్, మహాత్మాగాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్, వాజ్‌పేయి తదితరులు అనుకున్న లక్ష్యాలు సాధించారన్నారు. 1995లో తాను సిఎం అయ్యాక మాజీ ప్రధానులు దేవేగౌడ, గుజ్రాల్, వాజ్‌పేయిలతో కలసి కమ్యూనికేషన్ విప్లవం తెచ్చానని పేర్కొన్నారు.

**పేదరికం లేని సమాజంకు కుప్పం నుంచే పునాది :** రాష్ట్రంలో పేదరికం లేని సమాజం కోసం కుప్పం నుంచే పునాదులు వేస్తున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పి4భాగస్వామ్యంతో దీన్ని సాధించేలా చర్యలు చేపడ్తామన్నారు. గుర్తింపు కలిగిన వ్యక్తులు, ఆర్థికంగా ఎదిగిన వారు జన్మభూమి కోసం పనిచేయాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడం తమ బాధ్యత అన్నారు. ఫిజికల్, వర్చువల్ విధానాల్లో యువతకు చేతినిండా పని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో జనాభా పెరుగుదలకు ప్రజలు ఆలోచించాలని సూచించారు.

**నదుల అనుసంధానంతో నీటిభద్రత :** రాష్ట్రంలో నదుల అనుసంధానం చేపడితే నీటిభద్రత ఉంటుందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014-19లో గోదావరి-కృష్ణానదులు అనుసంధానం చేశామన్నారు. ప్రస్తుతం 80వేల కోట్లతో గోదావరి - పెన్నా నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది 4వేల టిఎంసిల జలాలు గోదావరి నుంచి సముద్రానికి తరలిపోయాయన్నారు. రైతులకు సమస్యలు ఉన్నాయని రైతుల ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కుప్పానికి గండికోట నుంచి నీళ్లు తెస్తామన్నారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడంతో పాటు సుపరిపాలన అందిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రం ప్రకృతి వ్యవసాయానికి చిరునామాగా మారిందన్నారు. ఐదేళ్ల కాలంలో 50లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వాహనాలను ఎలక్ట్రిక్‌గా మార్చుతామన్నారు. అలాగే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 150 సేవలను ప్రజలకు అందించేలా త్వరలో శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు డా॥ కంచర్ల శ్రీకాంత్, థామస్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, శాసనసభ్యులు పులివర్తినాని, అమరనాథరెడ్డి, గురజాల జగన్మోహన్, భానుప్రకాష్, మురళీమోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్ పాల్గొన్నారు.

# ఆరులేన్ల హైవేకి రూ.963.93 కోట్లు

>> కలుపుతూ ఆరు లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణానికి దాదాపు 1000 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు కేంద్రం ప్రకటించింది.

ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏపీని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రయత్నం చేస్తున్న కేంద్రం వరాల జల్లు కురిపిస్తుంది. ఇప్పటికే పలు రైల్వే మార్గాలను విస్తరిస్తున్న కేంద్రం జాతీయ రహదారుల విస్తరణ విషయంలో కూడా ఏపీకి సమాచారం అందించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోడ్డు కనెక్టివిటీని పెంచేందుకు కేంద్రం పలు కీలక నిర్ణయాలను తీసుకుంటుంది. రహదారి నిర్మాణాలకు సంబంధించి పలుచోట్ల విస్తరణ పనులకు కేంద్ర ఆమోదం తెలిపింది. ఏపీలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో రోడ్డు కనెక్టివిటీ, రైల్వే కనెక్టివిటీని పెంచడం ద్వారా రాష్ట్ర పురోగతికి కేంద్రం దోహదం చేసేందుకు కేంద్రం వీలు కల్పించింది.

మొత్తం 963.93 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు పేర్కొన్న కేంద్రం 12.66కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ లేన్ సబ్బవరం గ్రామానికి తూర్పున మొదలై షీలానగర్ జంక్షన్ లోని ప్రస్తుత పోర్టు రోడ్డులో గెయిల్ ఆఫీస్ దగ్గర ముగుస్తుందని పేర్కొంది. ఇక ఈ కారిడార్ తో అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా ఉంటాయని అంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
అష్టమి సా.4.27
రేవతి సా.5.49
వర్జ్యం : మ.12.42-2.13
దు.ఉ.9.01-9.46,
2) రా.10.22-11.07
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** మీరు క్రొత్తగా మొదలు పెట్టిన వ్యాపారాలు వృద్ధిలోనికి తీసుకురావడానికి కృషి ముమ్మరం చేస్తారు.

**వృషభం :** దూరప్రాంతాలలో నున్న వ్యక్తుల నుండి విలువైన వస్తువులు, బహుమతులు అందుతాయి.

**మిథునం:** ఎదుటివారు తాము చేసిన చిన్నిపాటి సహాయాలను భూతద్దంలో చూపి గోరంతగా చెబుతారు.

**కర్కాటకం:** మితిమీరిన మంచితనం పనికిరాదని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు.

**సింహం:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురుకాగలవు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**కన్య :** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు ఫలించవు. ఆరోగ్య సమస్యలు చికాకు పరుస్తాయి.

**తుల :** దూరపు బంధువుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది.

**వృశ్చికం:** నిరాశ, నిస్పృహల మధ్యకాలం వెళ్లదీస్తారు. చిన్ననాటి మిత్రుల నుండి సాయం పొందుతారు.

**ధనుస్సు:** సోదరుల, సన్నిహితులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. జాగ్రత్త అవసరం.

**మకరం:** ఊహాలోకాలలో విహరిస్తారు. అద్భుతాలు సాధించాలని ఉవ్విళ్లూరుతారు.

**కుంభం:** స్వయం కృతాపరాధములను సరిదిద్దుకునే ప్రయత్నాలు చేయమని సన్నిహితుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు.

**మీనం :** నూతన వస్త్రాలను కొనుగోలు చేస్తారు. కొత్తవారితో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాజకీయాలకు అతీతంగా విద్య

>> ఆస్తులు దానం చేసి ఎన్నో స్కూల్స్ ఏర్పాటు చేసారన్నారు. **దేశాభివృద్ధిలో రతన్ టాటా కీలకపాత్ర:** ఒక వ్యాపార వేత్తగా ఉండి కంట్రీ ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి చివరి వరకు పనిచేసిన వారు రతన్ టాటా. భారతీయ కంపెనీల సమర్థను ప్రపంచానికి చాటిన గొప్ప పారిశ్రామిక వేత్త, విజనరీ రతన్ టాటా. 2014 హుద్ హుద్ తుపాను సమయంలో టాటా ట్రస్ట్ సిఇఒకు నేను ఫోన్ చేస్తే 30సెకన్లలో 3కోట్లు సమకూర్చారు. డబ్బివ్వడం గొప్ప కాదు, మాకు ఎటువంటి ప్రచారం అవసరం లేదన్నారు. **అవిశ్రాంత పోరాట యోధుడు ట్రిపుల్ ఆర్:** ఉండి నియోజకవర్గం నా గుండెల్లో ఉంటుంది. ఇక్కడి ప్రజలు చూపించే ప్రేమ నేను అప్పటికీ మర్చిపోలేను. మన ఫైర్ బ్రాండ్ ట్రిపుల్.ఆర్ అంటే రియల్, రెస్పాన్సిబుల్, రెబల్. ఐదేళ్లు ఎలా పోరాడారో చూసారు కదా. రాజద్రోహం కేసు పెట్టి కొట్టినా వెనక్కి తగ్గలేదు. కొన్ని సందర్భాల్లో నేను రఘురామతో విభేదించాను. చంద్రబాబు అరెస్టు సమయంలో నాకు ట్రిపుల్ ఆర్ అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మశ్రీ, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ ఎస్ సిపిసి చైర్ పర్సన్ పీతల సుజాత, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకట్రాజు, సొంగ రోషన్ కుమార్, బడేటి రాధాకృష్ణ (చంటి), ఎం.ధర్మరాజు, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు అంగరరామ్మోహన్, మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, సర్పంచ్ కె.సౌజన్య, స్కూల్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయిన్ డైరెక్టర్ నాగమణి, డీఈవో ఇ.నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఉండి నియోజకవర్గంలో టాటా విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేష్

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 369909
2nd Prize Rs.7000/- 16345
3rd Prize Rs.3500/-
20425 23757 26021 40117 71955
77214 77459 78188 79449 85015
4th Prize Rs.200/-
0818 2569 5478 5820 8118
8481 9087 9590 9807 9962
5th Prize Rs.100/-
0705 1195 2015 4135 4158
6218 7800 9628 9925 9984
6th Prize Rs.50/-
0232 1863 3779 5379 7052 8271
0261 1915 3954 5474 7194 8436
0423 2196 4081 5674 7221 8446
0574 2296 4202 5795 7264 8451
0837 2346 4275 6056 7300 8759
0864 2378 4359 6081 7546 8829
0893 2602 4437 6176 7617 8912
0909 2649 4489 6236 7655 8956
0948 3139 4500 6406 7682 9022
1091 3236 4595 6416 7699 9140
1106 3327 4678 6432 7812 9142
1120 3500 4679 6509 7881 9306
1213 3557 4908 6731 7957 9356
1465 3605 4948 6935 7966 9692
1739 3630 5106 6951 8023 9908
1758 3692 5120 6980 8051
1856 3759 5230 7048 8222

SINGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 459974
2nd Prize Rs.7000/- 62676
3rd Prize Rs.3500/-
03040 10905 13550 15756 32043
49545 55757 57911 87270 93953
4th Prize Rs.200/-
0732 1970 2385 4579 4630
4860 6542 7502 7853 8751
5th Prize Rs.100/-
1406 2274 2880 3836 4623
4743 7054 7609 8002 8098
6th Prize Rs.50/-
0010 1324 3319 4537 5889 7493
0105 1393 3329 4562 6004 7642
0129 1409 3353 4563 6010 7841
0263 1542 3436 4626 6123 7956
0521 1652 3497 4634 6180 7985
0608 1763 3697 4651 6240 8195
0666 2003 3728 4706 6469 8404
0796 2010 3765 4739 6524 8698
0827 2349 3769 4898 6610 8721
0832 2497 3803 4919 6656 8931
0951 2705 3830 4974 6668 8991
0960 2802 3831 5186 6903 9163
1025 2852 3942 5190 6961 9809
1092 2981 3956 5233 7049 9823
1166 3062 3963 5285 7254 9924
1253 3215 4147 5420 7352
1294 3287 4520 5424 7414

KUIL SERIES Dr No:28
1st Prize Rs.100000/- 732703
2nd Prize Rs.7000/- 45441
3rd Prize Rs.3500/-
00548 18115 58804 64982 65740
71381 71895 78084 94159 95216
4th Prize Rs.200/-
1030 1640 2076 2673 3383
3498 3755 4256 6039 6356
5th Prize Rs.100/-
0178 1508 2208 3455 3952
4267 6365 7721 9316 9361
6th Prize Rs.50/-
0020 1311 3639 5587 6814 8898
0052 1380 4124 5659 6849 9258
0137 1455 4250 5735 6882 9441
0415 1572 4261 5780 6914 9442
0515 1669 4294 5908 6916 9458
0626 1953 4327 5980 7044 9494
0700 2039 4372 6032 7050 9553
0769 2056 4606 6207 7143 9562
0795 2143 4621 6277 7490 9581
0829 2211 4648 6319 7511 9734
0847 2345 4692 6323 7531 9789
0874 2688 4739 6375 7649 9859
0889 2718 4956 6384 7835 9922
1074 3305 5111 6505 8177 9939
1090 3312 5220 6507 8647 9972
1102 3449 5392 6654 8766
1224 3594 5426 6763 8787

ROSA SERIES Dr No:28
1st Prize Rs.100000/- 877717
2nd Prize Rs.7000/- 57550
3rd Prize Rs.3500/-
00710 06301 07221 13508 20178
20475 26891 30625 46935 72214
4th Prize Rs.200/-
0840 1970 1981 2336 2338
6901 6979 8305 8943 8993
5th Prize Rs.100/-
0119 1828 2392 2762 3400
4847 5670 8308 9179 9538
6th Prize Rs.50/-
0162 1121 3550 5036 6308 8444
0165 1157 3604 5091 6406 8467
0190 1179 3748 5308 6413 8478
0284 1429 3749 5377 6575 8962
0335 1534 3787 5381 6744 8973
0360 1547 3791 5406 6749 9214
0420 1643 3917 5495 6989 9246
0461 1673 4008 5505 7037 9381
0463 1801 4040 5578 7063 9446
0481 1898 4045 5669 7089 9499
0603 1982 4138 5776 7251 9512
0646 2188 4194 5788 7314 9583
0674 2580 4337 5793 7407 9588
0753 2818 4418 5995 7558 9635
0813 3130 4590 6182 7813 9728
0986 3267 4793 6266 8153
1045 3321 5028 6273 8419

DEAR SERIES Dr No:28
1st Prize Rs.100000/- 739516
2nd Prize Rs.7000/- 18433
3rd Prize Rs.3500/-
00659 12449 13073 42982 43242
64602 73834 89925 92838 93671
4th Prize Rs.200/-
0355 0420 2834 5514 5917
6224 6827 6895 9583 9826
5th Prize Rs.100/-
1213 1656 2521 3571 4377
4791 6638 8506 8939 9010
6th Prize Rs.50/-
0243 2438 3855 5444 6533 8441
0318 2525 4115 5454 6670 8522
0336 2574 4116 5456 6688 8594
0467 2610 4143 5558 7010 8683
0491 2673 4276 5723 7045 8794
0624 2911 4283 5766 7116 8891
0641 3214 4380 5803 7226 8959
0692 3222 4401 5840 7243 9135
0791 3574 4515 5964 7251 9172
1012 3609 4695 6055 7311 9365
1160 3614 4811 6141 7352 9566
1269 3628 4891 6153 7469 9688
1323 3629 4896 6157 7577 9749
1925 3701 4996 6292 7854 9770
2102 3718 5224 6456 8150 9919
2166 3735 5232 6479 8289
2181 3773 5373 6509 8317

THANGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 365321
2nd Prize Rs.7000/- 31663
3rd Prize Rs.3500/-
00178 04173 09828 13652 26854
61834 67226 68231 79399 86087
4th Prize Rs.200/-
1783 2471 3360 4241 5195
6769 8562 9087 9177 9792
5th Prize Rs.100/-
0029 0412 1404 2858 5426
5758 7501 7806 8015 9049
6th Prize Rs.50/-
0074 1842 3108 4347 6374 7953
0086 2093 3124 4431 6524 8004
0168 2098 3381 4613 6693 8027
0244 2203 3408 4615 6703 8115
0296 2207 3477 4700 6906 8262
0431 2243 3560 4765 7038 8981
0495 2259 3584 4785 7233 9224
0525 2298 3597 5000 7324 9258
0633 2391 3631 5163 7402 9293
0640 2393 3658 5314 7459 9318
0650 2492 3677 5350 7566 9553
0655 2552 3723 5466 7573 9556
0807 2568 3790 5555 7755 9730
0908 2759 3823 5616 7767 9771
1093 2786 3862 5658 7781 9873
1354 2841 4035 5666 7813
1700 2927 4315 6072 7889

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/01/2025
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 652280
2nd Prize Rs.7000/- 39251
3rd Prize Rs.3500/-
06392 12115 24393 25648 32463
32961 67738 80218 83199 92072
4th Prize Rs.200/-
0089 0267 3070 3206 3359
6072 6257 6927 7821 9795
5th Prize Rs.100/-
1042 1080 2277 2657 3208
5121 5978 8803 9368 9708
6th Prize Rs.50/-
0046 1377 3281 4532 6748 7934
0048 1423 3285 4979 6832 8028
0083 1691 3498 5036 7131 8163
0084 1726 3525 5064 7285 8515
0130 1729 3582 5078 7360 8585
0152 1981 3587 5221 7413 8768
0173 2131 3631 5239 7485 8915
0295 2401 3650 5548 7501 8960
0301 2692 3780 5605 7503 9279
0309 2709 3829 5696 7520 9570
0441 2731 4085 5707 7545 9594
0827 2793 4211 5851 7562 9739
0965 2962 4272 5865 7611 9788
1023 3057 4394 5903 7638 9849
1093 3167 4419 6145 7670 9870
1200 3202 4477 6534 7754
1239 3237 4492 6617 7885

NALLANERAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 226267
2nd Prize Rs.7000/- 15872
3rd Prize Rs.3500/-
32677 36924 40591 41378 45248
73379 73970 85472 88344 89017
4th Prize Rs.200/-
0873 0900 2130 2209 3256
3858 8060 8252 9323 9495
5th Prize Rs.100/-
0583 1766 2805 4642 6111
6829 7245 9434 9735 9782
6th Prize Rs.50/-
0069 1218 3777 4798 6647 8440
0155 1397 3847 4861 6908 8508
0180 1561 3853 4877 6946 8608
0232 1865 3855 4937 7299 8986
0268 1881 3909 4976 7431 8999
0277 1884 3919 5080 7790 9101
0400 2067 3935 5239 7856 9179
0429 2640 3951 5359 8087 9214
0481 2672 3952 5552 8128 9221
0513 2827 3981 5627 8171 9299
0521 2927 4278 5758 8194 9425
0585 3025 4358 5812 8213 9446
0610 3218 4447 5943 8278 9662
0784 3222 4492 6184 8307 9753
0813 3273 4494 6258 8323 9765
0920 3390 4755 6503 8365
0981 3424 4756 6542 8398

KUMARAN SERIES Dr No:28
1st Prize Rs.100000/- 652421
2nd Prize Rs.7000/- 44345
3rd Prize Rs.3500/-
12569 57110 63594 74074 82882
88922 89853 90213 96359 99148
4th Prize Rs.200/-
0142 0656 4624 5006 5147
5779 6810 6845 7651 8071
5th Prize Rs.100/-
1598 1915 2058 3436 3908
4659 5138 8560 9614 9878
6th Prize Rs.50/-
0000 1636 3888 5402 7066 8597
0002 1683 4154 5619 7067 8661
0015 1756 4222 5654 7208 8695
0182 1825 4237 5710 7241 8829
0323 2261 4250 6049 7429 8881
0410 2349 4265 6075 7519 8900
0557 2449 4310 6102 7545 8942
0560 2594 4521 6126 7558 9052
0779 3263 4572 6133 7585 9251
0786 3482 4797 6194 7728 9366
0835 3546 4964 6353 7747 9490
1015 3648 5003 6358 8018 9654
1137 3672 5020 6534 8098 9670
1274 3723 5059 6539 8254 9836
1308 3750 5137 6633 8277 9991
1321 3808 5314 6964 8462
1354 3844 5343 7040 8506

VISHNU SERIES Dr No:28
1st Prize Rs.100000/- 434192
2nd Prize Rs.7000/- 54421
3rd Prize Rs.3500/-
03901 11096 24999 36192 46822
48729 50361 66388 74974 90382
4th Prize Rs.200/-
0593 1336 1721 4367 4453
4977 7161 8700 8886 9791
5th Prize Rs.100/-
0284 0297 1470 2065 2656
4674 5099 6928 7613 9498
6th Prize Rs.50/-
0018 2047 4201 5907 6894 8543
0207 2141 4401 6010 6926 8552
0221 2380 4486 6014 7120 8619
0271 2530 4742 6163 7148 8680
0386 2626 4888 6199 7228 8701
0707 2721 4923 6222 7245 8737
0987 2759 5105 6243 7408 8904
1315 2844 5158 6248 7698 9166
1458 3034 5205 6454 7818 9339
1486 3101 5298 6520 7861 9501
1490 3270 5386 6602 7931 9621
1756 3319 5419 6622 8095 9654
1846 3513 5649 6637 8110 9769
1879 3523 5702 6672 8276 9911
1907 3633 5815 6814 8288 9991
1921 3915 5821 6859 8416
2039 3939 5840 6885 8493

SWARNALAXMI SERIES Dr No:28
1st Prize Rs.100000/- 761287
2nd Prize Rs.7000/- 83490
3rd Prize Rs.3500/-
15465 26226 26668 37319 37788
48138 59105 59488 61619 72493
4th Prize Rs.200/-
1152 2792 3275 4890 5697
7195 7586 8403 8571 9257
5th Prize Rs.100/-
2823 2867 2951 4042 4504
6698 7205 8528 8969 9209
6th Prize Rs.50/-
0001 1825 3183 5386 7127 8499
0116 1866 3918 5452 7149 8554
0153 1981 3987 5681 7225 8582
0317 2121 4057 5778 7320 8588
0609 2230 4247 5826 7366 8624
1059 2248 4251 6059 7601 9166
1080 2317 4490 6208 7687 9275
1148 2320 4495 6238 7766 9395
1162 2444 4596 6382 7888 9465
1170 2478 4605 6493 7969 9547
1278 2498 4640 6497 8063 9790
1374 2591 4741 6648 8094 9796
1498 2626 4757 6686 8307 9898
1553 2705 5036 6838 8358 9904
1609 2831 5143 6905 8372 9950
1744 2883 5211 7004 8383
1775 3032 5227 7117 8471

LION SERIES Dr No:28
1st Prize Rs.100000/- 469204
2nd Prize Rs.7000/- 82213
3rd Prize Rs.3500/-
14797 25153 25402 25693 36467
47407 47748 58636 69652 71598
4th Prize Rs.200/-
0496 0670 1824 3300 4054
5392 5599 6361 8198 9769
5th Prize Rs.100/-
0856 1494 2048 3729 4529
4571 6897 7867 8642 9845
6th Prize Rs.50/-
0186 1838 3450 4555 6042 7989
0371 1897 3560 4906 6086 8098
0392 2258 3652 4955 6132 8287
0454 2323 3680 4964 6264 8384
0540 2344 3768 5122 6327 8397
0654 2396 3818 5416 6431 8637
0756 2445 3842 5509 6437 8829
0879 2562 4057 5514 6486 8856
1134 2597 4064 5545 6679 8929
1165 2797 4066 5582 6786 9102
1362 2885 4083 5793 6845 9126
1487 3032 4142 5803 6990 9209
1524 3067 4185 5807 6994 9247
1630 3153 4202 5928 7473 9527
1701 3190 4266 5935 7522 9821
1710 3332 4274 6015 7638
1835 3355 4298 6023 7675

### ఆ పదిరోజులు టిక్కెట్, టోకెన్లు ఉంటేనే
# వైకుంఠద్వారదర్శనం!

**- సిఫార్సులు స్వీకరించరు**
**-10న 'మాజీ'లకు దర్శనాలు 'నో' !**



**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులనే అనుమతించేలా టిటిడి చర్యలు తీసుకుంది. ఆ రోజుల్లో ఎలాంటి సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. వైకుంఠ ఏకాదశిపర్వదినం(జనవరి 10న) ఒక్కరోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు లేవని టిటిడి ప్రకటించిన విషయం విదితమే. వీరికి వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు) వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు. గోవిందమాల భక్తులు కూడా దర్శన టిక్కెట్లు, టోకెన్లు ఉంటేనే ఆలయంలోనికి అనుమతిస్తారు. ఈనెల 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు .శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. ఇందుకు సంబంధించి టిటిడి అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి జనవరి 10వతేదీ, ద్వాదశిని 11వతేదీ నిర్ణయించారు. కలియుగవైకుంఠవాసుడు కొలువైన ఆలయంలో 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు వైకుంఠద్వారం తెరచుకోనుంది. భక్తులకు సంతృప్తికర దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పదిరోజులపాటు దాదాపు 7లక్షల మంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా చూడనున్నారు. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయం లోపలకు అనుమతించరు. రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు కేటాయించిన టైమ్‌స్లాట్ టోకెన్లలో నిర్ధేశిత సమయానికే క్యూలైన్లలోనికి చేరుకోవాలని సూచిస్తున్నారు. 3వేలమంది యువ శ్రీవారిసేవకులను, అవ సరమైన మేరకు స్కౌట్స్,గైడ్స్‌ను నియ మించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వ హణకు వినియోగించుకొంటున్నారు.

ఇప్పటికే ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 1.40లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 19,500వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో భక్తులు అందుకున్నారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలు విరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అందరికీ మహాలఘులో వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. 10వతేదీ ఉదయం స్వర్ణరథం, 11న ఉదయం చక్రస్నాన మహోత్సవం జరుగుతాయి.

## పేర్ని నాని ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**విజయవాడ జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పేర్నినాని ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దంటూ గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను 8వ తేదీ వరకు పొడిగించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను 7వ తేదీకి వాయిదా వేసింది.

రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నానిని ఏ 6 గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు.

# తిరుమల సమాచారం

## నేడు కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం
### - విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం తిరుమల ఆలయంలో నిర్వహించడం ఆనవాయితీ. నేటి ఉదయం ఆలయంలో మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీ తేదీల్లో స్వల్ప మార్పులు

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీ తేదీల్లో స్వల్ప మార్పులు చేస్తున్నట్లు పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ఛైర్మన్ రవి ప్రకాష్ తెలిపారు. వైకుంఠ ఏకాదశి, శాంతి భద్రతల సమస్యల కారణంగా ఈనెల 8 నుంచి 10 వరకు జరగనున్న దేహదారుఢ్య పరీక్షలు భర్తీ ప్రక్రియను కొన్ని జిల్లాల్లో వాయిదా వేస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఈనెల 8న జరగాల్సిన దేహధారుఢ్య పరీక్షలను 11వ తేదీకి మార్చినట్లు తెలిపారు. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో ఈనెల 17, 18, 20వ తేదీల్లో హాజరుకావచ్చని అభ్యర్థులకు సూచించారు. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 30న ప్రారంభమైన పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు ఫిబ్రవరి ఒకటి వరకు కొనసాగుతాయి.

## సోషల్ మీడియా పోస్టులపై అంబటి వాదనలు.. కౌంటర్‌పై పోలీసులకు ఆదేశాలు

**విజయవాడ జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:**సోషల్ మీడియాలో వైఎస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులపై టీడీపీ నాయకులు పెట్టిన పోస్టులపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడాన్ని మాజీ మంత్రి అంబటిరాంబాబు సవాల్ చేశారు. ఈ క్రమంలో ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నేడు పిటిషన్‌పై విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా హైకోర్టు అంబటి రాంబాబు తానే స్వయంగా వాదనలు వినిపించారు.వాదనల సందర్భంగా అంబటి పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో సోషల్ మీడియాలో పెట్టిన అసభ్య పోస్టులపై ఐదుసార్లు ఫిర్యాదులు ఇచ్చాను. నా ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేయలేదన్నారు. దీంతో పోలీసులు తరపు న్యాయవాది వాదిస్తే తమకు ఎలాంటి సమాచారం లేదని కోర్టుకు తెలిపారు. దీంతో, ధర్మాసనం, కౌంటర్ దాఖలు చేయమని పోలీసులు తరపున న్యాయవాదిని ఆదేశించింది. నిన్న నాలుగు ఫిర్యాదులపై కేసు నమోదు చేసినట్లు సమాచారం ఇచ్చారని కోర్టుకు అంబటి రాంబాబు తెలిపారు. ఇదిలా ఉండగా అంబటి రాంబాబు పిటిషన్‌లోని కీలక అంశాలు ఇవే. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌ను కించపరుస్తున్నారు.

నాపైన, నా కుటుంబ సభ్యులపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అసభ్యంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. సోషల్ మీడియాలో పోస్టుల పైన పోలీసులకు వేరువేరుగా పిర్యాదులు ఇచ్చాను. నేను ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేయలేదు. అధికార పార్టీ నేతలు ఫిర్యాదు చేస్తే ప్రతిపక్ష నాయకులపై వెంటనే కేసులు పెడుతున్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు పట్ల పోలీసుల వివక్షత చూపిస్తున్నారు.

నా ఫిర్యాదుల అధారంగా కేసు నమోదు చేసేలా పోలీసులు ఆదేశించండి అని పేర్కొన్నారు.

## అబ్దుల్ అజీజ్ ఇంటికి పుదుచ్చేరి సిఎం రంగస్వామి

**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త-వైద్యం** నేను వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ కావడంతో పుదుచ్చేరి ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ అధినేత, ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి ఇంటికి వచ్చి కలిశాడని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్, తెలుగుదేశం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. సోమవారం నగరంలోని హరినాథపురంలో ఉన్న షేక్ అబ్దుల్ నివాసానికి ఉదయం 10గంటలకు చేరుకున్నారు. గతంలో అబ్దుల్ అజీజ్‌కి రంగస్వామికి సాన్నిహిత్యం, స్నేహసంబంధాలు ఉండటంతో ప్రస్తుతం అబ్దుల్ అజీజ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అవడంతో ఆయనకి శుభాకాంక్షలు తెలిపేందుకు నెల్లూరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిరువురు ఎంత ఉల్లాసంగా పలు విషయాలపై పిచ్చాపాటి చర్చించుకున్నారు. అనంతరం అల్పాహార విందు గావించారు. మా ఇద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం వల్ల అభినందనలు తెలిపేందుకు ముఖ్యమంత్రి వచ్చినట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ తను వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా ఎన్నిక కావడంతో ముఖ్యమంత్రికి తనకి ఉన్న సాన్నిహిత్యం వల్ల తనను అభినందించేందుకు యానాంకు వెళ్లే దారిలో నెల్లూరులోని తన నివాసానికి వచ్చారని అజీజ్ తెలిపారు. అందరం కలిసి అల్పాహారం సేవించామని, చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టమని చంద్రబాబు అడ్మినిస్ట్రేషన్ చాలా బాగుంటుందని రంగస్వామి కొనియాడారు అని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్ సోదరుడు జలీల్ ఉన్నారు.

## రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి
### - రన్నింగ్ క్యాడర్ ఖాళీలను భర్తీ చేయాలి - నిరసనగళం విప్పిన రైల్వే మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే,జనవరి 6,ప్రభాతవార్త** దీర్ఘకాలంగా రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది ఎదర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డిమాండ్ చేసింది. లోకో రన్నింగ్ సిబ్బంది దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం క్ర్యూలాబీ కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని మజ్దూర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక రైల్వే స్టేషన్‌లోని క్ర్యూలాబీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నిరసన ప్రదర్శనలో యూనియన్ ఎల్ఆర్ఎస్ బ్రాంచి కార్యదర్శి యస్ఎం భాషా తదితరులు మాట్లాడుతూ కరువు భత్యం గత ఏడాది జూలై నుంచి యాభై శాతం దాటినందుకు పర్యవసానంగా రన్నింగ్ సిబ్బంది 25శాతం మైలేజ్ అలవెన్సును మూలవేతనంలో విలీనం చేసి తదనుగుణంగా కరువు భత్యాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్లకుపైగా ఒకేగ్రేడ్‌పేలో పనిచేస్తున్న సిబ్బందికి ఎంఎసిపి నిబంధనల మేరకు తక్షణమే తదుపరి గ్రేడ్‌పే ఉన్నతి కల్పించాలని కోరారు. రైలింజన్‌లలో అమర్చిన సిసికెమెరాలను తొలగించాలని ప్రయాణికుల రైళ్లు,సరుకు రవాణా రైళ్ల సంఖ్య పెరుగుతున్నా అందుకు సరిపడా సిబ్బంది సంఖ్య మాత్రం పెరుగకపోవడంతో సిబ్బందిపై పనిభారం పెరిగిందన్నారు. ఆదాయపు పన్ను విధానాన్ని సమీక్షించి రన్నింగ్ సిబ్బందికి సంబంధించిన ఆదాయపు పన్ను విధానాన్ని సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఆర్ఎస్ బ్రాంచి కోశాధికారి నరేష్,సిసిఎస్ డెలిగేట్‌లు ఎస్‌హెచ్ రహిమాన్(సీనియర్),రూప్లానాయక్,మజ్దూర్ యూనియన్ సీనియర్ నాయకులు శ్యాంసన్,రమణ,చంద్రారెడ్డి,అధిక సంఖ్యలో లోకో రన్నింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న రన్నింగ్ సిబ్బంది

## విద్యార్థుల వినూత్న ప్రతిభా ప్రదర్శనలు
### - పాలిసెట్ 2024-25 స్టేట్ మీట్ ప్రారంభం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లోని వివిధ పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించే సాంకేతిక ప్రదర్శన పాలిసెట్2024- 25" స్టేట్ మీట్ ను విజయవాడ లో సోమవారం సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు . బి. గణేష్ కుమార్, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా . బి. గణేష్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ "ఈ సాంకేతిక ప్రదర్శన 2018 సంవత్సరం లో ప్రారంభించడం జరిగిందని, డిప్లొమా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి సంవత్సరానికి రెండు సార్లు నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. గత డిసెంబర్‌లో వారం రోజుల పాటు , ప్రాంతీయ టెక్ ఫెస్ట్ లు పూర్వపు 13 జిల్లాల ప్రధాన కార్యాలయాలలో నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా 1302 ప్రాజెక్టులు ప్రదర్శించబడితే, ప్రతి ప్రాంత నుండి 15 నుంచి 20 ప్రాజెక్టులను ఎంపిక చేయగా మొత్తంగా 249 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయబడ్డాయని ఆయన తెలిపారు. విజేత ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిస్పక్షపాతంగా నిష్ణాతులైన అధ్యాపకులు, వ్యవస్థాపకులు మరియు టెక్నోక్రాట్స్ ద్వార చేయబడుతుందని తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో పోటీని తట్టుకుని విజేతగా ఎన్నికవడం ఎంత కష్టమో, రాష్ట్ర స్థాయి పోటీని తట్టుకుని విజేతగా నిలవడం మరింత కష్టమని, ఈ స్థాయి వరకు చేరుకున్న విద్యార్థులను, పరికరాలను తయారు చేయడంలో వారికి సహకరించిన డిప్లొమా అధ్యాపకులను శ్రీ. బి. గణేష్ కుమార్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలలో ఎక్కువ సంఖ్య లో విద్యార్థులు పాల్గొని సమాజానికి ఉపయోగపడే నాణ్యమైన పరికరాలను తయారుచేయాలనీ, ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న సాంకేతిక విభాగం ప్రధాన కార్యదర్శి, శ్రీ.కోన శశిధర్ కు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ ప్రదర్శనలో భాగంగా 243 ప్రాజెక్టులను 124 స్టాళ్ళలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులను, సౌరశక్తి, రిమోట్ సెన్సింగ్ వంటి అత్యాధునిక సాంకేతికల సహాయంతో తయారు చేయడం జరిగింది. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను డైరెక్టర్ శ్రీ. బి. గణేష్ కుమార్ పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడుతూ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ యొక్క ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన పరికరాలు, వాటి పని తీరు, వాటిని ఏర్పాటు చేయడం లో గల ముఖ్య ఉద్దేశ్యాన్ని అడిగి తెలుసుకుంటూ 33/11 సబ్ స్టేషన్ మోడల్ ను పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శనలో భాగంగా నదిపై ఏర్పాటుచేసిన బ్రిడ్జ్ నాలుగు వైపులా రోడ్డును కలిపేలా తిప్పేలా చేసిన ప్రాజెక్టు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ఈవెంట్ లో భాగంగా 13 అత్యుత్తమ ప్రాజెక్టులకు బహుమతి అందచేస్తామన్నారు. రానున్న రోజుల్లో టెక్ ఫెస్ట్ కు మరింత ప్రోత్సాహం అందజేస్తామన్నారు.



పాలిటెక్నిక్ టెక్నో ఎస్ట్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు బి. గణేష్ కుమార్

## సైబర్ నేరగాళ్లను గుర్తించేందుకు 'గోల్డెన్ అవర్'లో స్పందించండి
### - నేర సమాచారం అందించేందుకు 1930 టోల్‌ఫ్రీ నెంబరు

**విజయవాడ,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** సైబర్ నేరగాళ్ళను గుర్తించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత పకడ్బంది చర్యలు చేపట్టారు.నేరం జరిగిన గంటలోపు సమాచారం అందిస్తే,నేరగాళ్ళను అదుపులోకి తీసుకునే దిశలో కార్యచరణ చేపట్టారు.గంటలోపు సమాచారాన్ని అందించే విషయంలో " గోల్డెన్ ఆవర్" అనే పేరిట నేరస్తులను కార్యక్రమం చేపట్టారు.సాధారణంగా రోడ్డు ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడేందుకు "గోల్డెన్ అవర్" ఎంతో కీలకం. అలాగే సైబర్ నేరాల బాధితులు పోగొట్టుకున్న డబ్బు తిరిగి పొందడానికి, నేరగాళ్లను పట్టుకోవడానికి కూడా "గోల్డెన్ అవర్" అంతే ముఖ్యం. సైబర్ నేరం జరిగిన గంటలోగా బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అప్పుడు కోల్పోయిన డబ్బును తిరిగి రాబట్టగలిగే అవకాశాలు ఎక్కువ. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలలో సైబర్ నేరాలపై టోల్‌ఫ్రీ నంబరుకు 11,97,969 ఫిర్యాదులు అందాయి. 1,598 కేసులు నమోదయ్యాయి. రూ.1,402 కోట్లను బాధితులు పోగొట్టుకున్నారు. పలువురు నేరం జరిగిన మొదటి గంటలోపు ఫిర్యాదు చేయడంతో రూ.274 కోట్లు (19.54 ) ఖాతాల్లో నుంచి నేరగాళ్లకు పోకుండా పోలీసులు స్తంభింపచేయగలిగారు. కొంత సొత్తును తిరిగి బాధితులకు ఇప్పించగలిగారు. ఆలస్యం చేస్తే అంతే : సైబర్ నేరాల్లో కోల్పోయిన డబ్బుకు రికవరీ శాతం చాలా తక్కువగా ఉంటుంది. దీనికి ప్రధాన కారణం, సైబర్ నేరగాళ్ళు ఆ డబ్బును కాజేసిన గంటల వ్యవధిలో వివిధ పేర్లతో ఉన్న వందల ఖాతాల్లోకి, ఇవ్యాలెట్లలోకి మళ్లిస్తారు. తరువాత అక్కడి నుంచి మళ్లీ వేరే ఖాతాల్లోకి పంపి చివరికి తిగిలీల ద్వారా డబ్బును డ్రా చేస్తారు. లేదంటే ఆ డబ్బును క్రిప్టో కరెన్సీగా మార్చేసుకుంటారు. నిందితులు డబ్బు మళ్లించిన ఖాతాలు కూడా వివిధ రాష్ట్రాల్లో ఉంటాయి. దీంతో వాటిని గుర్తించినా రికవరీ సాధ్యం కావట్లేదు. సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెల్ (ఐ4సీ) నిర్వహిస్తున్న 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయాలి.

## మృత్యుంజయునికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జనవరి 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది.భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబరపడ్డారు.ఆలయంలో భాళాశంకరుని దర్శనానికి భక్తులు తహ తహ లాడారు. సోమవారం ఆలయం భక్తులతో కళ కళ లాడింది. ఉదయం అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.సోమవారం ఓ వైపు మృత్యుంజయునికి అభిషేకాలు,

మరో వైపు స్వామి అమ్మవార్ల కళ్యాణం కార్యక్రమాలతో ఆలయంలో సందడి చోటు చేసుకుంది.రోజు రోజుకు స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణానికి ప్రాధాన్యత పెరుగుతుంది. గతంలో ఆలయమే నిత్యకళ్యాణం నిర్వహించేది. కానీ నేడు దానిని కూడా ఆర్జిత సేవగా మార్చారు.

## విజయవాడ పుస్తక మహోత్సవంలో ప్రత్యేక పుస్తకాలతో కేంద్ర పబ్లికేషన్స్ డివిజన్
### - ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించిన ప్రసార మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదురి




కేంద్ర పబ్లికేషన్స్ డివిజన్ స్టాల్స్‌లో ప్రసార మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదురి

**విజయవాడ, జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ కేంద్ర పబ్లికేషన్స్ డివిజన్ 35వపుస్తక మహోత్సవంలో 132, 133 స్టాల్స్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి ఈ స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పుస్తకాలతో ఏర్పాటు చేసిన విభాగాన్ని ఆయన ప్రారంభించారు.

అనంతరం రాజేంద్ర చౌదరి మాట్లాడుతూ పబ్లికేషన్ డివిజన్ ఎంతో కాలంగా ఎన్నో అరుదైన పుస్తకాలని ప్రజలకు అందిస్తుందని, ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ ఉద్యోగార్థులకు ఉపయోగపడే ఎన్నో పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు.

స్వాతంత్ర సమర యోధుల జీవితాలు, రాష్ట్రపతి భవన్ కు సంబంధించిన పుస్తకాలు, అదేవిధంగా రాష్ట్రపతి, ప్రధాన మంత్రుల ప్రసంగాలతో రూపు దిద్దుకున్న పుస్తకాలను ఇక్కడ ఏర్పాటు చేశామని, వీటి ద్వారా ముఖ్యంగా యువత ప్రయోజనం పొందాలని సూచించారు,

## కూటమి ప్రభుత్వంతో రైతుల కుటుంబాల్లో సంక్రాంతి సందడి : మంత్రి నాదెండ్ల

**సచివాలయం,జనవరి 6,ప్రభాతవార్త :** ధాన్యం సేకరించిన 24గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం తెలిపారు.ఆదివారం నాటికి 27లక్షల మెట్రిక్‌టన్నులు సేకరించామని చెప్పారు.ధాన్యం సేకరణపై మంత్రి వివరించారు.4,15,066మంది రైతుల నుంచి ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరించాం,వైకాపా హయాంలో కేవలం 2లక్షల మంది రైతులు నుంచే ధాన్యం కొన్నారు.ధాన్యం సేకరించిన 24గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామన్నారు.రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.6,083కోట్లు జమచేశామన్నారు.వైకాపా హాయాంలో ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదు.రైతుల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం సంక్రాంతి సందడి తెచ్చింది అన్నారు.

## ఎడిబి రోడ్డు ప్రమాదంలో యువకుల మృతి బాధాకరం
### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ - జనసేన తరపున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏడీబీ రోడ్డుపై ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.తన కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటనను విడుదల చేసారు.కాకినాడ - రాజమహేంద్రవరం నగరాల మధ్య ఉన్న ఏడీబీ రోడ్డు ఛిద్రమైపోయింది. గత అయిదేళ్ళల్లో ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదు. పాడైపోయిన ఈ రోడ్డును బాగు చేస్తున్నారు. ఈ దశలో ఏడీబీ రోడ్డుపై చోటు చేసుకున్న ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన శ్రీ ఆరవ మణికంఠ, శ్రీ తోకాడ చరణ్ శనివారం రాత్రి ద్విచక్రవాహనంపై ఇళ్లకు వెళ్తున్నారు. బైక్ మీద వెళ్తున్న ఆ యువకులను వేగంగా వస్తున్న వాహనం ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఆ యువకులు మృతి చెందారు. శ్రీ మణికంఠ, శ్రీ చరణ్ కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

కాకినాడ - రాజమహేంద్రవరం నగరాల మధ్య ప్రయాణానికి ఎంతో కీలకమైన రహదారి ఏడీబీ రోడ్డు. గత ప్రభుత్వం ఈ రోడ్డును విస్తరణ, పునర్నిర్మాణం గురించి పట్టించుకోలేదు. కనీస నిర్వహణ పనులు కూడా చేపట్టలేదు. సరైన విద్యుత్ దీపాలు కూడా లేవు. ఫలితంగా ప్రమాదాలు పెరిగాయి. అయిదు నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే రోడ్డు ఇది. రెండు నగరాల మధ్య ప్రయాణాల కోసం ప్రజలు ప్రత్యామ్నాయ రోడ్ల మీద వెళ్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏడీబీ రోడ్డు పనులు చేపట్టింది. ఈ దశలో చోటు చేసుకున్న ప్రమాదం బాధాకరం.

ఈ ప్రమాదంలో మరణించిన యువకులు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక నుంచి తిరిగి ఇళ్లకు వెళ్తున్న సమయంలో దుర్మరణానికి గురయ్యారు. ఇళ్లకు సురక్షితంగా వెళ్ళండి అని ఆ వేడుకలో ఒకటికి రెండుసార్లు చెప్పడమైంది..జనసేన పార్టీ తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తాము. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని నా కార్యాలయ అధికారులకు స్పష్టం చేశాను. ఇక నుంచి పిఠాపురం నియోజక వర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నాను.

## టిడిపి ఆఫీసుపై దాడి కేసు! 17 మంది ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ జనవరి 6 ప్రభాతవార్త** గన్నవరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో నిందితుల ముందస్తు బెయిల్ పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో 17 మంది ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. వీరి పిటిషన్లను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కేసులో ఇప్పటివరకు మొత్తం 89 మందిని నిందితులుగా చేర్చారు. ఇదే కేసులో ఏ 71 గా వల్లభనేని వంశీమోహన్ ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
నెం.03/2024-25, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేది: 02.01.2025
కార్యపాలక ఇంజనీర్, పి.ఆర్.ఐ. డివిజను, కందుకూరు పరిధిలో 19 పనులకు 1 ప్యాకేజీ అంచనా మొత్తం రూ.3.04 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తేది: 08.01.2025, సా.5.00 గం. నుండి లభ్యమగును. పూర్తి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ http://www.eprocurement.gov.in లో చూడగలరు.
సం/- కార్యపాలక ఇంజనీర్, పి.ఆర్.ఐ. డివిజన్, కందుకూరు
DIPR.No.15056/CL/Advt/1/1/2022-23, తేది: 06.01.2025


కాలం డబ్బుతో సమానం అంటుంటారు. కాదు, అది అంతకంటే విలువైనది. కాలం అంటే జీవితం.

-నెపోలియన్

# మంచుతెర!


ప్రపంచవ్యాప్తంగా ప్రధాన దేశాల్లో మంచుకురుస్తోంది. ఇండియాలోనేకాదు ఇప్పుడుఅమెరికాలోనూ భారీ మంచుతుఫాన్ ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో భారీస్థాయిలో మంచుకురవడంతో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇలాంటి వాతావరణ పరిస్థితులరీత్యా ఈ దశాబ్దపు అతిపెద్ద మంచు తుఫానుగా అంచనా వేస్తున్నారు. ఇంతటి తీవ్రత మునుపెన్నడూ అమెరికా ప్రజలు అనుభవించలేదు. దాదాపు పదిహేనుకుపైగా రాష్ట్రాలలో, ఆరు కోట్ల మందిపై ప్రభావితం చూపుతుందని నేషనల్ వెదర్ సర్వీసు వెల్లడించింది. అమెరికాలో ఈ జనవరి తీవ్ర శీతల మాసంగా 'అక్యువెదర్' సంస్థ పేర్కొంది. పోలార్ వెర్టెక్స్ కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని ముందే వాతావరణ హెచ్చరికలున్నందున ప్రజలను ఇంటి నుండి బయటకు రాకుండా ఆయా ప్రభుత్వాలు కట్టడి చేశాయి. ఇప్పటికే ఈ తీవ్రస్థాయిలో మంచుకురుస్తున్న యూరప్‌లో కూడా విమాన, రైళ్లరాకపోకలు స్తంభించాయి. జర్మనీ, బ్రిటన్‌లో హిమపాతం బీభత్సంగా కురుస్తోంది. ఆయా దేశాల్లో ఎన్నో ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణాలు చేయరాదని ప్రభుత్వాలు ఆంక్షలు విధించే పరిస్థితి ఏర్పడింది. ఇంగ్లాండ్‌లో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ఎనిమిదో హెచ్చరిక జారీచేశారు. జర్మనీలో 'బ్లాక్ ఐస్' హెచ్చరికలు జారీ అయ్యాయి. దేశంలో క్రమంగా చలి గాలులు పెరుగుతున్నాయి. తాజాగా ఉత్తరాది రాష్ట్రాల్లో మంచుకురుస్తోంది. హిమాలయ పర్వత శ్రేణుల్లో ఆలయ గోపురాలతో సహాచెట్లు, చేమలు కూడా మంచు గడ్డలతో పేరుకుపోయాయి. కాశ్మీర్‌లోయలో కూడా అంతే. భారీ వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఉత్తరాదిన ఒకపక్క శీతల గాలులు, మరోపక్క మంచు పొగ జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. మంచు నిండిపోవడం వల్ల ముందు దారి కానరాక ఎక్కడికక్కడ వాహనాలు ఆగిపోయాయి. దీంతో పర్యాటకులు మంచులో చిక్కుకుపోయి గజగజలాడుతున్నారు. చలి మంటలు వేసుకున్నా ఎక్కడా ఉపశమనం కనిపించట్లేదు. కొండ ప్రాంతాల్లో జీరో కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సురక్షిత ప్రాంతాల నుంచి ముందుకు కదలద్దని పర్యాటకులకు ప్రభుత్వాలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నాయి. పర్యాటకులు హిమపాతాన్ని వీక్షించేందుకు ఆయా ప్రాంతాలకు తరలివెళ్తుంటారు. కొండ ప్రాంతాల్లో విపరీతమైన మంచు కురుస్తుందని హెచ్చరికలు ఉన్నా పర్యాటకులు రావడం ఆగడం లేదు. చలి గాలిలో కాశ్మీరు సుందర దృశ్యాలు పర్యాటకులకు రమణీయంగా కనిపిస్తుంటే, ఢిల్లీ నగరాన్ని ఆవహించిన పొగ మంచు ప్రాణాంతకంగా పరిణమిస్తోంది. ఆయా ప్రాంతాలను పొగమంచు తెల్లదుప్పటిలా కప్పేసింది. జమ్మూ కాశ్మీర్‌లో 270కిలోమీటరు హైవే పొడవునాభారీ హిమపాతం కారణంగా మూసివేశారు. కాశ్మీరు డాల్ సరస్సు ఇప్పటికే గడ్డకట్టుకునిపోయింది. పర్యాటకుల సంఖ్య బాగా తగ్గిపోయింది. జమ్ము కాశ్మీర్లో 40 రోజుల పాటు ఉండే చిలైకాలన్‌గా పేర్కొనే శీతాకాలంలోశ్రీనగర్ లో తొలినాడే రికార్డు స్థాయిలో కనిష్ఠ ఉష్ణోగ్రత మైనస్ 8.5 డిగ్రీల సెల్సియస్‌గా భారత వాతావరణ శాఖ నమోదు చేసింది. సరిగ్గా 50ఏళ్ల క్రితం1974 డిసెంబరు నెలలో శ్రీనగర్‌లో 10.3 డిగ్రీలు నమోదు అయ్యింది. అప్పట్లో పోల్చిచూస్తే ఇప్పుడు కాస్త నయమే. అందుచే తనే ఇక్కడి ప్రజలకు వాతావరణం మీద ఒక అవగాహన ఉంది. ఢిల్లీలో మంచుపొగ, కాలుష్యాల వల్ల నగరంలో కానీ, ఉత్తరాది ప్రాంతంలోకానీ ప్రజలకు ఇంట్లోంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. ఢిల్లీ విమానాశ్రయంలో దిగే విషయంలో విమానాల పైలట్లకు దారి కానరావడం లేదు. జీరో విజిబిలిటీ వలన టేక్ ఆఫ్, ల్యాండింగ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా విమానాలు బయ లుదేరలేదు. దేశీయ, అంతర్జాతీయ విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ రీత్యా ఢిల్లీలో స్కూళ్లన్నీ మూసివేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లపై ప్రభుత్వం నిషేధాలు విధించారు. ఇక ఢిల్లీ కాలుష్యం సంగతి సరేసరి! ఇక ఇండియాలో ఉత్తర భారతదేశమంతా దట్టమైన పొగమంచు కమ్మేయడం వలన ముందు దారి కానరాక రవాణా స్తంభించిపోయింది. ఢిల్లీ నుంచి అమృత్‌సర్, కోల్‌కత్తా, చండీగఢ్, లఖ్‌నవుకి వెళ్లాల్సిన 200కుపైగా విమానాలు ఆలస్యంగా బయలుదేరాయి. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో మంచు రీత్యా పలు విమానాలు రద్దయ్యాయి. పాఠశాలలకు కళాశాలలకు సెలవులు ప్రకటించారు. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో మంచు పరిస్థితి దాదాపు మంచు దుప్పటి కప్పుకున్నట్లే ఉంది. ఆదిలాబాద్ జిల్లా అర్లీ (టి)లో 5.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. చలితీవ్రత ఒక్కసారిగా పెరిగిపోయి ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. మరోవారం రోజులపాటు ఇక ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్ర హెచ్చరికలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఉదయం వేళ పొగమంచు కురిసే అవకాశం ఉంది. శీతల గాలుల ప్రభావంతో సాంక్రమిక వ్యాధులు పెచ్చుమీరే పరిస్థితులు కనపడుతున్నాయి. కొన్ని జిల్లాలలో సాధారణ ఉష్ణోగ్రతల కన్నా 2 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు పడిపోయినందున ముందు జాగ్రత్తగా ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేశారు. చలిజ్వరాలు విస్తృతంగా సాగుతున్నందున ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల్ని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రచారం చేయాలి. వైద్య ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులో

మాట్లాడడానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లెని

లక్ష్యం మీద చూపించే శ్రద్ధ, దాన్ని సాధించే సాధనా విధానాల మీద కూడా చూపించినప్పుడే లక్ష్యసిద్ధి జరుగుతుంది.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



### ప్రత్యేక రైళ్లు నడపాలి

సంక్రాంతి, దసరా పండుగల్లో హైద్రాబాద్‌నుండి ఆంధ్ర ప్రాంతాలకు రైళ్లలో ప్రయాణించే వారికి ఎప్పుడూ ప్రాణ సంకటమే. జనరల్ కంపార్ట్మెంట్లు అన్నీ నిండిపోయి, జనాలు స్లీపర్ కోచ్‌లలో ఎక్కుతున్నారు. మధ్యనున్న దారిలోనూ, టాయిలెట్ల ముందులోపల కూడా నిండి పోవడమేకాక అర్ధరాత్రి దాటాక మధ్యదారులలో పడుకుంటున్నారు. అదీకాక బెర్తులమీద కొచ్చికూర్చుంటున్నారు. ఎ.సి. మూడవ తరగతిలోకి కూడా వచ్చి చేరుతున్నారు. టికెట్ ఎగ్జామినర్లు కంట్రోల్ చేయలేని స్థితి ఏర్పడుతోంది. వాష్‌రూమ్‌కు వెళ్ళాలనికొంచెం దారివ్వమని ఆడవారు సిగ్గు విడిచిఅడిగినా వారు కదలరు. ప్రతీసారీ ఇదేతంతు. సందట్లో సడేమియా లాగ జేబుదొంగలు బెడద మరొకటి. సంక్రాంతికి రైళ్లన్నీఫుల్. సౌకర్యాలు మాత్రం నిల్.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అవినీతి ఛాయలు!

రాష్ట్రంలో మంత్రుల పేషీల్లోనే అవినీతి ఆరోపణల కథనాలు పత్రికల్లో వస్తున్నాయి. గత ప్రభుత్వం పూర్తిగా అవినీతిలోకూరుకుపోయి ప్రజాతిరస్కారానికి గురయింది. మరి కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం పై ఆరు నెలల్లోనే అవినీతి ఆరోపణలు రావడం ప్రజా తీర్పును అవహేళన చేయడమే! అవినీతి విషయంలో ముఖ్యమంత్రి ఉదాసీనంగాఉంటే ప్రజావిశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు వైకాపా నేతలను కూటమి పక్షాలు కండువాలు కప్పి నేర్చుకుంటున్న వైనం ప్రజల్లో కూటమి పక్షాలపై వ్యతిరేకత పెంచుతుంది! ఈ పోకడలకు తెర దించకపోతే మట్టి కరవడం ఖాయం!

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### జీవనది గోదావరిని పరిరక్షించాలి

జీవనదిగోదావరిని కాలుష్యం నుండి పరిరక్షించాలి. నదీ జలాలు కలుషితం కాకుండా గోదావరి నదిజలాలు కాలుష్య నివారణ కాకుండా ప్లాస్టిక్‌అస్థికలను నిమజ్జనం అంతే కాకుండా సబ్బులతో షాంపూలతోవ్యర్థపదార్థాలతో ప్రజలకు అసౌకర్యం కల్పించిన వారు ఇస్తున్నారు కలుషితమై గోదావరి నది జలాలు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలు జీవనధులను కాపాడాలి.

-సింగు లక్ష్మీనారాయణ చింతకుంట, కొత్తపల్లి,కరీంనగర్

### నిర్వాసితులకు ఉపాధి మార్గం చూపండి!

కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు దాదాపు వెయ్యి కోట్ల రూపాయల పరిహారం వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం అభినందనీయం. పోలవరం పల్లెల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది అనడంలో అతిశయోక్తి లేదు. అలాగే నిర్వాసితులకు తగు శిక్షణఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలి. గత వైకాపా ప్రభుత్వం పరిహారం ఇవ్వకపోగా, అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు నా దగ్గర ప్రింటింగ్ మెషీన్ లేదని చేతులెత్తేశారు? పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలి. అప్పుడే కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయడానికి వెసులుబాటు

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### హాస్టల్లో అరాచకాలు

మొన్న సిఎంఆర్ హాస్టల్‌లో విద్యార్థినుల వాష్‌రూమ్లో కెమెరాలు ఏర్పాటు చేసిన ఘటన కలకలం రేపింది. దాని మీద ఇంకా ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియదు. నిన్న మహబూబ్ నగర్ జిల్లాలో అటువంటి మరో సంఘటన జరిగింది. ఇది ముమ్మాటికీ దారుణం. మహిళల మాన ప్రాణాలను కాపాడే విధంగా ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకుంటున్నామల్లీ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం విచారకరం. కాలేజీలు కూడా భద్రతా ఏర్పాట్లు గట్టిగాచేయడం లేదని ఈరెండు సంఘటనలూ తెలియ చేస్తున్నాయి. కాలేజీలకు ఫీజుల మీద ఉన్న యావ విద్యార్థినుల మాన ప్రాణాల పై లేవా? రేపు మరొకరు ఇదేవిధంగా కాలేజీలోకి ప్రవేశించి వారిని ఏద్దైనా చేసినా పట్టించుకునే స్థితిలో లేదు యాజమాన్యం. కావునా ఇకనైనా ప్రభుత్వం ఈ కాలేజీలపై గట్టి చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికిందరాబాద్

### మీడియాపై నియంత్రణ అవసరం

రానురాను మీడియా, ఇంస్టాగ్రాములు, అర్థంపర్థం లేని డిబెట్లు, చిల్లర అతి జుగుప్సాకరమైన పోస్టులతో మనుషుల కర్ణాలు, కళ్లు ఎంత కలుషితం అవుతున్నాయో. నాయకులు, సినిమా వాళ్లు నోరులు అదుపుతప్పి మాట్లాడడం దానికి ప్రతిస్పందనల పోస్టులు, ఇదే అదనుగా ప్రతీ టీవీ ఛానల్‌లో డిబేట్లు ముందు ఆ దౌర్భాగ్య సంఘటనల పనికిమాలిన ఎనాలిసిస్‌లు డిబేట్లు ఆఖరికి పాల్గొన్న ప్రముఖులు వారి ఉనికినే మరిచి తిట్లు ఆ తరువాత ముదిరితే ముష్టి యుద్ధాలు. ప్రభుత్వాలు ఇప్పటికైనా మీడియను వాడుకొనక కఠినమైన చర్యలు తీసుకోవాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# రాజ్యాంగ మౌలికతత్వానికి దూరమవుతున్నామా?

**'ఆలస్యం' అనే కారణంగా పిటిషన్‌లను కొట్టి వేయడం, న్యాయశీలతను పరిశీలించకపోవడం అనేది రాజ్యాంగ మౌలికతత్వాన్ని ప్రదర్శిస్తున్నదా? అనేది అత్యున్నత న్యాయస్థానం తేల్చాల్సి ఉన్నది. రాజేష్ కుమార్‌దారియా కేసులో వికలాంగుల కోటాను సమాంతరంగా భర్తీ చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ రిజర్వేషన్ కోటాను వర్టికల్‌గా భర్తీ చేయడాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాలు చేస్తూ వేసిన మరో పిటిషన్‌ను కూడా హైకోర్టు కొట్టివేయడం గమనార్హం. అట్లే పరీక్ష 'కీ' లో తప్పులు ఉన్ననూ నియామక ప్రక్రియను కొనసాగించవచ్చా? అనే విషయంలో కూడా అత్యున్నత న్యాయస్థానమే స్పష్టతను ఇచ్చి న్యాయవ్యవస్థ స్వతంత్రతను ఏకీకృత లక్షణాన్ని కాపాడవలసిన ఆవశ్యకత ఉన్నదని న్యాయ నిపుణులు కోరుతున్నారు.**

భాస్కర్ యలకంటి

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్1 నోటిఫికేషన్ వెలువడ్డప్పటి నుండి వివాదాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. నియామక ప్రక్రియలో భాగంగా జీవో 55కు బదులుగా తెచ్చిన కొత్త జీవో 29మీద దాఖలైన వివిధ కేసులను కొట్టివేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పిటిషన్లు ఆలస్యంగా వేయడాన్ని తప్పుపడుతూ జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ జి.రాధారాణి ధర్మాసనం మొత్తంగా దాఖలైన ఏడు పిటిషన్‌లను కొట్టివేసింది. రూల్ ఆఫ్ రిజర్వేషన్లు ప్రిలిమ్స్‌లోనూ, మెయిన్స్‌లోనూ వర్తింపచేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలను పూర్తిస్థాయిలో విన్నతర్వాత 'ఆలస్యం' అయ్యిందనే కారణంతో అన్ని పిటిషన్లను కొట్టివేయడం విస్మయాన్ని కలిగించిందని పలువురు న్యాయకోవిదులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఆలస్యం' కారణంగా న్యాయ పరిశీలన చేయాలా?వద్దా? అనే సరికొత్త అంశం తెరపైకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2022లో తొలిసారిగా గ్రూప్1 నోటిఫికేషన్ విడుదల కావడం, ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించడం, అది కాస్త లీకేజీ కారణంగా రద్దవ్వడం, ఆ తర్వాత నిర్వహించిన రెండవ ప్రిలిమ్స్ సైతం నిబంధనలు పాటించలేదనే కారణంతో మళ్లీ అది రద్దు కావడం జరిగింది. తిరిగి ప్రిలిమ్స్ నిర్వహించమని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్రంలో కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దుచేసి 2024 ఫిబ్రవరిలో మరో 60పోస్టులను అదనంగా కలిపి మొత్తం 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదలచేసింది. పాత నోటిఫికేషన్లోని జీవో 55స్థానంలో జీవో 29ను తీసుకురావడం జరిగింది. జీవో 55ద్వారా రిజర్వేషన్ల వారీగా 1:50 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక జరగగా జీవో 29 ద్వారా మొత్తం పోస్టులకు 1:50 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేస్తూఆయా రిజర్వేషన్లలో తక్కువగా ఉన్న అభ్యర్థులను అదనంగా తీసుకోవడం జరిగింది. ఓపెన్ కేటగిరిలో ఎంపికయిన రిజర్వేషన్ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరీ కింద పరిగణించరాదని సౌరవ్ యాదవ్ కేసులో పేర్కొనగా, అన్ని స్థాయిలలో సామాజిక రిజర్వేషన్లు అమలుపరచాలని దీపేందర్ యాదవ్ కేసులో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. జీవో 29 సుప్రీంకోర్టు తీర్పులకు పూర్తిగా విరుద్ధంగాఉన్నదని పేర్కొంటూరాంబాబు అనే అభ్యర్థి హైకోర్టులో దాఖలుచేసిన పిటీషన్‌ను పరిశీలించి, క్షుణ్ణంగా ఇరువర్గాల వాదనలను విన్న తర్వాత కూడా తుది తీర్పులో 'న్యాయశీలత'ను వ్యక్తపరచకుండా 'ఆలస్యం'గా కోర్టును ఆశ్రయించారు అనే కారణంతో పిటిషన్లను కొట్టివేయడం జరిగింది. జీవో 29 విడుదల చేసినప్పుడు పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదని ప్రిలిమ్స్ ఫలితాలు వెలువడ్డ తర్వాతనే బహిర్గతం చేశారని, అప్పుడే దాని ప్రభావాన్ని అంచనా వేయగలిగామని, అప్పుడే న్యాయం కోసం కోర్టును ఆశ్రయించడం జరిగిందని అలాంటప్పుడు ఆలస్యమైనదని ఎలాభావిస్తామని పిటిషన్ తరపు న్యాయవాది వాదించిననూ దానిని పెద్దగా పరి గణలోకి తీసుకోకపోవడం గమనార్హం. పిటిషన్లు దాఖలైన సమయంలోనే ఆలస్యం అయినదా?లేదా? అనే విషయం సంబంధిత న్యాయమూర్తులకు తెలుసుకదా!



అలాంటప్పుడు ఇరుపక్షాల వాదనలు వినడం దేనికి? విన్న తర్వాత జీవో 29మీద నిర్ణయాన్ని వెలిబుచ్చుకుండా తుది తీర్పులో 'ఆలస్యం' అనే మాట చేర్చి పిటిషన్‌లను కొట్టి వేయడంలో ఆంతర్యం ఏమిటని రాజ్యాంగ నిపుణులు సైతం ప్రశ్నిస్తున్నారు. ఆలస్యం అనేది రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ప్రతిబింబిస్తుందా! అనేది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా 'ఆలస్యం'గా కోర్టులను ఆశ్రయించినంత మాత్రాన 'న్యాయ పరిశీలన'ను విస్మరించరాదని, ఆలస్యం అనే కారణంతో పిటీషన్‌ను కొట్టివేయరాదని జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీంకోర్ట్ త్రిసభ్య ధర్మాసనం అంతకు ముందే తీర్పు వెలువరించింది. అంతేకాక రామ్ ఆధార్ సింగ్ యాదవ్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసులోనూ ప్రాథమిక హక్కులు, రాజ్యాంగం దృష్ట్యా'ఆలస్యం' 'ఉద్దేశ పూర్వక అలసత్వం' అనే కారణాలతో పిటిషన్లను కొట్టివే యరాదని డిసెంబర్ 4, 2024 న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం తీర్పు వెలువరించింది. అంతకుముందు అశోక్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ కేసులోనూ, అభిమిత్ సిన్హా కేసులోనూ, మనీష్ కుమార్ షాహికేసులోనూ సుప్రీం కోర్టు ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈతీర్పులకు ఇటీవల తెలంగాణహైకోర్టు వెలువరించిన తీర్పు విరుద్ధంగా ఉన్నది. ఇలా విరుద్ధమైన తీర్పులు వెలువడిన నేపథ్యంలో తుదకు అత్యున్నత న్యాయస్థానం తీర్పే చెల్లుబాటు అవుతుందనేది రాజ్యాంగం తెలుపుతుంది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పరిశీలనచేసి కిందిస్థాయి కోర్టులు తీర్పు ఇవ్వవలసిఉండేదని న్యాయకోవిదులు, రాజ్యాంగ నిపుణులు సైతం అభిప్రాయపడుతున్నారు. హైకోర్టులో చుక్కెదురైన అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి సిద్ధమవుతున్నారు. మరోపక్క 2011గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష 'కీ'లో దొర్లిన రెండుతప్పిదాల దృష్ట్యాఅప్పటికే మెయిన్స్ పరీక్షలు నిర్వహించబడి ఇంటర్వ్యూలు సైతం పూర్తి చేసుకుని సెలక్షన్ లిస్టు ప్రచురించిన తర్వాత కూడా జస్టిస్ జాస్తి చలమేశ్వర్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రక్రియను రద్దుచేస్తూ తిరిగి మెయిన్స్ పరీక్షలు నిర్వహించమని ఆదేశించింది. ఆ తీర్పులో 'కీ'లో తప్పిదాలు జరగడంవల్ల నియామక ప్రక్రియ సహేతుకంగా ఉండదని అభిప్రాయపడుతూ 'కీ'ని సరిచేసి మెయిన్స్ జాబితాను పునరుద్ధ రించి పరీక్షలు నిర్వహించమని పేర్కొంది. కానీ ఇటీవల జరిగిన గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష 'కీ' విషయంలో 14 తప్పులు దొర్లాయని అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా వాటిని ఏమాత్రం పరిశీలన చేయకుండా ఒకట్రెండు తప్పులు జరగడం సహజమని అంతమాత్రాన ప్రక్రియను ఆపలేమని ఆ పిటిషన్లను ఆదిలోనే కొట్టివేసింది. నియామక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షలో దొర్లిన తప్పిదాల విషయంలో ఇలా విభిన్నమైన తీర్పులు వచ్చిన నేపథ్యంలో ఏదిసరైనదో వివరణ ఇవ్వాలని అటు అభ్యర్థులు, ఇటు సగటు పౌరులు మొరపెట్టుకుంటున్నారు. పైన పేర్కొన్నట్లు 'ఆలస్యం' అనే కారణంగా పిటిషన్‌లను కొట్టి వేయడం, న్యాయశీలతను పరిశీలించకపోవడం అనేది రాజ్యాంగ మౌలికతత్వాన్ని ప్రదర్శిస్తున్నదా?అనేది అత్యున్నత న్యాయస్థానం తేల్చాల్సిఉన్నది. రాజేష్ కుమార్‌దారియా కేసులో వికలాంగుల కోటాను సమాంతరంగా భర్తీ చేయాలని సుప్రీంకోర్టుతీర్పు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ రిజర్వేషన్ కోటాను వర్టికల్‌గా భర్తీ చేయడాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాలు చేస్తూ వేసిన మరో పిటిషన్‌ను కూడా హైకోర్టు కొట్టివేయడం గమనార్హం. అట్లే పరీక్ష 'కీ' లో తప్పులు ఉన్ననూ నియామక ప్రక్రియను కొనసాగించవచ్చా? అనే విషయంలో కూడా అత్యున్నత న్యాయస్థానమే స్పష్టతను ఇచ్చి న్యాయవ్యవస్థ స్వతంత్రతను ఏకీకృత లక్షణాన్ని కాపాడవలసిన ఆవశ్యకత ఉన్నదని న్యాయ నిపుణులు కోరుతున్నారు. ●

# భారత్ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక కుంభమేళా

రామ కిష్టయ్య సంగనభట్ల

మహా కుంభమేళా భారతీయ ఆధ్యాత్మిక పరంపరకు ఒక నిలువుటద్దం. భారత దేశపు అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవం. ఇది సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యత కలిగిన మహాసమారోహం. కుంభమేళా గంగా నదీ తీరంలో జరిగే ప్రపంచంలోనే అతిపెద్ద మానవ సమూహం. 2025 లో జరగబోయే కుంభమేళా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ (మునుపటి అలహాబాద్)లో 13 జనవరి 2025న ప్రారంభమై 26 ఫిబ్రవరి 2025తో ముగుస్తుంది. మహా కుంభ్ 2025 మేళాకు 400 మిలియన్ల మంది సందర్శకులు హాజరవుతారని అంచనా వేయబడింది. కుంభమేళా మూలాలను పురాణ కాలంవరకు అన్వేషించవచ్చు. హిందూ పురాణాల ప్రకారం, దేవతలు అసురులు అమృతాన్ని పొందేందుకు కలసి సముద్ర మథనాన్ని నిర్వహించారు. అమృతపు కుంభం (పాత్ర)నుండి నాలుగు బిందువులు భూమిపై నాలుగుప్రదేశాల్లో పడ్డాయి. హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్, ప్రయాగ్‌రాజ్. ఈ నాలుగు ప్రదేశాలూ కుంభమేళా జరిగే పవిత్ర క్షేత్రాలుగా స్థిరపడ్డాయి. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ మహామేళా జరగడం ఆధ్యాత్మిక, ఖగోళశాస్త్రపరమైన విశేషాలు కలిగివున్నది. ఖగోళ సంఘటనలు, గ్రహాలసంచారాలు కుంభమేళా తేదీలను నిర్ణయిస్తాయి. 2025 మేళా ముఖ్యమైన తేదీలు జనవరి 13 పూర్ణిమ సందర్భంగా, మొదటి రాజ స్నానం జరుగుతుంది. జనవరి 14 మకర సంక్రాంతి, జనవరి 29 మౌని అమావాస్య, ఫిబ్రవరి 03 బసంత్ పంచమి, ఫిబ్రవరి 12మాఘ పూర్ణిమ, ఫిబ్రవరి 26 మహా శివరాత్రి. ముఖ్యంగా గంగా, యమునా, సరస్వతి నదుల సంగమంలో స్నానం చేయడం అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఇది పాప విమోచనకు దోహదపడు తుందని, మోక్షాన్ని ప్రసాదిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. ఇండియాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సాధువులు, నాగసాధువులు, ఆధ్యాత్మిక గురువులు ఈ మహాసమా రోహంలో పాల్గొంటారు. ఈ సాధువులు తమ ఆధ్యాత్మిక సాధనను ప్రదర్శించడం, భక్తులకు ఉపదేశాలు ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణ. పండితులు, ఆధ్యాత్మిక గురువులు వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలపై ఆసక్తికర



మైన చర్చలు నిర్వహిస్తారు. ఈ చర్చలు భక్తులకు జ్ఞానం ప్రసాదిస్తాయి. ఈఉత్సవంలో సంగీతం, నృత్యం, నాటకాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇది భారతీయ సంస్కృతిని ప్రపంచానికి తెలియజేయడంలో ముఖ్య పాత్రపోషిస్తుంది. 2025లో కుంభమేళా విశిష్టంగా గమనించ బడుతోంది. జ్యోతిష్య శాస్త్ర ప్రకారం, ఈ మేళా సమయంలో గ్రహస్థితులు తిథుల ప్రత్యేకత మహోన్నతమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. లక్షలాది భక్తులకు తాత్కాలిక నివాసాలు, భోజన వసతులు ఏర్పాటుచేయడం జరుగుతుంది. వైద్యసహాయం కోసం ప్రత్యేక ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటుచేస్తున్నారు. భక్తుల రాకపోకల సౌకర్యార్థం రవాణా సేవలు మెరుగుపరుస్తున్నారు. భద్రత కోసం ప్రత్యేక పోలీసుబలగాలు, సీసీటీవీ కెమెరాలు, విపత్తు నిర్వహణ బృందాలు అందుబాటులో ఉంటాయి. ఈసారి కుంభమేళాలో డిజిటల్ టెక్నాలజీకి పెద్ద ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రత్యేక మొబైల్ యాప్‌లు, వెబ్‌సైట్‌లు ద్వారా సమాచారాన్ని అందిస్తున్నారు. భక్తులు తమ అవసరాలను ముందుగాప్లాన్ చేసుకునేలా టికెట్ సిస్టమ్ అమలుచేస్తున్నారు. కుంభమేళా విదేశీపర్యాటకులను కూడా ఆకర్షిస్తోంది. ఈ మహోత్సవం భారతీయ ఆధ్యాత్మికతను ప్రపంచానికి తెలియజేసే వేదికగానిలుస్తోంది. కుంభమేళా సమయంలో చుట్టుపక్కల వ్యాపారాలు, హోటళ్లు, పర్యాటక సేవలు ఫలవంతం అవుతాయి. ఇది స్థానిక ఆర్థికవ్యవస్థను ప్రోత్సహిస్తుంది. కుంభమేళా వివిధజాతులు, భాషలు, ప్రాంతాలవారిని ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. ఇది భారతీయ సమాజం ఐక్యతను ప్రతిబింబిస్తుంది. ఈసారి కుంభమేళాలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, నదీజలాల శుభ్రతను మెరుగుపరచడం వంటిచర్యలు చేపడుతున్నారు. మహాకుంభమేళా 2025 భారతదేశ ఆధ్యాత్మిక సంపదను ప్రతిబింబించే అద్భుతమైన ఉత్సవం. ఇది కేవలంహిందువుల ఉత్సవమేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్నఆధ్యాత్మిక ప్రియులను ఆకర్షించే వేదిక. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసే ఈఉత్సవంలో పాల్గొనడం ప్రతిఒక్కరి జీవితానుభవాన్ని మరింత భక్తితోనింపుతుంది. 'కుంభమేళా భారతదేశపు ఆధ్యాత్మికత, ఐక్యత, విశ్వభావనల ప్రతీక. మహాకుంభమేళా భారతీయ ఆధ్యాత్మికతనుప్రపంచానికి చాటి చెబుతుంది. ●

# మార్కెటింగ్ వ్యవస్థలో ధరల నియంత్రణ అవసరం

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

పారిశ్రామికవేత్తలు వ్యాపార కార్పొరేట్లుగా అంతర్జాతీయ మార్కెట్లు వారివే జాతీయ మార్కెట్లు వారివే. ఇప్పుడు మనదేశంలో స్థానిక మార్కెట్లు కూడా వారికే అన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేస్తున్నది. స్థానిక మార్కెట్లంటే సంతలు. ఇవి ప్రజల సాంప్రదాయ మార్కెట్లు. అంటే స్థానిక అవసరాల కోసం స్థానిక వస్తు ఉత్పత్తిని స్థానిక ప్రజల అవసరాల కోసం తయారుచేసి సమీపంగా ఉండే టౌన్లో చుట్టుపక్కల పల్లెలవారు వారానికి ఒక్కసారి టౌన్‌కు వచ్చి వారి వ్యవసాయ ఉత్పత్తులను అమ్మి వచ్చిన ఆదాయంతో తమకు కావలసిన ఆహార పదార్థాలు ఇతర వస్తువులు కొనుక్కోవడం శతాబ్దాలుగా జరుగుతున్న మన సంస్కృతి వారసత్వం. స్థానిక అవసరాల రీత్యా అతి తక్కువ ధరలతో స్థానిక వస్తుఉత్పత్తులను అమ్ముకోవడం ఇది ఆన్లైన్ వ్యాపారం కాదు. ధరల్లో హెచ్చుతగ్గులుండవచ్చును. వాటి నియంత్రణ కోసం కార్పొరేట్లో అవసరంలేదు. అలాంటి మార్కెట్లు కార్పొరేట్లకు అప్పగించడం సమంజసమా? ప్రపంచ మార్కెట్ను శాసించుతున్న కార్పొరేట్లకు పేదప్రజల సంతలు(మార్కెట్లు) కూడా వదలకుండా ఆధునీకీకరణ పేరుతో కార్పొరేట్లకు అప్పగించడం ఏ తరహా ఆర్థిక రాజకీయనీతి ?పల్లెవాసుల సంస్కృతులను మరిచి వారు వారానికి ఒకసారి దగ్గరలో ఉన్న టౌన్‌కు వచ్చి తమ పండ్లు కూరగాయలు పాలు ఆకు కూరలో అమ్ముకొని తద్వారా వచ్చిన ఆదాయంతో ఆ టౌన్‌లో తమకు కావలసిన వాటిని కొనుక్కొని జీవనం సాగించడం ఆనవాహితీ. అలా వారం వారం సంతల వ్యాపారం సన్నకారు చిన్నకారు రైతులకు రైతు కూలీలకు జీవనాన్ని అలా కొనసాగిస్తూ బ్రతికేస్తున్నారు. అలాంటి సంతలను కూడా కార్పొరేట్లకు అప్పగించడం గ్రామీణ స్వయం పోషకత్వాన్ని దెబ్బతీయటమే. అర్థశాస్త్రంలో సాంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలు 19 శతాబ్దం ప్రారంభంలోనే ఒకే వస్తువు ఒకే ధర ఒకే మార్కెట్ అని దీనినే సంపూర్ణమైన పోటీ ఉన్న మార్కెట్ అని సప్లై, డిమాండ్‌లు సమానమవుతాయని సంపూర్ణ ఉద్యోగితకూడా సాధించబడుతుందని నమ్మినారు. అలా ఎన్నడు జరగలేదు. ఆ తర్వాత మార్కెట్లన్నీ అసంపూర్ణమైనవే. ఏకీకృత మార్కెట్లు ఎక్కడ ఏర్పడలేదు. పూర్తిగా విఫలమైనాయి. ఈ ఆర్థిక సిద్ధాంతాలను పాలకులు పరిగణలోకి తీసుకోకుండా భారతదేశంలోని వేలాది సంతలను ప్రైవేటు రంగంలోకి తీసుకొచ్చి ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి)మోడల్ ద్వారా కార్పొరేట్ల వశం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంది. ఇప్పుడు రాష్ట్రాలకు పంపిన జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం ప్రకారం గ్రామీణ మార్కెట్లను ఆధునిక వ్యవసాయ కేంద్రాలుగా



మలచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీని లక్ష్యం మార్కెట్లకు మౌలిక వసతులు రైతుల ఆదాయాన్ని పెంచడమేనని చెప్పబడుతున్న ఈ ప్రతిపాదన వెనుక గ్రామీణ ప్రజలజీవన విధానం దెబ్బతీసే కుట్రపూరిత పథకం దాగిఉంది. రైతులు చిన్న వ్యాపారులు, సంతలు ద్వారా తమ ఉత్పత్తి చేసిన పూలు, పాలు, పండ్లు కూరగాయలు ఆకు కూర గ్రామీణ పిండి వంటలు చిరుతిండ్లు చేతి వృత్తి ఆధారిత వస్తువులు గ్రామీణ పట్టణ నగర ప్రాంతంలోని వినియోగదారులకు వారంలో రోజుకు ఒక వీధిలో నేరుగా విక్రయిస్తారు. కానీ నేడు కేంద్ర ప్రభుత్వం ఈ సంతలను ప్రైవేటు రంగంలోకి తీసుకొచ్చి ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) మాడల్ ద్వారా కార్పొరేట్ల వశం చేయడానికి పూనుకుంది. ఇందుకు గ్రామీణ మార్కెట్లో మౌలిక వసతులు లేవని ధరల నిర్ధారణ వ్యవస్థ ఏకీకృతంలేదని పేర్కొంది. కానీ ఇదేజరిగితే గ్రామీణ ప్రజల ఆర్థికవ్యవస్థను కార్పొరేట్ ఆధీనంలోకి నెట్టివేయడమే తప్ప మరొకటికాదు. మార్కెట్లోకి కార్పొరేట్ల రంగప్రవేశం వల్ల పెద్దఎత్తున స్థానిక చిన్న వ్యాపారులు రైతులు తమ ఉపాధిని కోల్పోయే ప్రమాదంఉంది. ఇప్పటివరకు సంప్రదాయంగా అడవుల్లో సేకరించిన ఉత్పత్తులను సంతల్లో అమ్మడం ద్వారా గిరిజనులు తమ జీవితాన్ని సాగిస్తున్నారు. అయితే ఇకపై యూజర్ చార్జీలు లైసెన్స్ ఫీజులు భారంతో ఈ గిరిజన సమూహాలు మరింతగా దెబ్బతింటాయి. ఇప్పటికే వినియోగదారులు కార్పొరేట్ సంస్థల కబంధహస్తాల్లో చిక్కి అధిక ధరలకు బలవుతున్నారు. ఈ కార్పొరేట్ వ్యవస్థ గ్రామీణ స్థాయిలోకి చేరితే కోట్లాదిమందికి ఉపాధిపోతుంది. అంతేకాకుండా నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం ఈ వస్తువుల ధరలో కార్పొరేట్ కబంధహస్తాల్లో ఉండడం జరుగుతుంది. తద్వారా గిరిజనులు గ్రామీణులస్వయంపోషకత్వం పోతుంది. స్థానిక సంతల ప్రైవేటీకరణ వలన స్థానిక ప్రజల జీవన విధానం దెబ్బతింటుంది. ఈ విధానం వలన స్థానిక అభివృద్ధికన్నా కార్పొరేట్ల ప్రయోజనాలకు ప్రాముఖ్యత ఉంటుంది. గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలైనా అధికధరల నియంత్రణ, సాంకేతిక మద్దతు మధ్యవర్తుల దోపిడీ నివారణవంటి అంశాలను ప్రభుత్వాలు పట్టించుకోవు. గ్రామీణ మార్కెటింగ్ వ్యవస్థలో ధరల నియంత్రణ లేదు. మధ్యవర్తుల దోపిడీ ఎక్కువగా ఉన్నది. దీనిని నివారించేందుకు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దీనికితోడు గ్రామీణ మార్కెటింగ్ వ్యవస్థనుకార్పొరేట్ల చేతికిస్తే గ్రామీణ జీవితాన్ని అస్తవ్యస్తం చేసినట్లు అవుతుంది. సంతలను అభివృద్ధిచేసి గ్రామీణ ప్రజలహక్కులను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలి. సంతలు కేవలం ఆర్థిక కేంద్రాలు కాదు అవి గ్రామీణ సాంస్కృతిక సామాజిక జీవనానికి చిహ్నాలు. వాటిని కార్పొరేట్ ఆధీనంలోకి తీసుకెళితే ఈ సంప్రదాయాలను కోల్పోవాల్సి వస్తుంది. అందుకే ప్రభుత్వం ఈ విధానాన్ని పునః పరిశీలించి స్థానిక ప్రజల హక్కులను గ్రామీణ జీవితాన్ని కాపాడే దిశగా పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ఆర్థిక విధానాలు కొంతమంది బడా కార్పొరేట్ల లాభాల కోసం కాదు. సమాజంలోని ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ●

## పేస్‌లో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



పేస్ ఇంజినీరింగ్ కళాశాల లో "ఎక్స్‌ప్లోరింగ్ డీప్ లెర్నింగ్ అప్లికేషన్స్ అక్రాస్ డైవర్స్ డొమైన్స్" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ ఒంగోలు పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2025 జనవరి 4వ తేదీన "ఎక్స్‌ప్లోరింగ్ డీప్ లెర్నింగ్ అప్లికేషన్స్ అక్రాస్ డైవర్స్ డొమైన్స్" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా తృతీయ సంవత్సరం ఏఐడీఎస్ మరియు ఏఐఎంఎల్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విట్‌ఆంధ్ర యూనివర్సిటీ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గోకుల్ ఎండారి పాల్గొని, డీప్ లెర్నింగ్ పై ముఖ్యత వివరించారు. ఈ సాంకేతికత అనేక రంగాల్లో ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. పరిశోధన, ఆరోగ్యం, వాణిజ్యం, ఆటోమోటివ్, మరియు అనేక ఇతర రంగాల్లో డీప్ లెర్నింగ్ విస్తృతంగా ఉపయోగపడుతున్నదని ఆయన తెలిపారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ, "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" మార్కెట్‌కు అనుగుణంగా సృజనాత్మకతను పెంపొందించడం ద్వారా మరిన్ని ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వి కె మూర్తి, ఏఐడీఎస్ విభాగాధిపతి డాక్టర్ కే సుధీర్ చక్రవర్తి, ఏఐఎంఎల్ విభాగాధిపతి హీనా కౌసర్, కార్యక్రమ సమన్వయకర్తలు జి టి హరికృష్ణ మూర్తి మరియు హరిత పటేల్, ఇతర అధ్యాపక బృందం, మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిమెంట్ పైపులు అందించిన మారం

**చీమకుర్తి, జనవరి 6, ప్రభాతవార్త**



రజకుల నీటి కుంటకు మరమ్మతుల నిమిత్తం మద్దిపాడు ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి పాతికవేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తానికి విలువైన సిమెంట్ పైపులను వారు సోమవారం అందించారు. చీమకుర్తి పట్టణ పరిధిలోని గరికమిట్ట వద్ద రజకుల నీటి కుంటకు సాగర్ కాల్వ నుంచి నీరు రావడానికి ఇబ్బందిగా మారడంతో వారందరూ మార వెంకారెడ్డిని కలిశారు. ఈ కుంటకు నీరు రావడానికి వీలుగా సిమెంట్ పైపులను ఆయన తెప్పించి ఇచ్చారు. రజక వృత్తిదారులు, పెద్దలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ చేయాలి

**చీమకుర్తి, జనవరి 6, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణ చేసి, అన్ని రంగాల్లో వెనుకబడిన మాదిగ, ఎస్సీల లోని ఇతర ఉప కులాలకు న్యాయం చేయాలని చీమకుర్తి ఎంఆర్పీఎస్ నాయకులు కోరారు. వైయస్ భారతి సేవా సమితి గౌరవ సలహాదారు, చీమకుర్తి కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాలెం ఎలమంద బాబు, గుత్తి రాజు, జనరాజు పల్లి నరేష్ తదితరులు ఒంగోలు కలెక్టరేట్లో వన్ మ్యాన్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

## ఉపాధి హామీ పనులపై ఫీల్డ్‌అసిస్టెంట్‌లకు అవగాహన

**ఒంగోలు, ప్రభాతవార్త**




జిల్లాలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేయుచున్న అందరూ క్షేత్ర సహాయకులకు సోమవారం సాయి ఐటీఏ కన్వెన్షన్ హాల్ నందు క్షేత్ర సహాయకులకు శిక్షణ కార్యక్రమంను కమీషనర్, పంచాయతీ రాజ్, రూరల్ డవలప్‌మెంట్ వారి ఆదేశాల ప్రకారం నిర్వహించడం జరిగింది. దీనిలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ వీఆర్ కృష్ణ తేజ మైలవరపు ఐఏఎస్, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, షణ్ముఖ్ కుమార్, ఐఎఫ్ఎస్ రాష్ట్ర ఉపాధి హామీడైరక్టర్ ఎం.శివప్రసాద్, అదనపు కమీషనర్, భవాని హర్ష, ముఖ్య విజిలెన్స్ అధికారి, జి.జోసెఫ్ కుమార్, ప్రాజెక్టు డైరక్టర్, డబ్ల్యూఎంఎ సునీత, జాయింట్ కమీషనర్, ఉపాధి హామీ పథకం కమీషనరేట్ ఉన్నతాధికారులు, జిల్లాలో పనిచేయుచున్న అదనపు ఫోగ్రాం ఆఫీసర్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, డ్వామా సిబ్బంది పాల్గొనడం జరిగింది.



ముఖ్యంగా మన జిల్లా నందు ఈ సంవత్సరంలో సరాసరి వేతనం కేవలం రూ.209లు ఉండటం వల్ల దానిని రాబోవు మూడు నెలల్లో రూ.300లు పెంచుకొనుటకు తీసుకోవాల్సిన ప్రణాళికలు, అలాగే ప్రతి గ్రామంలో రాబోయే ఆరు నెలలకు గాను చేపట్టాల్సిన పనులను ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఒక రిపోర్టు ద్వారా ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఫీల్డ్ అసిస్టెంట్‌లను మీ గ్రామంలో ఏ విధంగా రూ.300లు పెంచుటకు మీ వద్ద ఎటువంటి ప్రణాళికలు ఉన్నావో అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే జిల్లా నందు కొత్తగా వచ్చిన క్షేత్ర సహాయకులకు పథకంపై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. అంతే కాక కమీషనర్ ఉపాధి హామీ కార్యక్రమంలో అమలుపరుస్తున్న పల్లె పండుగ పనులను త్వరగా కంప్లీట్ చేయాలని ఆదేశించారు.

## చట్టబద్ధంగా కక్షసాధింపులు

### - అదే వైసీపీ, టీడీపీకి తేడా

**ఒంగోలు, ప్రభాతవార్త**




కేసులు పెడుతున్నారు కానీ అరెస్టులు చేయడం లేదని, బెయిల్స్ తెచ్చుకునే వరకు వైసీపీ నేతలకు అవకాశం కల్పిస్తున్నారని ప్రభుత్వంపై సొంత పార్టీ నేతలు చేస్తున్న విమర్శలకు సమాధానం మెల్లగా ఆ పార్టీ నేతలకు లభిస్తోంది. ఒక సారి కేసు పెట్టి అరెస్టు చేస్తే ఏమి వేస్తుంది..? వారిని భయం భయం బతికేలా చేయడం.. కేసుల వల్ల ఎప్పుడూ అలా పొంచి ఉండేలా చేయడం కన్నా వారికి పెద్ద శిక్ష ఏముంటుంది..? వారు భయంతో వణికిపోతూ అజ్ఞాతంలో గడుపుతూ ఉండటంతో ఎక్కువ క్షోభ అనుభవిస్తారు. జైలుకెళ్లి వారానికో.. రెండు వారాలకో బెయిల్ తెచ్చుకుని మళ్లీ రెచ్చిపోయి రాజకీయం చేస్తారు. ఇదే పాయింట్ టీడీపీ హై కమాండ్ పట్టుకుందని అనుకోవచ్చు.

**అరెస్టులే లక్ష్యమైతే ఎంత సేపు..?**

అరెస్టులే లక్ష్యమైతే తాము వచ్చిన రెండో రోజునే జగన్‌రెడ్డిని లోపలేసేవాళ్లమని చంద్రబాబు గుర్తు చేశారు. సెకితో చేసుకున్న విద్యుత్ ఒప్పందం విషయంలో చర్యలు తీసుకోవాలంటే రాత్రికి రాత్రి అరెస్టు చేయవచ్చుని అంటున్నారు. కానీ తమ లక్ష్యం అరెస్టులు కాదని స్పష్టం చేస్తున్నారు. అలాగని వదిలేస్తామని అనుకోవద్దని.. చట్ట పరంగా అరెస్టు చేయాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు వదిలేది లేదంటున్నారు. వైసీపీ నేతలు చేసిన అరాచకాలపై గత ఆరు నెలలుగా ఎన్నో కేసులు నమోదవుతున్నాయి. సోషల్ మీడియా కేసుల దగ్గర నుంచి పేర్ని నాని బియ్యం మాయం కేసు వరకూ ఎన్నో ఉన్నాయి. ఇంకా ఎన్నెన్నో వెలుగులోకి రాబోతున్నాయి. ఈ క్రమంలో వైసీపీ నేతలు బయటకు రావడానికి జంకుతున్నారు.

**భయంభయంగా అజ్ఞాతంలో ఉండటమే పెద్దశిక్ష:**

తప్పు చేసి మళ్లీ ఎదురుదాడి రాజకీయం చేయాలనుకున్న ఏ ఒక్కరిని వదిలి పెట్టేందుకు సిద్ధంగా లేరని ప్రస్తుత టీడీపీ రాజకీయ వ్యూహం చూస్తే అర్థమవుతుంది. ముప్పై ఏళ్ల అధికారం ఉంటుందని జగన్ రెడ్డి చెబితే గుడ్డిగా నమ్మేసి ఒప్పుగోలుగా దోచేసుకుని ఇప్పుడు రోడ్డున పడ్డారు. అయితే చంద్రబాబు జగన్‌లా వాళ్లను రాత్రికి రాత్రి ఎత్తేయాలని అనుకోవడం లేదు. చట్టపరంగానే ఏదైనా చేయాలనుకుంటున్నారు. అందుకే వారికి కాస్త రిలీఫ్ వస్తున్నట్లుగా కనిపిస్తోంది. వాస్తవానికి వారంతా చట్టపరంగా బిగుసుకుపోతున్నారు. తప్పించుకోలేని పరిస్థితికి వెళ్తున్నారు.

**ఆలోచనతో చేసే రాజకీయాలే మైండ్ గేమ్:**

జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన తక్కువ.. తాత్కాలిక సంతృప్తి కోసం రాజకీయ ప్రత్యర్థుల్ని జైళ్లలో పెడతారు. ప్రాపర్ కేసులు ఉండవు. అరెస్టు చేసిన తర్వాతనే ఎఫ్ఐఆర్ బయట పెట్టడం వంటి పనులు చేస్తుంటారు. ఇలా చేసి ఆయన వ్యవస్థల్ని దుర్వినియోగం చేసినట్లుగా ప్రజల చేత ఛీ కొట్టించుకున్నారు. కొంత మంది టీడీపీ కార్యకర్తలు.. చంద్రబాబు కూడా అలాగే చేయాలని అనుకుంటున్నారు. కానీ ఆలోచనతో సమయానుకూలంగా చేసే పనుల ఎఫెక్ట్ ఎలా ఉంటుందో చంద్రబాబు చూపిస్తున్నారని అనుకోవచ్చు. అదే టీడీపీ, వైసీపీకి తేడా..!

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## పేదల కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కలెక్టర్‌కు గొట్టిపాటి లక్ష్మీ వినతి

**దర్శి, జనవరి 6, ప్రభాతవార్త**



నియోజకవర్గంలోని ఎస్సీ ,ఎస్టీ కాలనీలలో రోడ్ల డ్రైన్లు ఉంటే కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని కోరారు. కలెక్టర్ ఛాంబర్‌లో ఆదివారం సాయంత్రం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కలెక్టర్ తమీమ్ అన్సారియా ని మర్యాదపూర్వకంగా కలుసుకుని సమస్యలపై విన్నవించారు. డాక్టర్ లక్ష్మీతో పాటు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కూడా ఉన్నారు. పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

# ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై సమగ్ర వివరాలను అందించాలి

**- అధికారులను కోరిన ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా - మిశ్రాకు తమ అభిప్రాయాలను తెలిపిన ఎస్సీ కులసంఘాల నేతలు, ప్రజలు**





**ఒంగోలు, ప్రభాతవార్త**

ఎస్సీ ఉపకులాల వారీగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన గణాంతకాలతో సమగ్ర వివరాలను అందించాలని ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను కోరారు. ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లాకు సంబంధించి ఎస్సీలలోని ఉపకులాల వారీగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లాలోని ఎస్సీ ప్రజల గణాంకాలను ఏకసభ్య కమీషన్ చైర్మన్‌కు వివరిస్తూ, పూర్వపు ప్రకాశం జిల్లాలో మొత్తం 56 మండలాలు ఉన్నాయని, అందులో ప్రస్తుత ప్రకాశం జిల్లాలో 38 మండలాలు, బాపట్ల జిల్లాలో 13 మండలాలు మరియు నెల్లూరు జిల్లాలో 5 మండలాలు ఉన్నాయని వివరించారు. 2011 జనాభా గణన ఆధారంగా పూర్వపు ప్రకాశం జిల్లాలో జనాభా మొత్తం 33,97,448 కాగా, అందులో ఎస్సీ జనాభా మొత్తం 7,87,861 ఉన్నారని వివరించారు. అందులో పురుషులు 3,97,242, స్త్రీలు 3,90,619 ఉన్నారు. ఎస్సీ అక్షరాస్యత జనాభా మొత్తం 4,10,946 కాగా, అందులో పురుషులు 2,40,551, స్త్రీలు 1,70,395 ఉన్నారన్నారు. ఎస్సీ అక్షరాస్యత శాతం మొత్తం 59.75శాతం కాగా, అందులో పురుషుల శాతం 69.50శాతం, స్త్రీల శాతం 49.86 శాతంగా ఉందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఏకసభ్య కమీషన్ పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికారుల నుండి సేకరించిన సమాచారం ప్రకారం ఉద్యోగులలో ఎస్సీలలోని అన్ని ఉప కులాలు కలిపి మొత్తం 36,669 మంది ఉన్నారని, అందులో మాలకులములో 21,739, మాదిగ కులములో 14,770 మరియు ఇతర ఉపకులాలు 160 మంది ఉన్నారని వివరించారు. రాజకీయంగా మున్సిపాలిటీలలో మాల కులంలో 23 మంది, మాదిగ కులంలో 13 మంది వివిధ పదవులలో ఉన్నారని, అలాగే పంచాయతీలలో మాల కులములో 1,386 మంది, మాదిగ కులములో 1,867 మంది, ఇతర ఉప కులాల్లో 5 మంది వివిధ పదవులలో ఉన్నారని జిల్లా కలెక్టర్, కమీషన్‌కు వివరించారు. అనంతరం ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉత్తర్వులు, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఉప కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనానికి ఏకసభ్య కమీషన్‌ను ఏర్పాటు చేసిందని, జిల్లాల స్థాయిలో ఎస్సీలలోని 59 ఉపకులాల పరిస్థితులపై అధ్యయనాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమతమ శాఖలలో పని చేస్తున్న ఎస్సీ ఉద్యోగుల వివరాలను, క్యాడర్, ఉప కులాల వారీగా ఖచ్చితమైన గణాంకాలతో కూడిన సమాచారం తమకు సమర్పించాలని కోరారు. స్థానిక సంస్థలలో ఎస్సీల ప్రజాప్రతినిధ్యంపై ఉపకులాల వారీగా సమాచారం అందజేయాలని అధికారులను కోరారు. అలాగే విద్య, ఉపాధి రంగాలలో ఉపకులాల వారీగా సమాచారాన్ని డీఈఓ, డీఆర్డీఏ, మున్సిపాలిటీ, పరిశ్రమలు, హౌసింగ్ తదితర శాఖల అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, జాయిర్ కలెక్టర్ ఏఆర్ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేషు, ఒంగోలు కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారులు లక్ష్మీ ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డీడీ లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అధికారులతో సమావేశం అనంతరం ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, వివిధ ఎస్సీ ఉపకులాలకు చెందిన ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు, వినతులు, విజ్ఞాపనలను స్వీకరించారు. మొత్తం 355 అర్జీలు రావడం జరిగింది. పలువురు కుల సంఘాల నేతలు, ప్రజలు తమ అభిప్రాయాలను కమీషన్ చర్మన్ ఎదుట హర్షం వ్యక్తం చేశారు.








## పీఎం సూర్యఘర్‌కు కేరాఫ్ అడ్రస్‌గా కుప్పం

- పైలట్ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం
- పీఎం సూర్యఘర్‌తో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం
- త్వరలోనే కొండపి నియోజకవర్గంలో మరో సోలార్ గ్రామం
- పేదలకు లబ్ధి జరిగే సూర్యఘర్ పథకాన్ని వెనక్కి పంపిన జగన్ సర్కార్
- విద్యుత్ ఛార్జీలు తగ్గించే అవకాశం ఉన్నా.. ప్రజల రక్తం తాగిన వైసీపీ

**బల్లికురవ, జనవరి 6, ప్రభాతవార్త**



పీఎం సూర్యఘర్ పథకానికి కుప్పం నియోజకవర్గం కేరాఫ్ అడ్రస్‌గా నిలువనుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో సీఎం పూర్తి స్థాయి సోలరైజేషన్‌కు శంకుస్థాపన చేశారు. దీనిపై ట్విట్టర్ వేదికగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. కుప్పంలో 53,314 వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లు త్వరలోనే సౌర విద్యుత్‌తో అనుసంధానం కానున్నాయన్నారు. సుమారు 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఒక నియోజకవర్గంలో భారీ ఎత్తున గృహ విద్యుత్ కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడం ఇదే తొలిసారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. సీఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పం ను పైలట్ ప్రాజెక్టు ఎంచుకుని ప్రారంభించామన్నారు. పీఎం సూర్యఘర్ ద్వారా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించుకోవచ్చని చెప్పుకొచ్చారు. పీఎం కుసుమ్ ద్వారా వ్యవసాయ పంపెసెట్లకు సోలార్ విద్యుత్‌ను అనుసంధానం చేయవచ్చన్నారు. అధికంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను డిస్కంలకు అమ్ముకునే సౌలభ్యం కూడా కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఇంటిని ఓ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చే దిశగా సీఎం చంద్రబాబు ముందడుగు వేస్తున్నారని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టుకు కేంద్రం 60శాతం, ఏపీ ప్రభుత్వం 40 శాతం ఖర్చు చేస్తోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పీఎం సూర్యఘర్‌ను వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. పీఎం సూర్యఘర్‌లో తాము చేరడం లేదంటూ జగన్ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు. ఒకవైపు విద్యుత్ ఛార్జీలు పెంచుతూ, ప్రజల రక్తం తాగారని విమర్శించారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి జగన్ పాలన ఒక గొడ్డలి పెట్టు అని వ్యాఖ్యలు చేశారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి చంద్రబాబునాయుడు పరిపాలన స్వర్ణయుగం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ కుటుంబాలు విద్యుత్ బిల్లుల భారాన్ని పీఎం సూర్యఘర్ పథకం వినియోగించుకోవడం ద్వారా తగ్గించుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. ముందుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండపి ఎస్సీ నియోజకవర్గంలోని తూర్పు నాయుడు పాళెన్ని సోలార్ గ్రామంగా ఎంపిక చేసి అభివృద్ధి చేయబోతున్నామని వెల్లడించారు. అదే విధంగా ప్రకాశం జిల్లాలోని మరో రిజర్వు నియోజకవర్గం అయిన యర్రగొండపాలెం నుంచి శ్రీశైలం వెళ్లే దారిలో ఉన్న ఎస్టీ గ్రామాలకు, తండాలకు రిజర్వు జోన్ వంటి ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సౌర విద్యుత్‌ను పరిచయం చేస్తామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఎస్సీ, ఎస్టీ ఇళ్లకు రాబోయే ఐదేళ్లలో పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ యూనిట్లను అమర్చుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో ప్రజలపై పడిన విద్యుత్ భారాన్ని తగ్గించడంతో పాటు పునరుత్పాదక విద్యుత్ పథకాల ద్వారా అన్ని వర్గల వినియోగదారులకు అదనపు రాబడే లక్ష్యంగా ముందుగా వెళ్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

## శాస్త్రీయ పద్ధతిలో ఎస్సీ వర్గీకరణ చేయాలి

### - రాష్ట్ర దళితసేన జిల్లా అధ్యక్షులు పి మధుసూదనరావు

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణవిషయంలో మాలల్లో ఉన్న అపోహలను తగ్గించి, వారికి భరోసా కల్పించి వర్గీకరణ విషయంలో ముందుకు సాగాలని ప్రకాశంజిల్లా విచ్చేసిన రాజీవ్ రంజన్ మిశ్రాకు రాష్ట్ర దళితసేన జిల్లా అధ్యక్షులు పి మధుసూదనరావు విన్నవించారు. రాజకీయ లబ్ధికోసం రాజ్యంగ విరుద్ధంగా ఏకసభ్య కమిషన్ మాల ఉపకులాలకు రిజర్వేషన్ శాతం తగ్గించే ప్రయత్నమని అపోహలు మాలల్లో ఉన్నాయన్నారు. షెడ్యూలు కులాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన కమీషన్లు ప్రస్తుతం మాలమాదిగ రెండింటిని విభజించి పాలించే విధానం కనిపిస్తుందన్నారు. శాస్త్రీయబద్ధంగా ఎస్సీవర్గీవరణ జరగాలని, పార్లమెంట్ ఉభయసభల్లో ఈ విషయం చర్చించి సభ ఆమోదం పొందాలన్నారు. క్రిమిలెయర్ విధానం అమలుపరుస్తారా..?, ఉపకులాల వర్గీకరణ డిమాండ్ అన్ని కులాల్లో వచ్చే ప్రమాదం ఉంది..చేయగలరా..? మీరు తీసుకునే ప్రతి నిర్ణయం పత్రికా ప్రకటన ద్వారా అందరికి తెలపాలని, ఉపకులాలకు సమన్యాయం జరగాలని వినతిపత్రంలో అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ నాయకులు పాలపర్తి విజేంద్ర బహుజన్, గంగుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆ అధికారిణి రూటే సపరేటు..

### - ఉమ్మడి గుంటూరు అమాత్యుల సిఫార్సు కారణమా.. వైసీపీ హయాంలో వచ్చింది
### - టీడీపీ హయాంలో కొనసాగుతుంది

**బల్లికురవ, జనవరి 6, ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆ అధికారిణి రూటే సపరేటు. తనపై అధికారులు అంటే లెక్కలేదు, సమయపాలన ఏ రోజు పాటించదు. తానే ఉన్నతాధికారినన్న ఫీలింగ్. ఇవేవీ చాలవు అన్నట్లు అధికార పార్టీలో గ్రూపులను ప్రోత్సహిస్తుంది. అధికార పారీన సర్పంచ్‌లు ఈమెకు బాధితులు అవుతున్నారు. 2023లో స్థానిక కార్యాలయంలో అప్పటి ఉమ్మడి గుంటూరు జిల్లా తూర్పు ప్రాంతానికి చెందిన వైసీపీ మాజీ మంత్రి, ఇప్పుడు టీడీపీలో చేరిన ఆయన ఆశీస్సులతో బల్లికురవ మండలంలో పోస్టింగ్ దక్కించుకున్న అధికారిణి ఇప్పుడు తెలుగుదేశం హయాంలోనూ కొనసాగుతుంది. మహాకూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లో బదిలీలు చేపట్టడం, ఆ బదిలీలో ఈ అధికారి పేరు కూడా ఉండటంతో ఇప్పుడు డార్లింగ్ అమాత్యులుగా ముద్దుగా పిలుచుకునే ఆయన అండదండలతో బదిలీని నిలుపుదల చేయించుకుంది. బదిలీ ఆగిపోవడంతో ఇంకేముంది తన రాజకీయ ప్రభావానికి ఎవరైనా హుజూర్ అనాల్సిందే అన్న విధంగా తయారైంది పరిస్థితి. గత మూడు నెలలుగా బల్లికురవ, కొప్పెరపాడు, ఎస్ఎల్ గుడిపాడు, అంబడిపూడి, కూకట్లపల్లి గ్రామ పంచాయతీల రికార్డు ఆమె ఆదీనంలోనే ఉంది. బల్లికురవ ఎంపీటీసీ పరిధిలోని చెన్నుపల్లి గ్రామ సర్పంచ్ ఏల్చూరి శివపార్వతి హరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారు. అలాంటి సర్పంచ్‌కి అభివృద్ధి నిధుల చెల్లింపుల విషయంలో తీవ్ర ఇబ్బందులు పాలు చేసింది. అంతే కాకుండా గ్రామానికి సంబంధించిన చెరువు విషయంలో సర్పంచ్ నిర్ణయాన్ని వ్యతిరేకించి మరొక వర్గానికి కొమ్ము కాసింది. మండల కేంద్రమైన బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు రెవెన్యూ సదస్సు ఏర్పాటు కోసం చేసిన బిల్లు చెల్లింపు కూడా పంచాయతీ నిధులతో చేయలేని పరిస్థితి ఏర్పడింది. అదేమంటే సర్పంచ్‌లపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయించడం ఆనవాయితీగా మారిపోయింది. కనీసం ఆ గ్రామ పంచాయతీకి సంబంధం లేని వ్యక్తులు కూడా ఆ గ్రామ పంచాయతీపై ప్రజా విజ్ఞప్తుల దినంలో ఫిర్యాదు చేస్తారు. గత వైసీపీ హయాంలో బల్లికురవ కూడలిలో తెలుగుదేశం వర్గీయులు ఏర్పాటు చేసుకుంటున్న దుకాణాలు నిలుపుదల చేశారు. రూములు ఏర్పాటు చేసుకునే వారు తెలుగుదేశం మద్దతు దారులు కావడమే కారణం. అంతే కాకుండా కూడలి మొత్తం కూల్చివేశారు. ఈ సమయంలోనూ ఆ అధికారి ఉన్నారు. పార్టీ మారింది పాలకులు మారారు. అదే విధంగా ఆ అధికారికి సిఫార్సు చేసిన ఒక మాజీ మంత్రి, ఒక మహాకూటమి మంత్రి అండదండలు ఆమెకు ఇప్పుడు ఉన్నాయి. కూటమి అధికారంలో చేపట్టిన అనంతరం బల్లికురవ కూడలిలో కూల్చివేతల స్థానం లోని ఎవరి స్థానంలో వాళ్ళ దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే విధంగా అప్పటి వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన టీడీపీ వర్గీయులు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. గత కూటమి ఎన్నికలలో వీరు లక్షలాది రూపాయలు పార్టీ అభివృద్ధి కోసం ఖర్చు చేశారు. అలాంటి కరుడుగట్టిన టీడీపీ వాదులపై కక్ష కట్టింది. ఈ అధికారి గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ ద్వారా పదేపదే ఇబ్బందులకు గురి చేసింది. పంచాయతీ కార్యదర్శిపై కూడా ఫిర్యాదులు చేయించేందుకు వెనుకాడలేదు. ఒక వైపు అధికారం, మరొకవైపు రాజకీయం చేస్తూ ఈ అధికారి ఉన్నతాధికారులకు సవాల్ విసురుతున్నారు. పార్టీ మారినా, ప్రభుత్వం మారినా ఇదేం కర్మ రా బాబు అనుకుంటూ, వైసీపీ హయాంలో అధికారిణి తిరిగి మరలా అక్కడే ఉంచేందుకు సిఫార్సు చేసిన మహాకూటమి మంత్రులను పార్టీ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారంటే ఈ అధికారి పనితీరు ఎలా ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగక ముందే ఉన్నతాధికారులు స్పందిస్తే అధికార పార్టీ భవితకు మేలు చేసిన వారు అవుతారనటంలో ఏ మాత్రం సందేహం లేదు.

## రోటరీ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ

**అద్దంకి , జనవరి 6 , ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో సోమవారం రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు సౌజన్యంతో అద్దంకిలోని ఏపి గిరిజన గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి లక్ష్యం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు,ఎజి షేక్ మహ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, జ్యోతి చంద్రమౌళి, తాళ్ళూరి బాబురావు, ప్రిన్సిపాల్ పురుషోత్తం, ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు. రోటరీ సంస్థ వారు గతంలో కూడ తమ పాఠశాలకు సహాయం చేశారని, ఇప్పుడు మోడల్ పేపర్ బుక్స్ ఇచ్చినందుకు ప్రిన్సిపాల్ పురుషోత్తం రోటరీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మన్నం త్రిమూర్తులకు ఎల్ఐసి ఎండిఆర్టి రివార్డ్

**అద్దంకి , జనవరి 6 , ప్రభాతవార్త**



అద్దంకి ఎల్ఐసి బ్రాంచినందు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మాధవ్ కృష్ణ ఆధ్వర్యంలో ఎండిఆర్టి ఇంటర్నేషనల్ రివార్డ్ ఎల్ఐసి ఎజెంట్ మన్నం త్రిమూర్తులకు రావడం జరిగిందని, 2024 సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 30లక్షలు ప్రీమియం చెల్లిస్తే ఈ రివార్డ్ వస్తుందని అందుకుగాను ఏజెంట్ త్రిమూర్తులు 31లక్షలు ప్రీమియం చెల్లించి నందున ఈ అవార్డు దక్కిందని అద్దంకి ఎల్ఐసి బ్రాంచ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఎస్బిఎం మాధవ కృష్ణ తోపాటు ఎస్టీ ఖాదర్ మస్తాన్, డివిజన్ ఆఫీసు ప్రొడెక్ట్ మేనేజర్ ఏ విద్యాసాగర్, డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం రఘురాం రెడ్డి, స్టాఫ్ డివిఎం సత్యనారాయణ, బ్రాంచి స్టాఫ్ వారంతా కలిసి త్రిమూర్తులను సన్మానించారు, ఏజెంట్ యూనియన్ వారు దాసరి వెంకట సుబ్బారావు, వి.నాగేశ్వరరావు, త్రిమూర్తులను సన్మానించారు. ఈ సందర్భంగా అద్దంకి ఎల్ఐసి బ్రాంచ్లో డివో హెల్పర్స్, అటెండర్స్, వాచ్మెన్ లకు మొత్తం 12మందికి ఒక్కొక్కరికి 1500రూపాయలు నిత్యవసర సరుకులు 18వేల రూపాయలు విలువ కలిగిన టోకెన్స్ త్రిమూర్తులు ఎస్బిఎం వి.మాధవకృష్ణ, ఎబిఎం ఎస్డి ఖాదర్ మస్తాన్ చేతులమీదగా వారికి ఉచితంగా అందజేశారు.

## రేపు రావినూతల గ్రామంలో క్రికెట్ పోటీలు

**కొరిశపాడు , జనవరి 6 , ప్రభాతవార్త**



మండలంలోని రావినూతల గ్రామంలో బుధవారం నుంచి శ్రీ భ్రమర 2025 అంతర్రాష్ట్రీయ క్రికెట్ పోటీలు ప్రారంభ మవుతాయని ఆర్ఎస్సిఏ అధ్యక్షులు కారుసాల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సభకు ప్రముఖ సినీ నటుడు మూవీ ఆర్టిస్ట్ ఆసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎర్ర రఘుబాబు అధ్యక్షత వహిస్తారన్నారు. ముఖ్య అతిథిగా బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొనగా జ్యోతి ప్రజ్వలన శ్రీ భ్రమర టౌన్ షిప్స్ చైర్మన్ గల్లా రామచంద్రరరావుచేస్తారన్నారు. అనంతరం క్రికెట్ పోటీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటన అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా కరణం చెంచు పున్నయ్య చౌదరి, బందా జవహర్ తదితరులు పాల్గొంటారన్నారు. మండల ప్రజలేకాక పరిసర గ్రామస్థులు ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎస్డబ్ల్యూ పిసి షెడ్లను పరిశీలించిన ఎంపీడిఓ స్వరూపరాణి

**జె.పంగులూరు , జనవరి 6 , ప్రభాతవార్త**



మండలంలోని పంగులూరు గ్రామ పంచాయతీలో గల ఎస్డబ్ల్యూ పిసి షెడ్లను ఎంపిడిఒ స్వరూపరాణి, విస్తరణాధికారి కె.సుమంత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజు గార్బేజ్ కలెక్షన్ చేస్తూ ఎస్డబ్ల్యూ పిసి షెడ్ల నందు తడి చెత్త మరియు పొడిచెత్తను వేరు చేస్తూ వాటి అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీకి సంకుచ్చేలా చూసి గ్రామ అభివృద్ధి తోడ్పడేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి బి.రాంబాబును, పంగులూరు పంచాయతీ వారికి, గ్రీన్ అంబాసిడర్స్లకు ఆదేశించారు.

## విద్యుత్శాఖ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ

- మూడు రోజుల పాటు నిర్వహించనున్న అధికారులు
- 7,8 తేదీలలో విజయవాడ ఎ 1 కన్వక్షన్లో
- 10న కర్నూల్ ఎపిఈఆర్సి కార్యాలయంలో
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా
- ఉదయం 10.30 గంటలకు సాయంత్రం 4 గంటల వరకు స్వీకరణ
- ప్రజాభిప్రాయంలో పాల్గొనే వారు అద్దంకి ఈఈ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలి
- ఈఈ నల్లూరి మస్తాన్రావు వెల్లడి

**అద్దంకి , జనవరి 6 , ప్రభాతవార్త**

ఎపి మధ్యప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ పంపిణీపై ఆసంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, ప్రతిపాధించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించనున్నట్లు అద్దంకి ట్రాన్స్కో ఈఈ నల్లూరి మస్తాన్రావు తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ జనవరి 7,8, 10తేదిలలో విడియో కన్ఫ్రెన్స్ ద్వారా నిర్వహించనున్నట్లు ఈఈ వివరించారు. జనవరి 7,8 తేదిలలో విజయవాడలోని బృందావన్ కాలనీలో గల, ఎ1కన్వక్షన్లో , జనవరి 10న కర్నూల్ ఎపి ఈఆర్సి కార్యాలయంలో నిర్వహించే విడియో కాన్ఫ్రెన్స్ ద్వారా ఎపి ఎలక్ట్రిక్సిటీ రెగ్యూల్టరీ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొనదలచిన అద్దంకి ప్రాంత విద్యుత్ వినియోగదారులు, అద్దంకి డివిజన్ కార్యాలయం నందు తమ పేర్లను, అవసరమైన వివరాలను ముందుగా నమోదు చేయుంచుకోవాలని ఈఈ తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ 7,8,10 తేదిలలో విడియో కన్ఫ్రెన్స్ నిర్వహించే సమయాలను కూడ ఆయన తెలిపారు. ఆయా తేదిలలో ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు తిరిగి మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఈ ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన విడియో కన్ఫ్రెన్స్ జరుగుతుందని, ఈఈ నల్లూరి మస్తాన్రావు తెలిపారు.

## బిసి నేత కాశయ్య వైసీపికి రాజీనామా

**మార్కాపురం రూరల్, జనవరి 6, ప్రభాతవార్త**



స్థానిక మార్కాపురం పట్టణ వైసిపి బిసిసెల్ మాజీ అధ్యక్షులు తుంబేటి వెంకట కాశయ్య తన వ్యక్తిగత కారణం వలన పార్టీ సభ్యత్వంనకు రాజీనామా చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకం ఉంచి నేటి వరకు స్థానిక అల్లూరి పోలేరమ్మ దేవస్థానం కమిటీలో ధర్మకర్తగా అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు ఇప్పటి వరకు తనకు సహకరించిన వైసిపి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. 9వ తేదీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరనున్నట్లు కాశయ్య ప్రకటించారు.

## ఓటర్ల తుది జాబితాను విడదల చేసిన కొరిశపాడు తహశీల్దార్

**కొరిశపాడు , జనవరి 6 , ప్రభాతవార్త**



మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 44 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను కొరిశపాడు తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి సోమవారం వెలువరించారు. మండలంలోని ఓటర్ల సంఖ్య పురుషులు 18073, స్త్రీలు 19351 మొత్తం ఓటర్ల సంఖ్య 37424 జాబితాలో నమోదయ్యారు. పురుషుల కంటె స్త్రీలు వెయ్యి ఓటర్లకు పైగా జాబితాలో వుండటం విశేషం. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి, డిటి మెహతాజ్ , రెవెన్యూ సిబ్బంది మురళి, శ్వేత చంద్రారెడ్డి, జయపాల్, సుబ్బారావులు పాల్గొన్నారు.

## మట్టుపల్లి గాలయ్య కుటుంబానికి రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**పెద్దదోర్నాల, జనవరి 6, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల అయినముక్కల గ్రామానికి చెందిన సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యుడు మట్టుపల్లి వెంకటేశ్వర్లు(వెంకీ) తండ్రి మట్టుపల్లి గాలయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. స్పందించిన పెద్దదోర్నాల సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి యూనియన్లో సభ్యునిగా ఉన్న వెంకటేశ్వర్లు కుటుంబం శోక సంద్రంలో మునిగారు. సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్య క్రియల నిమిత్తం మృతుని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. యూనియన్ సభ్యులు వెంకీ కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులను ఓదార్చారు. సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలితో పాటు యూనియన్ సభ్యులు వెంకటేశ్వర్లు, కాశి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని రాజ్య సువార్తను ప్రకటించాలి

- చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరక్టర్ డీపీ యేసయ్య

**పెద్దదోర్నాల, జనవరి 6, ప్రభాతవార్త**



మనుషులు కల్పించే పద్ధతులు దైవోపదేశములని కాకుండా దేవుని ఉపదేశములు బోధిస్తూ దేవుని రాజ్య సువార్తను ప్రకటించాలని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరక్టర్ డీపీ యేసయ్య అన్నారు. పెద్దదోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం రామచంద్రకోట గ్రామంలో సువార్తికుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకు యూనియన్ నాయకులు తంగిరాల యాకోబు అధ్యక్షత వహించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షుడు చేదురి లక్ష్మయ్య మాట్లాడుతూ దేవుని రాజ్య సువార్తను ప్రకటించడంతో పాటు సువార్తికుల సంక్షేమం కూడా ప్రధానమని, యూనియన్ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు బరిగెల దేవయ్య మాట్లాడుతూ సహోదరులు ఐక్యత కలిగి ఉండుట మేలని, దైవ కార్యాన్ని ఐక్యమత్యంతో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దర్శనం యోహాను, మాకం అబ్రహం, చేదురి పాల్, ఎలకపాటి ఇమ్మానియేలు, శాంతి వర్ధన్, గౌతమ్ చిన్న ఎల్లయ్య, సింగా ఆవులయ్య, సింగా వెంకటేశ్వర్లు, సింగా ఏసులు, మాన్ల వెంకటేశ్వర్లు(యోహాను), తంగిరాల సురేష్, పూర్ణకంటి యాకోబు, సాత్విక్, కిన్నెర దేవదానం, పూర్ణకంటి జాషువా, పులుగుజ్జు ప్రభుదాసు, పోలయ్య, బాలయేసు, పలువురు సువార్తికులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న మండల సర్వసభ్య సమావేశం

- ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి

**రాచర్ల, జనవరి 6 ప్రభాతవార్త**



ఈనెల 8వ తేదీ బుధవారం ఉదయం 10.30గంటలకు మండల ఎంపిడిఓ కార్యాలయ సమావేశపు హాలులో ఎంపిపి షేక్ ఖాశింబి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్లు, మండల కోఆప్షన్ సభ్యులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఏ ఒక్కరికి మినహాయింపు లేదని అన్నారు. అన్ని శాఖలపై చర్చ జరుగుతుందని ప్రత్యేక సమస్యలపై కూడా ఎంపిపి అనుమతితో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కారు పార్కింగ్ విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

- 8 మందికి తీవ్రగాయాలు

**బేస్తవారిపేట, జనవరి 6 ప్రభాతవార్త**



కారు పార్కింగ్ విషయంలో పాతగొడవల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 8మందికి తీవ్రగాయాలైన సంఘటన బేస్తవారిపేట గ్రామం జగనాయకుల వీధిలో సోమవారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు గతంలో జరిగిన ఒక చిన్న గొడవను మనస్సులో ఉంచుకొని తాజాగా కారు పార్కింగ్ విషయం కారణంగా ఇరువర్గాలకు చెందిన వ్యక్తులు కత్తులు, బీరు సీసాలతో దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ద్వారా కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జరిగిన సంఘటనపై ఎస్సై రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక ర్యాలీ చేపట్టిన మాలమహానాడు అధ్యక్షులు మంచా సాయి

**బేస్తవారిపేట, జనవరి 6 ,ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రమైన ఒంగోలులో సోమవారం జిల్లా మాలమహానాడు అధ్యక్షులు మంచా సాయి ఆధ్వర్యంలో బహిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అనంతరం అంబేద్కర్ భవనంలో ఏకసభ్య ఎస్సీ కమీషనర్ రాజీవ్ మిశ్రాకు ఆయన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా కులగణనలో ఉన్నటువంటి కొంతమంది మాల వర్గానికి చెందిన వారిని మాదిగ వర్గంగా మార్చారని కొంత మాల సోదరుల యొక్క పేర్లు కులగణనలో లేవని ఎస్సీ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే వీటిని మార్పులు చేకూర్చాలని ఆయన తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో హెల్పర్కు గాయాలు

**గిద్దలూరు, జనవరి 6 ,ప్రభాతవార్త**



విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో హెల్పర్ గాయాలైన సంఘటన మండలంలోని కొమ్మునూరు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు మండలంలోని కొమ్మునూరు గ్రామంలో గ్రామ సచివాలయ జెఎల్ఎం తరపున అంబవరం గ్రామానికి చెందిన యువకుడు దేవరాజ్ విద్యుత్ స్తంభాలపై కరెంట్ బల్బులు మారుస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతో షాక్కు గురయ్యాడు. ఈ ఘటనలో దేవరాజ్కు తీవ్రగాయాలు కాగా వెంటనే గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమచికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## ఎస్సీ వర్గీకరణ అవసరమే

- ఎంఆర్పిఎస్ నాయకులు ఆరోగ్యం

**రాచర్ల, జనవరి 6, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణ అవసరమేనని మండల ఎంఆర్పిఎస్ నాయకుడు సోమవరపు ఆరోగ్యం అన్నారు. ఈ మేరకు సోమవారం ఒంగోలులో వర్గీకరణకు సంబంధించి ఏర్పాటుచేసిన ఏకసభ్య కమీషన్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాకు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగలకు న్యాయం జరుగుతుందని కమీషన్ మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి వర్గీకరణకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని జరుగుతున్న అన్యాయాన్ని పరిగణలోనికి తీసుకొని వారికి న్యాయం జరిగే విధంగా కమీషన్ చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ సభ్యులు చిట్టెం భాస్కర్, చిట్టెం సుబ్బయ్య, చిట్టెం ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు చేసిన పంట పొలాలను తనిఖీ చేసిన అగ్రికల్చర్ ఆఫీసర్ జవహర్లాల్ నాయక్

**పెద్దదోర్నాల, జనవరి 6, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండలంలోని హసనాబాద్ గ్రామంలో రబీ 2024 కాలంలో ఈ పంట నమోదు చేసిన పంట పొలాలను మండల వ్యవసాయాధికారి డి.జవహర్లాల్ సోమవారం తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో గ్రామ వ్యవసాయ సహాయకులకు పలు సూచనలు చేశారు. పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేయాలని, రైతు ఈకేవైసీ తప్పనిసరిగా చేపించాలని, పంటల భీమా పథకం గురించి రైతులకు విధిగా తెలియజేయాలని, ఎన్పీఎస్ఎస్ యాప్ ప్రతి రైతుకు ఇన్స్టాల్ చేపించి యాప్ మీద రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్య కుమార్, వీఏఏలు శివానాయక్, పార్వతి పాల్గొన్నారు.

## గిద్దలూరులో లింక్రోడ్డు మూసివేత

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న నల్లబండ,రాచర్ల రోడ్డు ప్రజలు

**గిద్దలూరు రూరల్, జనవరి 6, ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలో గత సంవత్సరం క్రితం ఏర్పాటు చేసిన పాములపల్లి గేటువద్ద నుండి రాచర్ల గేటు వరకు లింకు రోడ్డును రైల్వే అధికారులు మూసివేయడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాలలోకి వెళితే గిద్దలూరు పట్టణంలో గత సంవత్సరం క్రితం డబుల్ ట్రాక్ పనుల నిమిత్తం రైల్వే అధికారులు నల్లబండ బజార్ నుండి రాచర్ల రోడుకు కొండను త్రవ్వి లింక్ రోడ్డును నిర్మించారు. అప్పటి నుండి ఆ రోడ్డుద్వారా నల్లబండ బజార్, రాచర్ల రోడ్డు ప్రాంతాల్లో నివాస ముంటున్న ప్రజలు రైల్వే గేటుతో ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా రాకపోకలు కొనసాగిస్తున్నారు. రాచర్ల రోడ్డులో ఉండే ప్రజలు పాములపల్లె రోడ్డు నుండి కొండపేట రోడ్డు మీదుగా వెల్లుపల్లెకు, నంద్యాల రోడ్డు వరకు సైతం రైల్వే గేటుతో సంబంధం లేకుండా వెళ్ళడానికి సౌకర్యంగా ఉందని ప్రజలు తెలుపుతున్నారు. రోడ్డు ఏర్పాటు చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్య సైతం కొంతమేరా తగ్గిందని పట్టణ ప్రజలు అంటున్నారు. అయితే ఇంతలోపే తిరిగి రైల్వే అధికారులు ఆ రోడ్డును మూసివేయడంతో ప్రజలు రైల్వేగేటు దాటుకుని తమ రాకపోకలను కొనసాగిస్తూ ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రైల్వే అధికారులు మూసివేసిన రహదారిని తిరిగి ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## రవాణా రంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

**గిద్దలూరు రూరల్, జనవరి 6, ప్రభాతవార్త**



రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని స్కూల్ బస్ డ్రైవర్ అండ్ క్లీనర్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి పిచ్చిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో గిద్దలూరు ఏరియా ప్రైవేటు స్కూల్ బస్ డ్రైవర్ అండ్ క్లీనర్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి పిచ్చిరెడ్డి మాట్లాడుతూ వివిధ ప్రైవేటు విద్యాసంస్థలలో వేలమంది కార్మికులు బస్ డ్రైవర్లుగా, క్లీనర్లుగా, స్వీపర్లుగా, వాచ్మెన్లుగా, అటెండర్లుగా పని చేస్తున్నారని వీరందరికీ ప్రభుత్వం సంక్షేమబోర్డును ఏర్పాటు చేసి కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదభీమా తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రవాణారంగంపై వేలమంది కార్మికులు జీవిస్తున్నారని వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం రవాణారంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు, భీమా పెన్షన్ ఈఎస్ఐ లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు నాగభూషణం, అబ్దుల్ రహీమ్, సిహెచ్ బాబు, సిహెచ్ ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సంకల్ప వేదిక నూతన కార్యనిర్వాహక రాష్ట్ర కమిటీలు ఎన్నిక

**కంభం రూరల్, జనవరి 6, ప్రభాతవార్త**



గుంటూరు నియోజకవర్గంలోని జిల్లాపరిషత్ కార్యాలయంలో ప్రజా సంకల్ప వేదిక అధ్యక్షుడు రంగసాయిరెడ్డి అధ్యక్షతన నూతన కార్య నిర్వాహక రాష్ట్రకమిటీలను సోమవారం ఎన్ను కున్నారు. వివిధ శాఖల రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ అయిన అవినీతి నిరోధకశాఖ వైస్ ప్రెసిడెంట్గా వడ్డెంగుంట్ల కోటేశ్వరరావును, అధ్యక్షునిగా వడ్డె శివారెడ్డి, రాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షులుగా ఖాజా మహమ్మద్దీన్, లక్కల కేశవరావు, ఉపాధ్యక్షులుగా వడ్డెంగుంట్ల కోటేశ్వరరావు, సూరిబాబు, జనరల్ సెక్రటరీగా రామకృష్ణ, నాగేశ్వరరావు, ఎడిషన్ సెక్రటరీలుగా రావట్, ప్రకాశం, జాయింట్ సెక్రటరీలుగా ఉడ్డి తలుపులు, సుబ్బరావు, స్టేట్ అడ్వైజర్లుగా కృష్ణమూర్తిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో ప్రజా సంకల్ప వేదిక అధ్యక్షులు రంగసాయిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.

### ఏ వన్ గ్లోబ్ ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు


**మార్కాపురం, జనవరి 6, ప్రభాతవార్త**



ఏ వన్ గ్లోబ్ ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ షంషీర్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమైన మన దేశంలో అన్ని కులాలను మతాలను గౌరవించడంతో పాటు అన్ని వర్గాల సంప్రదాయ పండుగలను జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తమ కళాశాలలో ప్రతి సంవత్సరం సంక్రాంతి దసరా క్రిస్మస్రంజాన్ ఇతర పర్వదినాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.

### నూతన ఆర్టీసీ డీఎం శంకర్రావుకు శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ కార్యాలయ సిబ్బంది

**కొనకనమిట్ల, జనవరి 6, ప్రభాతవార్త**



నూతనంగా బాధ్యతలు చేపట్టిన పొదిలి ఆర్టీసీ డీఎం శంకరరావును సోమవారం ఆర్టీసీ కార్యాలయ సిబ్బంది కలిసి పూలమాల వేసి శాలువాలు కప్పి సత్కరించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఏఎంటీ ధనలక్ష్మి, ఏడీసీ ముల్లా షరీఫ్, సాంబయ్య, ఎంకే భాష, శేషయ్య, ఏడీసీ ఆచారి తదితర కార్యాలయ సిబ్బంది ఉన్నారు.


## అనర్హత పింఛన్ల ఏరివేతపై అధికారుల ఫోకస్

**కొండపి, జనవరి 6, ప్రభాతవార్త**

కొండపి మండలంలో అనర్హత పెన్షన్ల ఏరివేతలో భాగంగా కొండపిలో సోమవారం పెన్షన్దారుల గృహాలను అధికారులు పరిశీలించారు. లబ్ధిదారులు ఇంటికి నేరుగా వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితి గమనించి అర్హులో కాదో నిర్ధారిస్తున్నారు. రూ.6వేల పైబడి పింఛన్ పొందుతున్న వారిలో నకిలీ సర్టిఫికేట్లను ప్రభుత్వం గుర్తించడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా దర్శి సిహెచ్సి వైద్యులు డాక్టర్ కె.ఆంజనేయులు మాట్లాడుతూ కొండపి మండలంలో రూ.15వేలు తీసుకుంటున్న 74 మంది ఉన్నారని వారిలో సోమవారం 21మంది పింఛన్దారులను వెరిఫికేషన్ చేసినట్లు తెలిపారు.వీరిలో వికలాంగులు ఎంత శాతం కలిగి ఉన్నారు అనే ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి రామాంజనేయులు,ఒంగోలు రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెషనల్ జనరల్ జి హలీల్, పెట్లూరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ అనూష, డిజిటల్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఈ నెల 9న టీడీపిలో చేరుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక

**మార్కాపురం, జనవరి 6, ప్రభావార్త**



వైసీపీ పార్టీకి ఇటీవల రాజీనామ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి తన అనుచరులతో కలిసి ఈనెల 9వ తేదీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సన్నిహితులతో పాటు మున్సిపల్ మాజీ ఇన్ఛార్జి చైర్మన్ ఎస్కే షేక్షావలి కూడా పార్టీలో చేరనున్నారని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన, మాతృ సంస్థ అయిన టీడీపీలోకి చేరడం ఆనందంగా ఉందన్నారు. ఎంతో అనుభవజ్ఞుడైన చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజల అదృష్టమని అలాగే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం పురోభివృద్ధి సాధిస్తుందని ఆశిస్తున్నానని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి అన్నారు.

## విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండాలి

### – హెచ్ఎం విజయభాస్కర్ రెడ్డి



**రాచర్ల, జనవరి 6, ప్రభాతవార్త**

విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండాలని జెపిచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తుముల విజయభాస్కర్ రెడ్డి అన్నారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. భోజనం రుచికరంగా ఉండాలని నాణ్యతతో కూడిన భోజనం మెనూ ప్రకారం అందించాలని కుకింగ్ సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు అందించే భోజనంలో ఎలాంటి తేడాలు లేకుండా ఖచ్చితంగా నిబంధనల ప్రకారం అందించాలన్నారు. ప్రస్తుతం అందించే భోజనం రుచికరంగా ఉందని ఇదే విధంగా ప్రతిరోజు అందించాలని అన్నారు. ముందుగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల విద్యాభివృద్ధికి చేపట్టవలసిన అంశాలపై చర్చించి అందుకు అవసరమైన తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ మహబూబ్ బాష, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంకల్ప వేదిక రాష్ట్ర కమిటీలో మార్కాపురానికి ప్రత్యేక స్థానం





**మార్కాపురం, జనవరి 6, ప్రభాతవార్త**

ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ 2025 రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం గుంటూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించినట్లు సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షుడు మదిరే రంగసాయిరెడ్డి తెలిపారు. వివిధ విభాగాలలో రాష్ట్ర నూతన కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పశ్చిమ ప్రకాశ ప్రాంతం మార్కాపురానికి ప్రత్యేక స్థానం కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రజా చైతన్య విభాగం, ప్రజా సమస్యల పరిష్కార విభాగం, మానవ హక్కుల పరిరక్షణ విభాగం, అవినీతి నిరోధక విభాగం, ఆర్టీఐ విభాగం, మహిళ అండ్ శిశు సాధికారిత విభాగం, న్యాయ విభాగం, మీడియా విభాగంల నుంచి రాష్ట్ర కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని వివరించారు. రాష్ట్ర కమిటీ ఆర్టీఐ విభాగం నుంచి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మార్కాపురం పట్టణానికి చెందిన షేక్ మునీర్ భాషా, రాష్ట్ర మీడియా విభాగం సంయుక్త కార్యదర్శిగా కొల్లూరి వెంకటేశ్వర్లు, ఆర్టీఐ విభాగం రాష్ట్ర అడ్వైజర్‌గా తిప్పెనబోయిన మల్లిఖార్జునరావులను నియమిస్తూ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రజా సంకల్ప వేదిక ఆర్గనైజేషన్ 20, 21న రిజిస్ట్రేషన్ కాబడి అయోగ్‌లో నమోదు కాబడిందని వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ మదిరే రంగ సాయిరెడ్డి తెలిపారు.

## రాములు మృతికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఆదిమూలపు





**జరుగుమల్లి, జనవరి 6, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పీరాపురం గ్రామానికి చెందిన బండి రాములు మృతి చెందిన విషయం తెలిసి రాములు మృతదేహాన్ని మాజీ మంత్రి, రాష్ట్ర పీఏసీ సభ్యులు, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం ఉదయం పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు లాంటి సీనియర్ నాయకులు పార్టీకి చాలా అవసరమని, అలాంటి వ్యక్తి లేకపోవడం పార్టీకి తీరని లోటని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని వారిని ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో వైఎస్సార్ పార్టీ మండల కన్వీనర్ బత్తిన మదన మనోహరరావు, సీనియర్ నాయకులు పిన్నిక శ్రీనివాస్ చౌదరి, దుంపా అనిల్ కుమార్‌రెడ్డి, జరుగుమల్లి సర్పంచ్ కసుకుర్తి పున్నారావు, కోమలేష్, గంగాధర్, గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు మానసికంగా, శారీరకంగా పరిపూర్ణ మహిళగా ఎదగాలి



**జరుగుమల్లి, జనవరి 6, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయం నందు కిశోర వికాశం కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి మాట్లాడుతూ కిశోర బాలికలు మానసికంగా శారీరకంగా పరిపూర్ణ మహిళగా ఎదిగితేనే అన్ని రకాలుగా ఆరోగ్యకరమైన భావితరాన్ని, సమాజాన్ని అందివ్వగలుగుతారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుకుతూ విలువలను పెంపొందించేలా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. టీనేజ్ బాలికలపై వారి చుట్టూ ఉన్న వారి ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. డ్రాపౌట్స్ ఎంపిక చేయటం, బాల్య వివాహాలను నియంత్రించాలన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 శ్రీనివాసరావు మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి వచ్చిన సంవత్సరం మధ్య ఉన్న బాలుడు బాలికలు పూర్తి స్థాయిలో విద్యను అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అబ్బాయిలు 20 సంవత్సరాలు, అమ్మాయిలు 18 సంవత్సరాల వరకు వివాహం చేసుకోకుండా భవిష్యత్తు కార్యచరణ పై దృష్టి పెట్టాలన్నారు. మహిళలపై చిన్న పిల్లలపై వేధింపులు బాల్య వివాహాలు మహిళలపై అఘాయిత్యాలు నేరాలను అరికట్టే దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు, నేరాలు అఘాయిత్యాలు సంబంధిత కేసుల నమోదు శాతాన్ని జీవరో స్థాయికి తీసుకువచ్చేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవి రమణమూర్తి, ఎంఈఓ-2 డి.శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ ఏడుకొండలు, ఐసీడీఎస్ జరుగుమల్లి సెక్టార్ సూపర్‌వైజర్ పి.భారతి, ఐసీడీఎస్ కామేపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ ఎల్.విజయ, ప్రభుత్వ వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా

### – ఆరుగురికి స్వల్పగాయాలు – ఒక్కరికి తీవ్రగాయాలు



**యర్రగొండపాలెం,జనవరి 7,ప్రభాతవార్త**

యర్రగొండపాలెం నుండి పుల్లలచెరువు రోడ్డులో గల పెట్రోల్ బంకుకు సమీపంలో సోమవారం ఆటో బోల్తాపడిన సంఘటనలో 7మందికి గాయాలయ్యాయి.పొగాకు కొట్టేందుకు యర్రగొండపాలెం నుండి పుల్లలచెరువు మండలంలోని చెన్నంపల్లికి ఆటోలో కూలీలను తీసుకుని వెలుతున్న సమయంలో మలుపు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తాపడింది.ఈ సంఘటనలో పి.కోటేశ్వరి,ఉ.శ్రీలక్ష్మి, టి.నాగమ్మ, సిహెచ్ భూలక్ష్మి,బి.అంజమ్మ,జి.మల్లేశ్వరి,ఎస్.పార్వతమ్మ,లకు గాయాలయ్యాయి వీరు యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.వారిలో పార్వతమ్మకు తీవ్ర గాయాలయ్యాయి కావలంతో నరసరావుపేట కు తరలించారు.ఈ కేసును నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేటి నుండి మండలంలో హెల్త్ పెన్షన్ల తనిఖీ



**సంతనూతలపాడు, జనవరి 6, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలంలో ఈనెల 7వ తేదీన మంగళవారం నాడు ముగ్గురు డాక్టర్ల బృందం హెల్త్ పెన్షన్లను తనిఖీ చేయనున్నట్లు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు సోమవారం తెలిపారు. పూర్తిగా మంచం మీద ఉన్న వారు, పక్షవాతం మానసిక వికలాంగులు తదితర వారిని ఆయా డాక్టర్ల బృందం పరిశీలించినున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సదరన్ సర్టిఫికేట్స్ కూడా ఆ బృందం పరిశీలించినట్లు ఆయన తెలిపారు. మండలంలో 53 మంది హెల్త్ పెన్షన్లు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఆయా లబ్దిదారులు వారి ఇళ్ల వద్ద ఉండి డాక్టర్ల బృందానికి సహకరించాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు.

## మార్టూరులో నేత్ర వైద్య శిబిరం



**మార్టూరు, జనవరి 6, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మార్టూరు వారి ఆధ్వర్యంలో మార్టూరు పెన్షనర్స్ భవనం నందు డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి నరసరావుపేట వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో మార్టూరు గ్రామం, పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు. వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘ నాయకులు కమాలుద్దీన్, చిట్టిబాబు, లక్ష్మయ్య, కోటేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్లతో పిచికారి సులభతరం





**దొనకొండ,జనవరి 6,ప్రభాతవార్త**

వ్యవసాయంలో డ్రోన్లతో పురుగుమందులు,నీటిలో కరిగే ఎరువులను పిచికారి చాలా సులభమని వ్యవసాయ అధికారి ఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం ఎర్రబాలెం గ్రామంలో తానోస్ కంపెనీ కోరమాండల్ కంపెనీ ఒప్పందం చేసుకొని మన గ్రోమోర్ షాప్ ద్వారా రైతుల పొలాల్లో నామ మాత్రపు ఫీజ్‌తో పిచికారి చేస్తున్నారని తెలిపారు. ఎకరానికి రూ.400లతో పిచికారి చేస్తున్నారని 4,5 నిమిషాల సమయంలోలోనే పూర్తవుతుందని తెలిపారు. 10 లీటర్ల నీళ్లతో ఒక ఎకరానికి పిచికారి చేయొచ్చు అన్నారు. నీళ్లు సమయం చాలా వరకు ఆదా అవుతాయని తెలిపారు. కావల్సిన రైతులు మన గ్రోమోర్ మేనేజర్‌ని సంప్రదించాలని కోరారు. రైతు సేవా కేంద్ర సిబ్బంది రవితేజ,కమల పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్‌కు కేరాఫ్ అడ్రస్‌గా కుప్పం

- పైలట్ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం
- పీఎం సూర్యఘర్‌తో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం
- త్వరలోనే కొండపి నియోజకవర్గంలో మరో సోలార్ గ్రామం
- పేదలకు లబ్ది జరిగే సూర్యఘర్ పథకాన్ని వెనక్కి పంపిన జగన్ సర్కార్
- విద్యుత్ ఛార్జీలు తగ్గించే అవకాశం ఉన్నా.. ప్రజల రక్తం తాగిన వైసీపీ



**బల్లికురవ, జనవరి 6, ప్రభాతవార్త**

పీఎం సూర్యఘర్ పథకానికి కుప్పం నియోజకవర్గం కేరాఫ్ అడ్రస్‌గా నిలువనుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో సీఎం పూర్తి స్థాయి సోలరైజేషన్‌కు శంకుస్థాపన చేశారు. దీనిపై ట్విట్టర్ వేదికగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. కుప్పంలో 53,314 వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లు త్వరలోనే సౌర విద్యుత్‌తో అనుసంధానం కానున్నాయన్నారు. సుమారు 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఒక నియోజకవర్గంలో భారీ ఎత్తున గృహ విద్యుత్ కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడం ఇదే తొలిసారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. సీఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పం ను పైలట్ ప్రాజెక్టు ఎంచుకుని ప్రారంభించామన్నారు. పీఎం సూర్యఘర్ ద్వారా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించుకోవచ్చని చెప్పుకొచ్చారు. పీఎం కుసుమ్ ద్వారా వ్యవసాయ పంపెసెట్లకు సోలార్ విద్యుత్‌ను అనుసంధానం చేయవచ్చన్నారు. అధికంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను డిస్కంలకు అమ్ముకునే సౌలభ్యం కూడా కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఇంటిని ఓ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చే దిశగా సీఎం చంద్రబాబు ముందడుగు వేస్తున్నారని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టుకు కేంద్రం 60శాతం, ఏపీ ప్రభుత్వం 40 శాతం ఖర్చు చేస్తోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పీఎం సూర్యఘర్‌ను వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. పీఎం సూర్యఘర్‌లో తాము చేరడం లేదంటూ జగన్ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు. ఒక వైపు విద్యుత్ ఛార్జీలు పెంచుతూ , ప్రజల రక్తం తాగారని విమర్శించారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి జగన్ పాలన ఒక గొడ్డలి పెట్టు అని వ్యాఖ్యలు చేశారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి చంద్రబాబునాయుడు పరిపాలన స్వర్ణయుగం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ కుటుంబాలు విద్యుత్ బిల్లుల భారాన్ని పీఎం సూర్యఘర్ పథకం వినియోగించుకోవడం ద్వారా తగ్గించుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. ముందుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ప్రాతినిద్యం వహిస్తున్న కొండపి ఎస్సీ నియోజకవర్గంలోని తూర్పు నాయుడు పాళాన్ని సోలార్ గ్రామంగా ఎంపిక చేసి అభివృద్ధి చేయబోతున్నామని వెల్లడించారు. అదే విధంగా ప్రకాశం జిల్లాలోని మరో రిజర్వు నియోజకవర్గం అయిన యర్రగొండపాలెం నుంచి శ్రీశైలం వెళ్లే దారిలో ఉన్న ఎస్టీ గ్రామాలకు, తండాలకు రిజర్వు జోన్ వంటి ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సౌర విద్యుత్‌ను పరిచయం చేస్తామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఎస్సీ, ఎస్టీ ఇళ్లకు రాబోయే ఐదేళ్లలో పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ యూనిట్లను అమర్చుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో ప్రజలపై పడిన విద్యుత్ భారాన్ని తగ్గించడంతో పాటు పునరుత్పాదక విద్యుత్ పథకాల ద్వారా అన్ని వార్గల వినియోగదారులకు అదనపు రాబడే లక్ష్యంగా ముందుగా వెళ్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

## కారు ఢీకొని మహిళ దుర్మరణం





**కొనకనమిట్ల, జనవరి 6, ప్రభాతవార్త**

మండలంలోని ఎదురాళ్ళపాడు బీసీ కాలనీ సమీపంలో 565 జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగం గంగమ్మ(43) అనే మహిళలతీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందింది. హైదరాబాద్ నుంచి కనిగిరి వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి పొలం నుంచి ఇంటికి వస్తున్న నాగం గంగమ్మను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త చిన్న కొండయ్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు కలిగి ఉన్నారు. గంగమ్మను ఢీకొన్న కారు రోడ్డు నుంచి కొంత దూరం పొలంలోకి దూసుకెళ్లింది. కారులో ఉన్న వారు పెద్ద ప్రమాదం నుంచి బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు. మృతురాలు బంధువులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న ఇన్‌ఛార్జీ ఎస్సై బ్రహ్మనాయుడు, ఏఎస్సై ముల్లా అహ్మద్, సిబ్బందితో వెళ్లి మృతురాలి బంధువులకు, నాయకులకు నచ్చజెప్పి సద్దుమనిగించారు. రాకపోకలకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేశారు. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంగమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పొందిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## రాయవరం చెరువులో ఆక్రమణలు తొలగింపు



**మార్కాపురం రూరల్, జనవరి 6, ప్రభాతవార్త**

మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ ఆదేశాలతో తహశిల్దార్ చిరంజీవి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని రాయవరం చెరువులోని ఆక్రమణలు తొలగించడం జరిగింది. గత కొన్నేళ్ళుగా చెరువులో ఇటుక బట్టీలు నిర్వహిస్తూ కొందరు వ్యక్తులు యధేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. కొందరు స్థానిక గ్రామ ప్రజలు ఆక్రమణపై ఇటీవల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయటం జరిగింది. స్పందించినరెవెన్యూ అధికారులుసంబంధిత ఇటుక బట్టీ వ్యాపారులకు ఆక్రమణలు తొలగించాలంటూ నోటీసులు అందజేశారు. అయినా తొలగించకపోవడంతో నేరుగా రంగంలోకి దిగిన సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహశిల్దార్ చిరంజీవి జేసిబిల సహాయంతో తొలగిస్తున్న సందర్భంలో మరో మూడు రోజులు గడువును మహిళలు కోరారు.

## ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకుందాం.. అప్రమత్తత కలిగి ఉందాం..

### – రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఏరువ వెంకటరామిరెడ్డి



**మార్కాపురం రూరల్, జనవరి 6, ప్రభాతవార్త**

ప్రతిఒక్కరు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి అప్రమత్తతో ఉండాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఏరువ వెంకటరామిరెడ్డి సూచించారు. అజల్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో అజల్స్ సంజీవని ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఉదయం 9గంటలకు పెద్దారవీడు మండలం ఏనుగులు దిన్నెపాడులోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నందువిద్యార్థులకు అవగాహన కార్యక్రమం, ఎస్ఏ రైటింగ్, క్విజ్ ప్రోగ్రాం, ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ మరియు రీడింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాలను సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముందుగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఏరువ వెంకటరామిరెడ్డి ఎయిడ్స్ యొక్క పూర్తి సమాచారాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు ఎస్ఏ రైటింగ్, క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులకు రీడింగ్ మెటీరియల్స్ కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆదిమూలపు కొండలరావు, గజ్జలకొండ మరికొందరు దాతలు ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజల్స్ సిబ్బందితోపాటు హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామనామ సంకీర్తనలతో అలరించిన భజన కార్యక్రమం



**చిన్నగంజాం, జనవరి 6, ప్రభాతవార్త**

మండలంలోని చిన్నగంజాం గ్రామంలో వేంచేసిన శ్రీ సీతసమేతా రామలక్ష్మణ రామాలయం నందు పునర్ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా పెద్దగంజాం గ్రామ భజన మండలి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో రామనామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక కోలాహాలం నెలకొంది. ఆలయ పునర్ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా 41 రోజుల పాటు నిర్వహించనున్న భజన కార్యక్రమంలో ఉభయదాతలు మేడం మణికుమార్, లక్ష్మీ, భబిత దంపతులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మహిళలు కోలాటంతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బైండ్ల సామాజిక వర్గాల సమస్యలను పరిష్కరించాలి

### – ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతి



**సంతమాగులూరు, జనవరి 6, ప్రభాతవార్త**

కుల ధృవీకరణ పత్రాల కోసం రెవెన్యూ ఆఫీసుల చుట్టూ కాళ్ల అరిగేలా తిరుగుతూ బైండ్ల సామాజిక వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికి సంబంధిత తహశీల్దార్లు ధృవీకరణ పత్రాలను మంజూరు చేయడం లేదని ఏపీబైండ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మందపాటి పాపారావు ఏకసభ్య కమీషన్ దృష్టికి తీసుకువచ్చారు. సోమవారం బైండ్ల సంఘం నేతలతో కలిసి ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన ఏకసైభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్‌మిశ్రాకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఛైర్మన్, వినతిపత్రాన్ని పరిశీలించి బైండ్ల సామాజిక వర్గానికి చెందిన కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయించేలా మండల తహశీల్దార్లకు వెంటనే సూచన చేయాలని అక్కడే ఉన్న కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఆదేశించారని పాపారావు ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విన్నపాన్ని అమలు చేసేందుకు వెనువెంటనే చర్యలకు ఆదేశించిన కమీషన్ ఛైర్మన్ మిశ్రాకు బైండ్ల సంఘం, ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి కొర్లపాటి సురేష్, ఉపాధ్యక్షుడు ఎస్సీ బాల స్వామి, గౌరవ సలహాదారుడు జానపాటి లక్ష్మీ నారాయణ, జాయింట్ సెక్రటరీ ఎనబెర కేశవులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి



**మార్టూరు, జనవరి 6, ప్రభాతవార్త**

పర్చూరులో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో దాసరి వెంకటేశ్వర్లు కుమార్తెలు నాగమణి, మాధవీలత మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. చికిత్స పొందుతున్న వెంకటేశ్వర సతీమణి లక్ష్మీరాజ్యం త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే ఏలూరి చెప్పారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అగ్నిప్రమాద బాధితులకు టీడీపీ నాయకులు, పర్చూరు ఎమ్మార్వో బ్రహ్మయ్య, టీడీ సుధారాణిలు ఎమ్మెల్యే ఏలూరి తరుపున రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించారు.

## మండలంలో పెన్షన్లపై తనిఖీలు ప్రారంభించిన అధికారులు



**రాచర్ల, జనవరి 6 ,ప్రభాతవార్త**

మండలంలో పెరాలసిస్ పెన్షన్‌లపై సంబంధిత అధికారులు సోమవారం మండలంలో తనిఖీలు చేపట్టారు. పెరాలసిస్, వికలాంగ, వితంతు పెన్షన్లలో అధిక శాతం బోగస్ పింఛన్లు ఉన్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్ళడంతో స్పందించిన ప్రభుత్వం ఆ పెన్షన్లపై విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం ఆదేశాలతో అధికారులు పెరాలసిస్ పెన్షన్లపై ముందుగా విచారణ చేపట్టారు. మండలంలో దాదాపు 22మంది పెరాలసిస్ రోగులు పెన్షన్లు పొందుతున్నారని వీరు నిజంగా పెరాలసిస్‌తో మంచానికే పరిమితమై పొందుతున్నారా లేక దొంగ సర్టిఫికేట్లతో పొందుతున్నారా అనే విషయాలపై వారు విచారణ జరిపారు. పెన్షన్ పొందుతున్న 22మంది పెన్షన్ దారుల వివరాలు సేకరించి ఆ సమాచారాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డాక్టర్ టి విద్యా సంజీవ్ (సిఏఎస్ స్పెషలిస్ట్ దోర్నాల), డాక్టర్ ఎస్ గిరిధర్ (సిఏఎస్ జనరల్ మెడిసిన్ సత్తెనపల్లి), అనుములవీడు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కె కమలాదేవీ, మార్కాపురం పట్టణానికి చెందిన డిజిటల్ అసిస్టెంట్ ఎం అశోక్, రాచర్ల మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి ఇన్చార్జి ఈఓఆర్‌డి వి అనీల్ కుమార్, గుడిమెట్ట ఇన్చార్జి పంచాయితీ కార్యదర్శి జి సరస్వతీ దేవీ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ విష్ణు ప్రియారెడ్డి, చోళవీడు వెల్ఫేర్ అసిస్టెంట్ ఏ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అధికారుల తనిఖీ సమాచారంతో మంచాలు, కుర్చీలకు పరిమితమైన పెన్షనర్లు :**

ఇదిలా ఉండగా పెన్షన్లపై అధికారులు విచారణకు వస్తున్నారని తెలియడంతో సంబంధిత లబ్దిదారులు వివిధ రకాల వింతలకు స్వీకారం చుట్టారు. నిన్నటి వరకు అందంగా ఆర్భాటంగా బజార్లలో తిరుగుతూ బండ్లమీద విహరించిన లబ్దిదారులు సోమవారం అధికారులు వచ్చే సమయానికి మంచాల్లో, కుర్చీల్లో లేవలేని స్థితిలో పడిపోయారు. పెరాలసిస్ పెన్షన్లు పొందుతున్న ఏ ఇద్దరో, ముగ్గురో తప్పా మిగిలిన వారంతా దొంగ సర్టిఫికేట్లతో పెన్షన్లు పొందుతున్న వారే ఇది జరగమెరిగిన సత్యం. అయితే విచారణకు వచ్చే అధికారులు తమ పెన్షన్లకు ఎక్కడ ఎసరు పెడతారో అనే ఆందోళనతో అంతవరకు బాగా తిరుగుతున్న వారు అనుకోకుండా మంచాల్లో పడిపోయారు. ఈ వింత గ్రామాల్లోని ప్రజలకు ఎంతో వింత కలిగించింది. అన్ని అవయవాలు సక్రమంగా ఉండి అన్ని పనులు చేసుకుంటూ ఆనందంగా గడుపుతున్న వారు కేవలం ఆ పెన్షన్ పొందేందుకు ఎన్ని అష్టకష్టాలు పడుతున్నారో అని ప్రజలు గుసగుసలాడుకోవడం ఆసక్తిగా మారింది. అధికారులు విచారణ చేపట్టారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. తదుపరి చర్యలు ఎలా ఉంటాయో వేచి చూద్దాం !

## గ్రామసభలో పనుల వివరాలు తెలుపుతున్న సామాజిక తనిఖీ బృందం

**కొండపి, జనవరి 6, ప్రభాతవార్త**

కొండపి మండలంలోని చిన్నవెంకన్న పాలెం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందం వారు గ్రామసభ సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం వారు మాట్లాడుతూ చిన్నవెంకన్న పాలెం గ్రామంలో ఉపాధి పనులలో భాగంగా 17వర్కులకు గాను రూ.29,92,827బిల్లు ఆయిందని గ్రామస్తులకు వివరించారు. ఈ పనులు ఎక్కడెక్కడ జరిగాయో వివరించి జరిగిన పనులకు మస్టర్లకు రూ.14వేలు తేడా ఉందని గుర్తించడం జరిగిదని ఎస్ఆర్‌పి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌పి ఎం రమేష్, గ్రామ సర్పంచ్ , పంచాయితీ కార్యదర్శి, వేతనదారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్యారిఫ్‌లపై ప్రజాభిప్రాయం సేకరణ

### – ఈఈ పివి నాగేశ్వరరావు



**మార్కాపురం రూరల్, జనవరి 6, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మార్కాపురం డివిజన్ కార్యాలయంలో ఈ నెల7,8మరియు 10వతేదీలలో 2025-26 సంవత్సరానికిగాను విద్యుత్‌టారిఫ్‌లపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మార్కాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విపి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఏపి ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషన్ ఆధ్వర్యంలో ఈనెల 7,8 మరియు 10వ తేదీలలో విజయవాడ మరియు కర్నూలు సెంటర్ల నుండి భౌతికంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నాం 1 గంట వరకు సాయంత్రం 2గంటల నుండి 4.30వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్కాపురం డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వినియోగదారులు విద్యుత్ టారిఫ్‌లపై ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనవచ్చునని తెలిపారు.ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనదలచిన వారు మార్కాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో తమ పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## 10 న జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ హాకీ జట్లు ఎంపికలు

**సంతనూతలపాడు, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న సంతనూతలపాడు మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జిల్లా సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ హాకీ జట్ల ఎంపికలు జరగనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ రమణారెడ్డి, ఏ.సుందరరామిరెడ్డిలు ఒక ప్రకటనలోతెలిపారు . ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం తీసుకొని ఉదయం 9గంటలకు రావాల్సిందిగా కోరారు. ఎంపికైన సబ్ జూనియర్ బాయ్స్ జట్టు ఈనెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు మదనపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంఇకైన గర్ల్స్ జట్టు ఈనెల 27నుండి 29వరకు అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టు తరుపున ప్రాతినిద్యం వహిస్తారని తెలిపారు. ఈ ఎంపికలకు వచ్చే వారు 1-1-2009 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. పూర్తి వివరాలకు పీఈటీ తిరుమలశెట్టి రవికుమార్ 9666067764ను సంప్రదించాలని కోరారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**చీరాల, జనవరి 6, ప్రభాతవార్త**





కిమ్స్ హాస్పిటల్ ఒంగోలువారి ఉచిత వైద్య శిబిరం వైద్య రంగంలో మెరుగైన వైద్య సేవలందిస్తూ ప్రకాశం బాపట్ల జిల్లాలో వైద్య ప్రదాయిని పేరుగాంచిన కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారు చెరుకూరి రాంబాబు, చెరుకూరి లక్ష్మీనారాయణ వారి ఆధ్వర్యంలో పందిళ్లపల్లి పంచాయతీ ప్రక్కన పందిళ్లపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వేటపాలెం మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ పల్లపోలు శ్రీనివాసరావు, పందిళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలకం చంద్రశేఖర్, పంచాయతీ సెక్రటరీ మాల్యాద్రి పాల్గొన్నారు. పల్లపోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం మారుమూల గ్రామాలకు వైద్య సేవలు అందుతూ నాణ్యమైన వైద్యం అందించడం అభినందనీయమని కొనియాడారు. ముందుముందు స్థానిక శాసనసభ్యులు కొండయ్య సూచనల మేరకు ప్రతి గ్రామంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలియజేశారు. మాజీ ఉప సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నేటి యుగంలో యువత ఇలాంటి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈశిబిరం నందు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి గుండె, కిడ్నీ , పేషెంట్లకు తగు జాగ్రత్తలు చెప్పారు. 300 మందికి పైగా చికిత్స పొందారు. రోగ నిర్ధారణ జరిగిన 80 మంది పేషెంట్లకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఈసీహెచ్ఎస్, రైల్వే, ఎస్‌సీఐ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. ఈ క్యాంపు నందు ఒగ్గూరి శ్రీనివాసరెడ్డి, బాళ్లపూడి రమేష్, డాక్టర్ రామాంజనేయులు, అప్తామాలజిస్టు రాణి, కిమ్స్ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండ

**చీరాల, జనవరి 6, ప్రభాతవార్త**



అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల నియోజకవర్గానికి సంబంధించి 16 చెక్కులను మొత్తం రూ.20,89,377 లను బాధితులకు అందజేసిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య థామస్ పేట మల్లెపోగు అనిల్ కుమార్ 86,814, గొల్లపాలెం ముక్కా కృష్ణ రూ.1,77,970, ఈపురుపాలెం పెల్లుమోలు శ్రీలేఖ రూ.2,33,962, ఓడరేవు గరికిన యాకోబు రూ.60వేలు, ఈపురుపాలెం కుమారు రాజా రూ.40వేలు, షేక్ బుడే రూ.17,101, పి.హానిని రూ.26,218, కట్ట అన్నార రూ.30వేలు, చిరంజీవి ఏడుకొండలు రూ.49,258, పావ రాజ్ తోట సాంబశివరావు కొల్లిబోయిన రూ.40,166, ఈపురుపాలెం వండు శరత్ మణికంఠ రూ.31,377, వేటపాలెం యానాదిరావు రూ.3,03,678, రామకృష్ణాపురం బాల చంద్రశేఖర్ రూ.1,20,550, దేవాంగపురి జితేందర్ కుమార్ రూ.1,20, 283, పాత చీరాల కే.భవిష్ రెడ్డి రూ.5లక్షలు ఈపురుపాలెం అభినవ్ రూ.2,50,000 ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయనిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ న్యాయ సమ్మతమే

- తక్షణమే వర్గీకరణ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలి
- రాష్ట్ర ఏకసభ్య కమీషన్‌కు వినతిపత్రం అందజేత - కొమ్ము సుజన్ మాదిగ

**నాగులుప్పలపాడు, జనవరి 6, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ డాక్టర్ రాజీవ్ రంజన్ మిశ్రాకి, సోమవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలో స్పందన హాల్లో జరిగే కమీషన్ ఎదుట రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర కమీషన్‌ను కలవడం జరిగింది. తక్షణమే ఎస్సీ వర్గీకరణ జరిగేలా చర్యలు చేపట్టాలని, అదే విధంగా గ్రామాలలో మాలలకు, మాదిగలకు ఎటువంటి వివాహ పొత్తులు లేవని, అదే విధంగా వారి సమూహం మా సమూహాలు వేరుగా ఉంటాయని, ఐక్యతగా ఉన్నామని చెప్పే మాటలన్నీ అబద్దాలని తేల్చి చెప్పారు. ప్రకాశం జిల్లాలో మాదిగలు అధిక సంఖ్యలో ఉన్నారని, నిష్పక్షపాతంగా సర్వే ద్వారా గుర్తించి 30 ఏళ్లుగా వర్గీకరణ కొరకు పోరాటం చేస్తున్న మాదిగలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో పాటుగా ప్రతి జిల్లాలో మాదిగ సంక్షేమ భవనాలు నిర్మించాలని, కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సుజన్ మాదిగతో పాటుగా, సంక్షేమ పోరాట సమితి ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తెళ్ళ జయరాజ్, డొక్కా శ్రీనివాసరావు, కొలకలూరి బాలాజీ, నరేష్, మంద సుధాకర్, పాటిబండ్ల రాజశేఖర్, బండారు సురేష్, ఏసోబు, శేఖర్, కుక్కమళ్ల ఐజాక్, కాకర్లమూడి ఏలియాజర్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళా పోలీసు మృతి

**నాగులుప్పలపాడు, జనవరి 6, ప్రభాతవార్త**



చీమకుర్తి మండలం పల్లామల్లి గ్రామ సచివాలయంలో గ్రామ మహిళా పోలీసుగా పని చేస్తున్న పాటిబండ్ల అక్కమ్మ(40) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. అక్కమ్మ భర్త గతంలో మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అక్కమ్మకు గత నెలలో షుగరు, బీపీ ఎక్కువ అవ్వగా అనారోగ్యంతో బాధపడుతూ షుగర్, బీపీ కంట్రోల్ కానందున తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని ప్రకాశం జిల్లా జిల్లా ప్రెసిడెంట్ ఏ.కరుణ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## మండల పాస్టర్ల సమావేశాలు

**టంగుటూరు, జనవరి 6, ప్రభాతవార్త**



టంగుటూరు మండలంలోని పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో హోలీ బేతేలు చర్చి ఆవరణలో మండల పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ల సమస్యలపై క్రైస్తవులపై జరుగు దాడులపై స్వేచ్ఛపై ప్రార్థనలను చేసి ఆత్మీయమైన సందేశంతో పాటు యూనియన్‌లోని ఉన్న సభ్యులందరూ చర్చించుకున్నారు. తర్వాత సమావేశం తెలియజేస్తామని పాస్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాస్టర్లు పాల్గొన్నారు.

## అమాయక ప్రజలపై పెట్టిన అక్రమ కేసుల తొలగింపుకు శ్రీకారం చుట్టడం శుభపరిణామం

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, జనవరి 6, ప్రభాతవార్త**



దర్శి నియోజనకవర్గంలో ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో చిన్న చిన్న వివాదాల కారణంగా అమాయక ప్రజలపై పెట్టిన కేసులు తొలగించాలని తన వినతికి సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ దామోదర్‌కి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం తన ఛాంబర్‌లో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి ఎస్పీని మర్యాదపూర్వకంగా కలుసుకుని శాంతి భద్రతలపై చర్చించారు. ఆమెతో పాటు తెలుగుదేశం పార్టీ యువనాయకులు, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కూడా ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా అమాయక ప్రజలపై పెట్టిన అక్రమ కేసులను తొలగించే పక్రియకు శ్రీకారం చుట్టడం శుభపరిణామం అని రాజకీయాల కోసం కక్ష సాధింపులు సరికాదని అభిప్రాయపడ్డారు.

## కార్యకర్త మృతికి నివాళులర్పించిన టిడిపి నాయకులు

**దర్శి, జనవరి 6, ప్రభాతవార్త**



దర్శి మండలం యర్ర ఓబనపల్లి గ్రామానికిచెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మేడగం కాశీ నారాయణరెడ్డి యాక్సిడెంటల్‌గా మృతి చెందగా.. ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దర్శి మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య. ఒంగోలు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, తూర్పు చౌటపాలెం నాయకులు మారం శ్రీనివాసరెడ్డి, బొగ్గవరపు సుబ్బారావు, బండి వెలిగండ్ల నాయకులు మారం శ్రీనివాసరెడ్డి, ఆవుల సుబ్బారావు, నవీన్‌రెడ్డి తదితరులు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళల హక్కులు, లింగ ఆధారిత హింస నిర్మూలనపై ర్యాలీ

**దర్శి, జనవరి 6, ప్రభాతవార్త**




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా హక్కుల కోసం మహిళాసాధికారిత, లింగ హింస నిర్మూలన కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి రమణ మాట్లాడుతూ మహిళల హక్కుల పరిరక్షణ, మహిళలకు సంబంధించిన చట్టాలను పటిష్టంగా అమలు చేయడం, ఈ రక్షణ చట్టాలపై అవగాహన కల్పించడం ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిత సెల్ కోఆర్డినేటర్ ప్రవీణ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దర్శి, జనవరి 6, ప్రభాతవార్త**



దర్శి మండలం మోటుపల్లి వెళ్లే దారిలో యాక్సిడెంట్ అయింది. వివరాల్లోకి వెళ్తే.. సుదీష్, ఆకాష్ ద్విచక్ర వామనంపై సొంత పనిపై దర్శి వస్తుంటడ మార్గ మధ్యంలో వరి మిషన్ ర్యాంప్ కనిపించకపోవడం వలన ఢీకొట్టి సుధీర్ అనే యువకుడు మరణించడం జరిగింది. మరొక ఆకాష్‌కి తీవ్రగాయాలు అయితే ప్రథమ చిక్సితఅందించిన 108 సిబ్బంది ఎంఈటీ బాలకృష్ణ, పైలెట్ నరేష్‌బాబు, మెరుగైన వైద్యం కోసం మీనాక్షి వైద్యశాలకు తరలించడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తాళ్లూరు, జనవరి 6, ప్రభాతవార్త**

మండలంలో మంగళవారం పలు విద్యుత్ సబ్ స్టేషన్లలో కొత్త లైన్ల ఏర్పాటు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఇన్‌ఛార్జ్ ఏఈ వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. తాళ్లూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో తాళ్లూరు, విఠలాపురం, రజానగరం గ్రామాలకు ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు, అలాగే దోసకాయల పాడు సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు సింగన్నపాలెం, తోట వెంగన్నపాలెం, బెల్లంకొండవారిపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. కావున వినియోగదారులు గమణించి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

## సంస్కృతిని సాంప్రదాయాలను తెలిపేందుకు చేస్తున్న కృషి అభినందనీయం

**తాళ్లూరు, జనవరి 6, ప్రభాతవార్త**



సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు ఏబీసీ హైస్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి -2 సుధాకర్‌రావు అన్నారు. స్థానిక ఏబీసీ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలలో భాగంగా సోమవారం ముగ్గుల పోటీలను ఎంఈఓ-2 ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీలలో పాల్గొని ముగ్గులు వేశారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రోత్సాహక బహుమతులను సంక్రాంతి సంబరాల సందర్భంగా అందజేస్తామని ఏబీసీ హైస్కూల్ యాజమాన్యం తెలిపారు. కరస్పాండెంట్ తూము శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కే.వెంకటేశ్వరరావు, డైరక్టర్ కాలేషాబాబులు పాల్గొన్నారు.

## నేడు టంగుటూరులో రెవెన్యూ సదస్సు

**టంగుటూరు, జనవరి 6, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన టంగుటూరులో మంగళవారం నాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు జరుగుతుందని మండల తహశీల్దార్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలియజేశారు. సందర్భంగా గ్రామంలోని రైతులు ప్రజలు రెవెన్యూ సమస్యలపై అర్జీ రూపంలో తెలియజేయాలని ఉదయం 9గంటల నుంచి సాయంత్రం5గంటల వరకు ఈ సదస్సు జరుగుతుందని ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని తహశీల్దార్ తెలియజేశారు. ఆధార్ కార్డు పొలం పాస్ బుక్కు రెవెన్యూకు సంబంధించిన కాయితాలు ఉంటే తొందరగా సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు.

## మంచానికే పరిమితమై పెన్షన్ తీసుకునే రోగుల స్థితిని పరిశీలిస్తున్న డాక్టర్ల బృందం

**పెద్దదోర్నాల, జనవరి 6, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎంహెచ్ఓ పర్యవేక్షణలో పెద్దదోర్నాల మండలంలో డాక్టర్ల బృందం సోమవారం పెన్షన్ పొందుతున్న రోగులను పరిశీలించారు. మంచానికే పరిమితమై రూ.15000 పెన్షన్ తీసుకునే రోగుల యొక్క స్థితిని తెలుసుకొనుటకు వెర్ఫికేషన్ జరిగింది. దోర్నాల మండలంలో 12 మంది రోగులను డాక్టర్ల బృందం పరిశీలించడం జరిగింది. దోర్నాల-4 సచివాలయం పరిధిలో 3, దోర్నాల-3 సచివాలయం పరిధిలో- 1, దోర్నాల -2 సచివాలయం పరిధిలో 1, మరియు చిన్న గుడిపాడు సచివాలయం పరిధిలో 2 పెద్దబొమ్మలాపురం సచివాలయం పరిధిలో 5 గురు రోగులను డాక్టర్ల బృందం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ అబ్దుల్ కలాం, డాక్టర్ వి.సాయికిరణ్, డాక్టర్ ఏ.శంకర్‌రెడ్డి, ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, సీహెచ్ఓ మందగిరి రాజేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### - మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, జనవరి 6, ప్రభాతవార్త**



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని తీగల గొందిలో అన్న క్యాంటీన్ వద్ద మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, సిబ్బందితో కలిసి మున్సిపల్ ఛైర్మన్ సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం బాగుంటేనే ప్రజలంతా క్షేమంగా ఉంటారన్నారు. పర్యావరణ పరిరక్షణలో ఎంతగానో దోహదపడే మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చెట్లు లేకపోతే మానవ జాతి మనుగడకే ముప్పు వాటిల్లుతుందని అన్నారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ మనకు లభించాలన్నా, వాతావరణంలో సమతుల్యం ఏర్పడి సకాలంలో వర్షాలు కురవాలన్నా, వృక్ష సంపదను పెంపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ మానిక్యరరావు, కోఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరిలో 9న సిరి షాపింగ్ మాల్ ప్రారంభం

**కనిగిరి, జనవరి 6, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని ఎమ్మెస్సార్ రోడ్డు శ్రీనివాస థియేటర్ ఎదురుగా శ్రీ మహావీర్ చిల్డ్రన్ క్లినిక్ పైన ఈనెల 9వ తేదీ గురువారం సిరి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం జరగనుంది. ఈ ప్రారంబోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రారంభించనున్నారని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు ఎస్.సుబ్బారెడ్డి, వి.సునీత, వి.సునీల్ కుమార్‌రెడ్డి, రాధిక తెలిపారు. సిరి షాపింగ్ మాల్‌లో మహిళలకు అంధమైన అన్ని రకముల చీరలు, డ్రెస్ మెటీరియల్ అందుబాటు ధరల్లో లభించును. మహిళల మనసుకు మెచ్చే చీరలను ఆఫర్లతో సరసమైన ధలకు జనవరి మాసంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సరసమైన ధరలకు లభించును. కావున కనిగిరి నియోజకవర్గ ప్రజలు సిరి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసి ఆనందింప కోరుతున్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర అందిస్తున్న ఉచిత వైద్య సేవలపై కనిగిరి ప్రజల హర్షం

**కనిగిరి, జనవరి6, ప్రభాతవార్త**



కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అందిస్తున్న ఉచిత వైద్య సేవా కార్యక్రమాలను అందించడంపై కనిగిరి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల ఉచిత కంటి వైద్య శిబిరాలు, మోకాళ్ళ కీళ్ళ మార్పిడి వైద్య శిబిరాలు, కాన్సర్ వైద్య శిబిరం ఇలా నిరంతరం కనిగిరి ప్రాంతంలో నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. కనిగిరి ప్రాంత ప్రజలకు ఎంతో ఖరీదైన వైద్య సేవలను



అందుబాటులోకి తీసుకువచ్చి వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. అమరావతి గ్రౌండ్స్‌లో సోమవారం జననీ చారిటబుల్ ట్రస్టు, ఒమేగా హాస్పిటల్స్ సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. 93మంది పాల్గొనగా వీరందరికి ఉచితంగా బీపీ, షుగర్, డిజిటల్ మేమోగ్రఫీ, గర్భసంచి, ముఖద్వారా పరీక్షలు వైద్య పరీక్షలు చేసిన ఒమేగా హాస్పిటల్స్ వైద్యులు డాక్టరన శుభ శ్రీ అండ్ స్టాఫ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు కరణం అరుణ, ధనలక్ష్మీ, వాజీద బేగం, పార్వతి, దొరసాని, తులసి, షేక్ జంశీర్ అహ్మద్, షరీఫ్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాలదారులకు అన్నవితరణ గావించిన ఓగూరి సోదరులు

**పామూరు, జనవరి 6, ప్రభాతవార్త**



పట్టణంలోని గల హరిహరసుతుడు అయ్యప్ప స్వామి దేవస్థానం నందు సోమవారం నాడు పంచాయతీ పరిధిలో గల ఓగూరి సోదరులు వివిధ మాలలు ధరించిన స్వాములకు అన్నవితరణ కార్యక్రమం గావించారు. ప్రతి సంవత్సరం జనవరి 6వ తేదీన శాశ్విత అన్నదానం కింద లక్ష రూపాయలు విరాళం అందజేసిన దాతలకు సంవత్సరంలో ఒక రోజు అన్నవితరణ కార్యక్రమం చేయడం ఆనవాయితీగా అయ్యప్ప స్వామి దేవస్థానంలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా 5వ వార్డు మెంబరు ఓగూరి బుజ్జమ్మ, కుమారుడు శ్రీనివాసులు జ్ఞాపకార్థం ధర్మపత్ని రమణమ్మ, స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఓగూరి నరసింహులు, ధర్మపత్ని వరలక్ష్మీ, కుమార్తె సంధ్య, కుమారులు మనోజ్, మహేష్, అల్లుడు మాధవ, ధర్మపత్ని లక్ష్మీ, మనువడు వీరరాఘవ, ఓగూరి ప్రసాద్, ధర్మపత్ని రమాదేవి, రాష్ట్ర బెస్త సంఘం ఉపాధ్యక్షులు ఓగూరి ఏడుకొండలు, ధర్మపత్ని తులసిలను అయ్యప్ప స్వామి దేవస్థానం ఛైర్మన్‌లు మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, గుత్తి వెంకటరాజా, మాలపాటి వెంకటేశ్వర్లు తదితరులు వారికి దుశ్శాలువాతో సత్కరించి అయ్యప్ప స్వామి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు.

## వాహనచోదకులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయి

### - ఎస్సై కిషోర్ బాబు హెచ్చరిక

**పామూరు, జనవరి 6, ప్రభాతవార్త**



వాహనచోదకులు నిబంధనలు అతిక్రమిస్తే పోలీసు వారు తీసుకునే చర్యలు కఠినంగా ఉంటాయని ఎస్సై టి.కిషోర్‌బాబు హెచ్చరించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని మమ్మిడాడీ సెంటర్, కనిగిరి రోడ్డు, ఎన్‌హెచ్565 ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ చేశారు. పెండింగ్ చలానాలు ఉన్న వారికి చలానాలు చెల్లించి రసీదులు చూపితేనే వాహనాలు విడిచిపెడుతున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన అపరాధ రుసుం విధిస్తున్నారు. పరిమితికి మించి వేగంగా నడిపే వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గారాభంగా పెంచుతూ నూతన టెక్నాలజీ గల బైకులను కొనిస్తున్నారని, వాటితో అడ్డుఅదుపు లేకుండా నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని, అందుకు కారణం తల్లిదండ్రులేనని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి కోరి ప్రమాదాలు తెచ్చుకోవద్దని, మన గురించి ఒక ఫ్యామిలీ జీవిస్తున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని ఎస్సై కిషోర్‌బాబు కోరారు.

## ఉగ్ర యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో 9న మెగా క్రికెట్ టోర్నమెంట్

**పామూరు, జనవరి 6, ప్రభాతవార్త**




సంక్రాంతి క్రీడా పోటీల్లో భాగంగా యువతలో ఐక్యమత్యాన్ని పెంపొందించేందుకు ఉగ్రన్న యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన పామూరులో మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఉగ్రన్న యూత్ ఫోర్స్ కమిటీ తెలిపారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించే ఈ టోర్నమెంట్‌లో జిల్లా స్థాయి క్రీడాకారులు పాల్గొనవచ్చని తెలిపారు. మొదటి బహుమతి రూ.50,116లను, ప్రముఖ పారిశ్రామిక వేత్త, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు, ద్వితీయ బహుమతి రూ.35,116, లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ, మండల యువనేత బొల్లా నరసింహారావు చౌదరి, తృతీయ బహుమతి శ్రీ బాలాజీ జ్యువెలర్స్ అధినేత అల్లు శ్రీనివాసులు, స్పోర్ట్స్ కిట్స్ దాత కనిగిరి ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు, ప్రతి మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డ్ దాత ఆర్ఆర్ రఫీ, మ్యాన్ ఆఫ్‌ది సీరిస్ మోబినా మౌలాలి, వాటర్ దాత షేక్ షహీర్‌లు అందజేస్తున్నారు. ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యువనేత లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు, జనసేన నియోజకవర్గ కన్వీనర్ యలమందల రహిముల్లా, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, పామూరు మైనార్టీ నాయకులు షేక్ గౌస్‌భాషా తదితరులు పాల్గొంటున్నారని అన్నారు. షీల్డ్ దాత పట్టణ అధ్యక్షులు ఖాజా రహంతుల్లా ప్రధానం చేస్తారని తెలిపారు. ఎంట్రీ ఫీజు ఈనెల 9వ తేదీ వెయ్యి రూపాయలు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

7-1Pg5.qxd:7-1Pg5.qxd 01/01/01 7:01 AM Page 1



# ప్రసంగించకుండానే అసెంబ్లీనుంచి గవర్నర్ వాకౌట్!

## తమిళనాడులో పెరుగుతున్న గవర్నర్ వర్సెస్ స్టాలిన్ సర్కార్ అంతరాలు

**చెన్నై,జనవరి 6:** తమిళనాడు అసెంబ్లీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభ్యుల తీరుపై గవర్నర్ ఆగ్రహంతో వాకౌట్ చేసారు. ఉభయ సభలనుద్దేశించి అసెంబ్లీలో గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రసంగించకుండానే సభనుంచి వెళ్లిపోయారు. కొత్త సంవత్సరంలో తొలిసారి జరిగిన అసెంబ్లీ సమావేశాలనుద్దేశించి గవర్నర్ ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. జాతీయ గీతాన్ని అవమానించారని, రాజ్యాంగాన్ని కించపరిచారని పేర్కొంటూ గవర్నర్ అసెంబ్లీనుంచి వెళ్లిపోయారు. సమావేశాలు ఉదయం 9.29 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ అధికార గీతాన్ని ఆలపించాల్సి ఉంది. వెనువెంటనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సభ వెల్‌లోకి వచ్చి ఈ అంశాన్ని లేవనెత్తారు. అదే క్రమంలో ఎఐఎడిఎంకె ఎమ్మెల్యేలు కూడా సభలోకి దూసుకువచ్చి నిరసన నినాదాలు చేసారు. అంతే కాకుండా బ్యాడ్జిలు చేతపట్టుకుని నిరసన తెలిపారు. ఈక్రమంలో గవర్నర్ స్పందిస్తూ సభలో తనకు ఎలాంటివి వినిపించడంలేదని, ఈతరుణంలో ఇక్కడ తానుండటం అనవసరమని పేర్కొంటూ అసెంబ్లీ నుంచి 9.32 గంటలకే వెళ్లిపోయారు. గవర్నర్ వెళ్లిపోయిన తర్వాత స్పీకర్ ఎం అప్పావు గవర్నర్ ప్రసంగం



తమిళ వెర్షన్‌ను చదివి వినిపించారు. వాస్తవానికి ఈప్రసంగాన్ని రాష్ట్రప్రభుత్వమే రూపొందిస్తుంది. ఆ తర్వాత సభనుంచి ఎఐఎడిఎంకె ఎమ్మెల్యేలు మొత్తం ఒకేసారి వెళ్లిపోయారు. బిజెపి, పిఎంకె, కాంగ్రెస్ సభ్యులు కూడా వేరువేరు అంశాలపై వాకౌట్‌లు చేసారు. భారత రాజ్యాంగం, మన జాతీయ గీతం మరోసారి అవమానానికి గురయ్యాయని జాతీయ గీతాన్ని గౌరవించడం అనేది ప్రథమ కర్తవ్యమని రాజ్యాంగాన్ని సైతం గౌరవించాల్సిందేనని రాజ్‌భవన్ ప్రకటన విడుదలచేసింది. గవర్నర్ వచ్చిన వెంటనే తమిళ గీతాన్ని మాత్రమే ఆలపించారని ముందు జాతీయ గీతం ఆలపించాల్సి ఉండగా తమిళగీతం ఆలపించారని అన్నారు. ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్, స్పీకర్ అప్పావులు జాతీయ గీతం ఆలపించేటట్లు చూడాలనికోరారు. వారి తిరస్కరణతోనే గవర్నర్ సభనుంచి తీవ్ర ఆందోళనతో వాకౌట్ చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడు అసెంబ్లీలోని నిబంధనలప్రకారం రాష్ట్ర ప్రభుత్వ అధికారిక గీతాన్ని ముందు ఆలపించి సభను ప్రారంభిస్తారు. అసెంబ్లీ ముగిసేరోజున జాతీయ గీతం ఆలపించడం సాంప్రదాయంగా వస్తోంది. అయితే ఈ సంఘటన గవర్నర్, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య ఉన్న అంతరాలను మరింతగా పెంచిందని పార్టీల నాయకులు పేర్కొంటున్నారు.స్పీకర్ అప్పావు గవర్నర్ ప్రసంగాన్ని చదివిన తర్వాత జలవనరుల మంత్రి దురైమురుగన్ కొన్ని అంశాలను సభలో వివరించారు. కొన్ని రాష్ట్రాల్లో అయితే గవర్నర్‌ప్రసంగం కూడా ఉండదని అయినా తాము గవర్నర్ సాంప్రదాయాన్ని కొనసాగించామని అన్నారు. 2023 జనవరి 9నాటి సంఘటనలను దురైమురుగన్ గుర్తుచేస్తూ గవర్నర్ ఆమోదించిన ప్రసంగంనుంచి కాకుండా కొన్ని భాగాలను చదవకుండా ప్రసంగించారని గుర్తుచేసారు. ఈ ఏడాది కూడా గవర్నర్ ప్రసంగించకుండానే సభనుంచి వెళ్లిపోయారని గుర్తుచేసారు. గవర్నర్ చర్యలను మంత్రి దురైమురుగన్ ఖండించారు. గత ఏడాది పూర్తి వివరణ ఇచ్చిన తర్వాత కూడా గవర్నర్ మళ్లీ అదే అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రసంగించేందుకు నిరాకరించారని అన్నారు. కేవలం గవర్నర్ ఆమోదించిన ప్రసంగాన్ని మాత్రమే సభలో చదివేలా తీర్మానించాలంటూ సభలో దురైమురుగన్ తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టారు. ఈ తీర్మానం మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది.

# పిల్లల్ని హత్యచేసి దంపతుల ఆత్మహత్య

## బెంగళూరులో ఐటి భార్యాభర్తల విషాద ఉదంతం



**బెంగళూరు, జనవరి 6:** ఐటి హబ్‌లో పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దంపతులు తమ ఇద్దరు పిల్లలను చంపి ఆ తర్వాత వారుసైతం ఆత్మహత్యచేసుకున్న దారుణ సంఘటన నగరంలో వెలుగులోకి వచ్చింది. సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఈసంఘటన జరిగింది. 38 ఏళ్ల అనూప్‌సాఫ్ట్‌వేర్ నిపుణుడుగా పనిచేస్తున్నారు. యుపికి చెందిన అనూప్ తన 35 ఏళ్ల రాఖీ ఇద్దరు పిల్లలు అనుప్రియ, ప్రియాంశలతో బెంగలూరులోనే ఉంటున్నారు. ఏంజరిగిందో ఏమోకానీ మొత్తం కుటుంబం అంతరించిపోయినట్లు తెలుస్తోంది. ఇంటికి వచ్చే పనిమనిషి ఈ ఉదంతంచూసి పోలీసులకు సమాచారం ఇచ్చింది. వారి పెద్దకుమార్తె అనుప్రియ దివ్యాంగురాలు కావడంతో వారికి ప్రత్యేక అవసరాలు తీర్చాల్సి వస్తోంది. ఒకప్రైవేటు కంపెనీలో అనూప్ సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్‌గాపనిచేస్తున్నాడు. శనివారం రాత్రి వరకూ అన్ని పరిస్థితులు సజావుగానే ఉన్నాయని, దంపతులిద్దరూ సంతోషంగానే ఉన్నారని పనిమనిషి చెప్పింది. ఆత్మహత్యలు రెండూ కూడా సోమవారం ఉదయం ఇంటి పనికోసం వచ్చిన పనిమనిషి తలుపులు తట్టినా స్పందన రాకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. కుమార్తె పరిస్థితికి వారు తీవ్ర ఆందోళన మానసిక వత్తిడికి గురయి ఈనిర్ణయానికి వచ్చారని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముందు వారి పిల్లలకు విషం ఇచ్చి ఆ తర్వాత వారిద్దరూ కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కుటుంబానికి ముగ్గురు పనిమనుషులున్నారు. అనూప్ వారిని సోమవారం ఉదయాన్నే రావాలని కూడా కోరారు. పాండిచ్చేరికి వెళ్లాలని త్వరగా రావాలని చెప్పినట్లు సమాచారం. సిబ్బంది వారి ప్రయాణంకోసం ప్యాకింగ్ కూడా చేసారు. ముగ్గురిలో ఇద్దరిని వంటకోసం ఏర్పాటు చేసుకోగా మరొకరిని పిల్లల బాగోగులకోసం నియమించారు. ప్రతి ఒక్కరికీ 15వేల వంతున జీతాలు చెల్లిస్తున్నారు. వారి కుటుంబం ఆర్థికంగా ఎంతోమెరుగ్గా ఉండటంతో ఎలాంటి ఆర్థిక బాధలు కూడా లేవు. గత ఏడాది ఆగస్టులో కూడా ఇలాంటి సంఘటనే జరిగింది. 31 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన భార్యనుఇద్దరు కుమార్తెలను చంపివేసి తానుసైతం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కడుగోడి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. మృతిచెందిన టెక్కీని వీరార్జున విజయ్‌గా గుర్తించారు. ఆతడు ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చాడు. తన భార్య హైమావతిని ఇద్దరు పసికందులను చంపి తాను ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే బెంగళూరులో మరొక 24 ఏళ్ల టెక్కీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హీలియం గ్యాస్‌ను పీల్చి ఆత్మహత్యచేసుకున్నట్లు తేలింది. ఎక్కువగా బెంగళూరు ఐటి హబ్‌లోనే ఈ ఆత్మహత్యలు వెలుగులోకి వస్తున్నాయి. మానసిక ఒత్తిడి, ఆర్థికబాధలు కొంత అయినప్పటికీ ఉద్రేకపూరితమైన నిర్ణయాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

# ప్రశాంత్‌కిశోర్ దీక్ష భగ్నం

### అంబులెన్స్‌లో తరలించిన పోలీసులు
### బెయిల్ బాండ్ తిరస్కరించిన పీకే
### 14రోజులు జ్యుడిషియల్ కస్టడీకి తరలింపు




**పాట్నా, జనవరి 6:** బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ జన్‌సురాజ్‌పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ ఆమరణ నిరాహారదీక్షను పోలీసులు భగ్నంచేసారు. ఆయన్ను సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పాట్నా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే పాట్నాలోని గాంధీ మైదాన్‌నుంచి పీకేను బలవంతంగా అంబులెన్స్‌లో ఎక్కించి ఎయిమ్స్‌కు తరలించారు. కాగా దీక్షాశిబిరం నుంచి ప్రశాంత్‌కిశోర్‌ను నిరాహారదీక్ష స్థలంనుంచి వెళ్లేందుకు నిరాకరించడంతో బలవంతంగా తరలిస్తుండగా ఆతని మద్దతుదారులు అడ్డుకునేప్రయత్నం చేసారు. వారు వందేమాతరం నినాదాలు చేస్తుండగానే ప్రశాంత్‌కిశోర్‌ను పాట్నా పోలీసులు తీసుకెళ్లారు. అంతకుముందు ప్రశాంత్‌కిశోర్ సహా ఆతని 150 మంది మద్దతుదారులపై పాట్నాపోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. చట్టవిరుద్ధమైన ఆందోళనగా చెప్పారు. పాట్నా హైకోర్టు ఆదేశాల ప్రకారం గర్దానిబాగ్‌లోని నిర్దేశిత స్థలంలో కాకుండా వేరే ప్రదేశంలో ధర్నాను అనుమతించకూడదని తేల్చిచెప్పింది. కానీ ప్రశాంత్‌కిశోర్ గాంధీ మైదాన్‌లో నిరసనకు దిగడంతో అరెస్టు చేయాలని ఆదేశాలు జారీచేసింది. పాట్నా రూరల్‌పోలీస్ స్టేషన్‌కు ప్రశాంత్‌కిశోర్‌ను తరలించారు. అక్కడినుంచి ఎస్కార్టుగా ఆయన్ను చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. కిశోర్‌కు బెయిల్ మంజూరుచేసిన మేజిస్ట్రేట్ మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకూడదని హెచ్చరించారు. అంతేకాకుండా 25 వేల రూపాయలు పూచీకత్తు సమర్పించాలని ఆదేశించారు. అయితే ప్రశాంత్‌కిశోర్ బెయిల్ బాండ్‌ను తిరస్కరించారు. దీనితో ఆయన్ను 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. న్యాయమూర్తి ఆదేశాలతో పాట్నా పోలీసులు కిశోర్‌ను నగరంలోని బ్యూర్ సెంట్రల్ జైలుకు తరలించారు.

కాగా డిసెంబరు 13న బిపిఎస్‌సి నిర్వహించిన ప్రిలిమినరీ పోటీపరీక్షను రద్దు చేయాలనే డిమాండ్‌తో అభ్యర్థులు గత 20 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. వారికి మద్దతుగా జన్‌సురాజ్ చీఫ్ పికే జనవరి2వ తేదీ నుంచి ఆమరణ దీక్షచేపట్టారు. నిషేధిత ఉత్తర్వులను ప్రశాంత్‌కిశోర్ ఉల్లంగించారని ఆయనపై పోలీసులు కేసులునమోదుచేసారు. పదేపదే జిల్లాయంత్రాంగం విజ్ఞప్తిచేసినా ఆమరణదీక్షకు ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ప్రారంభించారని అధికారులు వెల్లడించారు. అలాగే కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ జైలు ఆవరణలో కూడా తాను నిరాహారదీక్షను కొనసాగిస్తానని, ఆతర్వాతపరిస్థితులకు తాను భయపడనని పికే అన్నారు. నా ఆందోళన శాంతియుతంగా జరుగుతోందని, నేనేమీ తప్పులు చేయలేదని శాంతియుత ధర్నాలు, నిరవధిక దీక్షలుచేయడం అనేది మా హక్కని ఆయన అన్నారు. పోలీసుల వైఖరి అనుచితంగా ఉందని, మెడికల్ చకప్‌కు తాను నిరాకరించానని, కోర్టుకువెల్లేముందు ఫతుహా కమ్యూనిటీ ఆసుపత్రిలో తనకు వైద్యపరీక్షలు చేయాలనిచూసారన్నారు. బిపిఎస్‌సి పరీక్షలు రద్దుచేసేంతవరకూ తాను ఆందోళన కొనసాగిస్తానని అన్నారు. బీహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వంపైనే మాపోరాటం అంతా అని ఆయన అన్నారు. కాగా 4.83 లక్షలమంది అభ్యర్థులు 70వ కంబైన్డ్ పోటీపరీక్షకు హాజరయ్యారు. బీహార్ వ్యాప్తంగా 922 కేంద్రాల్లో ఈపరీక్షనిర్వహించారు. అభ్యర్థులు మాత్రం ఈపరీక్షను రద్దు చేయాలని, ప్రశ్నాపత్రం లీక్‌చేసారని, అనేక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

## పాక్‌లో బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆత్మాహుతి దాడి

# 47 మంది మృతి



**బెలూచిస్థాన్, జనవరి 6:** పాకిస్థాన్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఈ ఘటనలోనలుగురు సైనికులే మరణించారని ఇస్లామాబాద్‌చెపుతుంటే బిఎల్యే మాత్రం 47 మంది సైనికులను మట్టుబెట్టామని ప్రకటించింది. మరో 30 మంది తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించింది. ఇప్పటికే ఈ దాడికి సంబంధించిన విడియోలు, చిత్రాలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. బలోచిస్తాన్‌లోని తుర్బత్‌వద్ద నుంచి పాక్‌సైనిక కాన్వాయ్ బిఎల్యేలోని మాజిద్‌బ్రిగేడ్‌కు చెందిన ఆత్మాహుతి దళ యూనిట్ నిర్వహించినట్లుప్రకటించింది. బిఎల్యేప్రతినిది జైనాద్ బోలచ్ మాట్లాడుతూ బెహ్మన్ ఏరియా తుర్బత్‌కు 8 కిలోమీటం దూరంలో సాయంత్రం 5.45 గంటలకు ఈ దాడి జరిగిందని వెల్లడించారు. ఐదు బస్సులతోపాటు ఏడు సైనిక వాహనాలతో వస్తున్న కాన్వాయ్‌పై దాడిచేసినట్లు జైనాద్ వెల్లడించారు. ఈ వాహనాలు కరాచీనుంచి తుర్బత్‌లోని ఫ్రాంటియర్‌కోర్ ప్రధాన కార్యాలయానికి వెళుతున్నాయని చెప్పారు. సైన్యంలోని వివిధ విభాగాలయిన ఎంఐ 309, ఎఫ్‌సి 117, ఎఫ్‌సి ఎస్‌ఐయు ఎఫ్‌సి 326 వింగ్, ఎఫ్‌సి 81 వింగ్, రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్‌ప్రస్తుతపోలీస్ అదికారి జోహైబ్ మొహసిన్‌లు ఉన్నారు.ఈ దాడిలో బస్సు పూర్తిగా ధ్వంసం అయిందు. ఇతర వాహనాలుకూడా పాక్షికంగా దెబ్బతిన్నట్లు వెల్లడించింది. ఒక సైనిక వాహనం కూడా పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపింది. ఇక తమ ఇంటెలిజెన్స్ వింగ్ అయిన జిరాబ్ సమన్వయంచేయడంతో ఈ దాడిచేయగలిగామన్నారు. తమ దళానికి చెందిన బహర్ అలీ ఈ ఆత్మాహుతి దాడిచేసినట్లు ప్రకటించారు. ఆతడు 2017లో బిఎల్యేలో చేరగా 2022నుంచి మాజిద్ బ్రిగేడ్‌కోసం పనిచేస్తున్నట్లు వెల్లడించింది. స్థానిక రవాణాచేసే వ్యాపారులు పాక్‌సైన్యానికి ఎలాంటి వాహనాలు అందించినా వాటిని దహనంచేస్తామని ప్రకటించారు. తాముప ఆక్‌సైన్యం ప్రభుత్వ ఏజెంట్లకు బలోచిస్తాన్ హైవేలను రక్షణేలేకుండా మార్చేస్తామని చెప్పారు.



## ముస్సోరిలో ముఖ్యమంత్రి సతీసమేతంగా పర్యటన!

**డెహ్రాడూన్, జనవరి 6:** పర్యాటకరాష్ట్రంగా భాసిల్లుతున్న ఉత్తరాఖండ్‌లో వివిధ ప్రాంతాలనుంచి వస్తున్న పర్యాటకులకు అందుతున్న సౌకర్యాలగురించి వాకబుచేసి వారికి అనుగుణంగా వసతులు తీర్చిదిద్దే లక్ష్యంతో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ దామి స్వయంగా రంగంలోకి దిగారు. ఇందుకోసం సకుటుంబస పరివారంగా ఆయన ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలోని అనేక ప్రాంతాలను పర్యటించారు. భార్యగీత, కుమారులు దివాకర్,ప్రభాకర్‌లతో కలిసి ఆయన ఝూరిపాని వద్దకు కాలినడకన వెళ్లి మొత్తంపరిస్థితులను పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవడం ముందు మనకు ఎంతో అవసరమని అందువల్లనే పర్యాటకులు, పాదచారులకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకునేందుకే తాము ఈ పర్యటన చేస్తున్నట్లు సీఎం ధామి వెల్లడించారు. అంతేకాకుండా సమాచార శాఖ డైరెక్టర్‌జనరల్ బన్సీదర్‌తివారిని కూడా తక్షణ చర్యలుచేపట్టాలని ఆదేశించారు. ప్రకృతిసుందరప్రాంతం కావడంతో ఉత్తరాఖండ్‌కు పర్యాటకుల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. అక్కడి నివాసితులతోపాటు పర్యాటకుల సమస్యలను కూడా తెలుసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి పర్యటన దోహదంచేసిందని సమాచార శాఖ డైరెక్టర్‌జనరల్ తెలిపారు. అంతేకాకుండా ముస్సోరి పర్యటనలోనే సీఎం ధామి అక్కడకు వస్తున్నపర్యాటకులతో స్వయంగా ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నేను పుష్కరసింగ్‌ధామి అని ఈ రాష్ట్రప్రజలకు ముఖ్యసేవకుడినని పరిచయం చేసుకున్నారు. ఈప్రకృతి సౌందర్యాలను పర్యాటకులకు మరింతచేరువచేసేవిదంగా ముస్సోరి డెహ్రాడూన్ అభివృద్ధి ప్రాధికారసంస్థ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ట్రెక్కింగ్ మార్గం కూడా ఆధునీకరించాలని ఆదేశించారు. ప్రాథమిక సౌకర్యాలయిన సీటింగ్ ప్రాంతాలు, ఆహారం, శీతలపానీయలు, రెస్ట్‌రూమ్‌లు వంటివికూడా ఏర్పాటుచేయాలని ఉన్నవాటిని ఆధునీకరించాలని కోరారు. దేశవిదేశాలనుంచి వచ్చే పర్యాటకులకు అనువైన వాతావరణం కల్పించాలని ఆయన కోరారు.

## రాజీనామా దిశగా ట్రూడో!

### సొంతపార్టీలోనే పెరుగుతున్న అసమ్మతి



**టొరంటో, జనవరి 6:** కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోపై దేశవ్యాప్తంగా ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోవడంతో లిబరల్‌పార్టీ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. దీనితో పార్టీ అధ్యక్షపదవికి రాజీనామాచేయాలని జస్టిన్ ట్రూడో భావిస్తున్నారని ఆదేశ అంతర్జాతీయ పత్రికలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే కన్సర్వేటివ్‌పార్టీ నేత పియర్రె పెయిలీవ్రే ప్రజాభిప్రాయ సర్వేల్లోట్రూడో కంటే చాలా ముందున్న సంగతి తెలిసిందే. ఇక పార్టీ పదవికి ట్రూడో తన రాజీనామాను ఎప్పుడు ప్రకటిస్తారనే అంశం కచ్చితంగా తెలియదని లిబరల్ నేతలు చెపుతున్నారు. పార్టీ కాకస్ మీటింగ్‌కు ముందే ఈప్రకటన రావచ్చున్న బలమైన అంచనాలున్నాయి. అయితేప్రధాని పదవికి రాజీనామాచేస్తారా లేదా కొత్తనేత ఎంపిక జరిగేవరకూ కొనసాగుతారా అనేది స్పష్టం కావడం లేదు. కొందరు నాయకులు కూడా ట్రూడోతో భేటీ అయ్యారు. తాను పార్టీకి రాజీనామా చేయకపోతే ఎంపీలే కాకస్ మీటింగ్‌లో తనను సాగనంపే అవకాశం ఉందని ఆయన బలంగా నమ్ముతున్నారు.



# బిదూరి వ్యాఖ్యలపై కన్నీరు పెట్టిన సిఎం అతిశి

**న్యూఢిల్లీ, జనవరి 6:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అతిశి నియోజకవర్గం కల్కాజీ నుంచి పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థి రమేష్ బిదూరి చేసిన వ్యాఖ్యలపై ఆప్ ముఖ్యమంత్రి అతిశి మొర్లేనా కన్నీటి పర్యంతమయ్యారు. బిజెపినేతల కుటిల రాజకీయాలు ఏస్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. గడచిన పదేళ్లుగా ఎంపిగా కొనసాగిన రమేష్ కల్కాజి నియోజకవర్గానికి ఏంచేసాడో చెప్పాలని ఆమె డిమాండ్ చేసారు. ఆయన చేపట్టిన పనులను చూపించి ఓట్లు అడగాలని నా తండ్రిని దూషించి ఓట్లు లబ్ధిపొందాలనుకోవడం భ్రమ మాత్రమేనన్నారు. రమేష్ వ్యాఖ్యలపై స్పందించిన అతిశి మహిళలపట్ల బిజెపినేతల వైఖరి ఏమిటో తెలియజేస్తోందన్నారు. రమేష్ బిదూరి తన ప్రచారంలో అతిశి తన ఇంటిపేరును మర్లేనా నుంచి సింగ్‌కు మార్చేసుకుందని ఎద్దేవా చేసారు. కొంతకాలం క్రితమే తన ఇంటిపేరును అతిశి వదులుకున్నారు. ఈ మర్లేనా తన ఇంటిపేరును సింగ్‌గా మార్చుకుని ఆ తర్వాత మళ్లీ మార్చేసుకుందని అన్నారు. కేజ్రీవాల్ అయితే కాంగ్రెస్‌తో వెళ్లే ప్రసక్తిలేదని తన పిల్లలమీద ప్రమాణంచేసాడని, మరోపక్క మర్లేనా తండ్రులను మార్చేస్తోందని, గతంలో ఆమె మర్లేనాగా ఉందని, ఇపుడు ఆమె సింగ్ అయిందని ఇదీ వారి వ్యక్తిత్వం అని రమేష్ బిదూరి విమర్శలు చేసారు. అంతేకాకుండా అతిశి మర్లేనా కుటుంబం అప్జల్‌గురుకు విధించిన మరణశిక్షపై క్షమాభిక్ష ప్రసాదించాలని పిటిషన్ వేసారని, అనేక మంది భారతీయ సైనికుల మృతికి కారణమైన ఉగ్రవాదికి క్షమాభిక్ష పెట్టాలని కోరిన వ్యక్తుల కుటుంబ ప్రతినిధి నేడు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. ఢిల్లీప్రజలు ఇపుడు ఎవరికి ఓటు వేయాలో వారే నిర్ణయించుకోవాలన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా మెరిపిస్తానని చెప్పారు. అంతేకాకుండా తానుచేసిన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ గతంలో లాలూప్రసాద్ యాదవ్ హేమమాలిని నుద్దేశించి చేయలేదా అంటూ ఎదురు ప్రశ్నలు వేసారు. ఎవరైనా తన వ్యాఖ్యలకు నొచ్చుకుని ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రమేష్ బిదూరి వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం యువజన కాంగ్రెస్ కార్య కర్తలు పెద్ద సంఖ్యలో బిదూరి నివాసం వద్దకు చేరి నిరసన ప్రదర్శన చేసారు. బిదూరి నేమ్‌ప్లేట్‌పై నల్లటరంగును పోసారు. ప్లకార్డులతో పెద్ద పెట్టున నిరసన నినాదాలు చేసారు.

గతంలో బిఎస్‌పి ఎంపి డానిష్ ఆలీపైనా ఇదే విధంగా వ్యాఖ్యలు చేసి వివాదాస్పదుదయ్యారు. ఒక పార్లమెంటు సభ్యుడికి ఈ వైఖరి తగదని అన్ని పార్టీలనుంచి భారీ విమర్శలు వచ్చాయి.

## తూర్పు సముద్రంలోకి ఉత్తర కొరియా క్షిపణుల ప్రయోగం

**సియోల్, జనవరి 6:** ఉభయ కొరియా దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రికత్తలతో వారి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. దీనికితోడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన చర్యలతో దక్షిణ కొరియాను కవ్విస్తున్నారు. ప్రస్తుతం దక్షిణ కొరియాలో రాజకీయ గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులు తెలుసుకోవడానికి అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ సమయంలో ఉత్తర కొరియా తూర్పు సముద్రంలోకి బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా పేర్కొంది.

2025లోనూ ఉత్తర కొరియా ఆయుధ పరీక్షలను కొనసాగిస్తోందని ద సౌత్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ తెలిపారు. అయితే ఎన్ని క్షిపణులు ప్రయోగించింది, అవి ఎంత దూరం వెళ్లింది మాత్రం స్పష్టంగా వెల్లడించలేదు. దేశంలో తలెత్తిన రాజకీయ సంక్షోభం, ఉత్తర కొరియా నుంచి అణుముప్పు, ఇతర అంశాలపై ఆంటోని బ్లింకెన్‌తో దక్షిణ కొరియా చర్చిస్తున్న



సమయంలో క్షిపణి ప్రయోగాలు జరగడం గమనార్హం. ఈ ప్రయోగాలను జపాన్ కూడా ధ్రువీకరించింది.

ఉభయ కొరియా దేశాల మధ్య ఎన్నో యేళ్లుగా ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. గతేడాది బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం, వరుసగా పాంగ్యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడం, చెత్త బెలూన్లు పంపడం వంటి కిమ్ కవ్వింపు చర్యలతో రెండు కొరియా దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దిగజారాయి.

## బంగ్లాదేశ్ మాజీ పిఎం హసీనాపై రెండో అరెస్టు వారెంట్



**ఢాకా, జనవరి 6:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసిటి) సోమవారం మరో వారెంట్ జారీ చేసింది. ఆమెతోపాటు మరో 12 మంది పేర్లను కూడా దీనిలో చేర్చింది. దేశంలో పలువురి అదృశ్యాలు, హత్యలకు సంబంధించి ఈ వారెంట్ జారీ అయింది. వారిని కోర్టు ఎదుట ప్రవేశపెట్టడానికి ఫిబ్రవరి 12వ తేదీ వరకు గడువు విధించింది. హసీనా రక్షణ సలహాదారు మేజర్ జనరల్ (రిటైర్డ్) తారిక్ అహ్మద్ సిద్ధిఖీ, మాజీ ఐజి జెనజీర్ అహ్మద్, మాజీ నేషనల్ టెలికమ్యూనికేషన్ మానిటరింగ్ సెంటర్ డిజి జియావుల్ అహ్‌సాన్ వీరిలో ఉన్నారు. హసీనా భారత్‌కు వెళ్లిపోయిన నాటి నుంచి ఆమెపై జారీ అయిన రెండో వారెంట్ ఇది. తాజాగా వారెంట్ జారీ చేసిన ఐసిటి తర్వాత ఇంటర్‌పోల్ సాయం కూడా కోరింది. హసీనాపై తొలి వారెంట్ గతేడాది అక్టోబరులో జారీ అయింది. దీనిలో ఆమెతోపాటు 45 మందిని నిందితులుగా చేర్చారు. నాడు నవంబరు 18 నాటికి తమ ఎదుట హాజరుపర్చాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ, అవి అమలు కాలేదు.

విద్యార్థి ఉద్యమం ముగిసిన తర్వాత కొత్తగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఓ హామీ ఇచ్చింది. ఉద్యమంలో ఆందోళనకారుల ప్రాణాలు తీసిన వారిని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఎదుట హాజరుపరుస్తామని పేర్కొంది హసీనా దేశం వీడిన తర్వాత హింస చెలరేగడంతో బంగ్లాదేశ్‌లో దాదాపు 230 మంది ప్రాణాలు కోల్పోయారు. జూలై మధ్యలో విద్యార్థి ఉద్యమం ప్రారంభం నుంచి చూస్తే దాదాపు 600 మంది ప్రాణాలు కోల్పోయారు.

### ఇతర దేశాల రాజకీయాల్లో ఎలాన్ మస్క్ జోక్యం

## నార్వే ప్రధానమంత్రి జోనాస్ తీవ్ర ఆక్షేపణ

**ఓస్లో, జనవరి 6:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వివిధ దేశాల రాజకీయాల గురించి తన అభిప్రాయాలు తెలియజేస్తుంటారు. ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంతో కీలక పాత్ర పోషించారు. తాజాగా బ్రిటన్ రాజకీయాల వైపు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నార్వే ప్రధాని జోనాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రపంచ కుబేరుడు, ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ అమెరికా బయటి దేశాల రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. తన సామాజిక మాధ్యమాన్ని విస్తృతంగా వినియోగించుకునే సౌలభ్యం మస్క్‌కు ఉంది. ఆయన దగ్గర ఆర్థిక వనరులు భారీ స్థాయిలో ఉన్నాయి. అలాంటి వ్యక్తి ఇతర దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం మంచి పరిణామం కాదు' అని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నార్వే రాజకీయాల్లో మస్క్ జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటే.. అన్ని పక్షాలకు చెందిన నాయకులంతా కలిసికట్టుగా ఆయన ప్రయత్నాలకు దూరంగా ఉండాలన్నారు.



ఇటీవల కాలంలో మస్క్ బ్రిటన్ రాజకీయాల గురించి ఎక్కువగా స్పందిస్తున్నారు. అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ విపక్షం రీఫామ్ యుకెకు మద్దతు తెలుపుతున్నారు. ఆ పార్టీకి భారీగా విరాళం ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆ పార్టీ నేతగా ఎవరు ఉండాలో కూడా తాజాగా మస్క్ పోస్టు పెట్టారు. రిఫామ్‌యుకెను నడిపించే సామర్థ్యం లేనందున నైజెల్ ఫరేజ్ ఆ పదవి నుంచి దిగిపోవాలని, జైలులో ఉన్న బ్రిటిష్ ఆందోళనకారుడు టామీ రాబిన్‌సన్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నాడు.

## ఇరు రాష్ట్రాల సరిహద్దు వివాదంలో మృతదేహం

**న్యూఢిల్లీ, జనవరి 6:** పోలీసుల నిర్వాకం వల్ల రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి మృతదేహం కొన్ని గంటలపాటు రోడ్డుపైనే ఉన్న హృదయవిదారక ఘటన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన ప్రకారం రాహుల్ అహిర్వార్ అనే వ్యక్తి ఉపాధికోసం ఢిల్లీకి బయలుదేరి వెళుతుండగా మధ్యప్రదేశ్‌లోని హర్పాల్‌పూర్ పోలీసుస్టేషన్ పరిధిలో ఓ వాహనం ఢీకొని చనిపోయాడు. దీన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ పోలీసులు ప్రమాదాన్ని పరిశీలించి ఇది మధ్యప్రదేశ్ పరిదిలోకి వస్తుందని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రమాదం జరిగిన ప్రాంతం ఉత్తరప్రదేశ్‌లోని మహోబ్‌కాంత్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని మధ్యప్రదేశ్ పోలీసులు కూడా అక్కడి నుంచి వెళ్లిపోయారు. పోలీసుల తీరుతో ఆగ్రహించిన స్థానికులు రోడ్డుని దిగ్బంధించి ఆందోళన చేపట్టారు. పోలీసులపై ఉన్నతాధికారులు కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎట్టకేలకు నాలుగు గంటల తర్వాత ఘటనాస్థలానికి తిరిగి వచ్చిన మధ్యప్రదేశ్ పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు.

07-01pg6exHMNWJQEP.qxd:07-01pg6exHMNWJQEP.qxd 01/01/01 9:07 AM Page 1



# సమర్థవంతంగా శాప్ విధులు ప్రణాళికాబద్ధంగా క్రీడల అభివృద్ధి

## శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



క్రీడాశాఖాధికారులతో శాప్ ఛైర్మన్ సమావేశం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** సమర్థవంతంగా శాప్ విధులు నిర్వహిస్తూ ప్రణాళికాబద్ధంగా క్రీడల అభివృద్ధి చేస్తామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టం చేశారు. సోమవారం శాప్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో శాప్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శాప్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడాభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయా జిల్లాల్లో శాప్, ఖేలో ఇండియా, కేంద్రప్రభుత్వ నిధులతో చేపడుతున్న మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, క్రీడావికాస కేంద్రాలు, స్పోర్ట్స్ ఎరీనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. క్రీడాభివృద్ధి పనులకు సంబంధించి పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నివేదించాలన్నారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలపై దృష్టి సారించాలని, ఆయా జిల్లాల్లో జరుగుతున్న పనుల విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్స్, ఖేలో ఇండియా గేమ్స్, ఏషియన్ గేమ్స్ నిర్వహించే విధంగా ఆయా జిల్లాల్లో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. క్రీడాకారులకు మెర్కుగైన వసతులు కల్పించడం మనందరి బాధ్యతని గుర్తు చేశారు. ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులను తయారు చేయడమే సీఎం చంద్రబాబునాయుడు గారి ఆశయమన్నారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా సమష్టి కృషితో పనిచేయాలని ఆయన సూచించారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడా సంఘాలు, శాప్ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుని క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటునందించాలన్నారు.

# ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై సమగ్ర వివరాలను అందించాలి

## - అధికారులను కోరిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా



**ఒంగోలు, ప్రభాతవార్త :** ఎస్సీ ఉపకులాల వారీగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన గణాంకాలతో సమగ్ర వివరాలను అందించాలని ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను కోరారు. ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లాకు సంబంధించి ఎస్సీలలోని ఉపకులాల వారీగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లాలోని ఎస్సీ ప్రజల గణాంకాలను ఏకసభ్య కమిషన్ ఛైర్మన్‌కు వివరిస్తూ, పూర్వపు ప్రకాశం జిల్లాలో మొత్తం 56 మండలాలు ఉన్నాయని, అందులో ప్రస్తుత ప్రకాశం జిల్లాలో 38 మండలాలు, బాపట్ల జిల్లాలో 13 మండలాలు మరియు నెల్లూరు జిల్లాలో 5 మండలాలు ఉన్నాయని వివరించారు. 2011 జనాభా గణన ఆధారంగా పూర్వపు ప్రకాశం జిల్లాలో జనాభా మొత్తం 33,97,448 కాగా, అందులో ఎస్సీ జనాభా మొత్తం 7,87,861 ఉన్నారని వివరించారు. అందులో పురుషులు 3,97,242, స్త్రీలు 3,90,619 ఉన్నారు. ఎస్సీ అక్షరాస్యత జనాభా మొత్తం 4,10,946 కాగా, అందులో పురుషులు 2,40,551, స్త్రీలు 1,70,395 ఉన్నారన్నారు. ఎస్సీ అక్షరాస్యత శాతం మొత్తం 59.75శాతం కాగా, అందులో పురుషుల శాతం 69.50శాతం, స్త్రీల శాతం 49.86 శాతంగా ఉందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఏకసభ్య కమిషన్ పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికారుల నుండి సేకరించిన సమాచారం ప్రకారం ఉద్యోగులలో ఎస్సీలోని అన్ని ఉప కులాలు కలిపి మొత్తం 36,669 మంది ఉన్నారని, అందులో మాలకులముల్లో 21,739, మాదిగ కులములో 14,770 మరియు ఇతర ఉపకులాలు 160 మంది ఉన్నారని వివరించారు. రాజకీయంగా మున్సిపాలిటీలలో మాల కులంలో 23 మంది, మాదిగ కులంలో 13 మంది వివిధ పదవులలో ఉన్నారని, అలాగే పంచాయతీలలో మాల కులములో 1,386 మంది, మాదిగ కులములో 1,867మంది, ఇతర ఉప కులాల్లో 5 మంది వివిధ పదవులలో ఉన్నారని జిల్లా కలెక్టర్, కమిషన్‌కు వివరించారు. ఇంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రభుత్వం ఎస్సీ ఉప కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనానికి ఏర్పాటు చేసిందన్నారు.

# విద్యుత్‌ఛార్జీల ప్రతిపాదనలపై నేటి నుండి ప్రజాభిప్రాయసేకరణ

**తిరుపతి,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్‌పిడిసిఎల్)2025-26 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై జనవరి 7నుండి 10వరకు నాలుగురోజులు ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఏపిఈఆర్‌సి)బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని జనవరి 7,8,,10తేదీల్లో పలుచోట్ల నిర్వహిస్తుందన్నారు. జనవరి 7,8తేదీల్లో రెండురోజులు విజయవాడలోని ఎ కన్వేన్షన్ సెంటర్‌లో, 10వతేదీ కర్నూలులోని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఈ మూడురోజుల్లో ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నేరుగా, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వినియోగదారులు, అభ్యంతరదారులు తమ సూచనలు, అభ్యంతరాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఏపిఇఆర్‌సి ఛైర్మన్ ఇన్‌ఛార్జి ఠాకూర్ రామ్‌సింగ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అభ్యంతర దారులు తమకు సమీపంలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయాల నుండిగానీ, డివిజనల్ కార్యాలయాల నుండి టారిఫ్ ప్రతిపాదనలపై అభిప్రాయాలను తెలియజేయవచ్చని తెలిపారు. వినియోగదారుల తమ మొబైల్/ట్యాబ్, ల్యాప్టాప్, డెస్క్‌టాప్‌లలో హెచ్‌టిటిపిఎస్://ఎలివీవెంట్స్.కామ్/ఏపిఇఆర్‌సి పబ్లిక్‌హియరింగ్ లింక్ ద్వారా ఈ కార్యక్రమం ప్రత్యక్షప్రసారాన్ని వీక్షించవచ్చన్నారు.

# రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీకి సమాయత్తమవుతున్న ప్రభుత్వం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయుల బదిలీకి చర్యలు చేపట్టేందుకు సమాయత్తమవుతుంది. రాష్ట్రంలో టీచర్ల బదిలీల ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యల నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా అడుగులేస్తోంది. ఇందులో భాగంగా త్వరలో అసెంబ్లీలో ఓ చట్టం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందాక ఇక ఏటా వేసవిలో టీచర్లను బదిలీ చేస్తారు. అయితే ఇందుకు ప్రస్తుతం ఉన్న బదిలీల నిబంధనలే వర్తింపచేస్తారు. రాష్ట్రంలో విద్యాసంస్థల్ని గాడిన పెట్టేందుకు పలు సంస్కరణలు అమలు చేస్తున్న కూటమి సర్కార్ ఇందులో అత్యంత కీలకమైన టీచర్ల బదిలీల వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుంటోంది. ఇప్పటివరకూ టీచర్ల బదిలీలు ఎప్పుడు జరుగుతాయో తెలియక గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రభుత్వాలు హఠాత్తుగా టీచర్ల బదిలీలు చేపట్టడం లేదా పూర్తిగా వదిలేయడం చేయడం వల్ల స్కూళ్లలో విద్యాబోధన దెబ్బతింటోంది. దీంతో టీచర్ల బదిలీలకు ఓ చట్టం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా జరుగుతున్న టీచర్ల బదిలీలతో ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారంగా ఇకపై వేసవిలోనే ఈ బదిలీలు ఉండేలా చేసేందుకు ప్రత్యేక చట్టం చేయబోతున్నారు. ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాలతో విద్యామంత్రి నారా లోకేష్ ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు. అనంతరం వారం రోజుల్లో ముసాయిదా చట్టం తీసుకురావాలని నిర్ణయించారు. ఇది వచ్చాక దీనిపై తిరిగి టీచర్లతో పాటు భాగస్వాములందరి నుంచి అభిప్రాయాలు తీసుకుంటారు. అనంతరం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో ప్రవేశపెడతారు. ఈ చట్టం అమలులోకి వస్తే ఇకపై ఏటా వేసవిలో మాత్రమే బదిలీలు జరుగుతాయి. అలాగే తప్పనిసరి బదిలీలకు టీచర్లకు 8 ఏళ్ళ, ప్రధానోపాధ్యాయులకు 5 ఏళ్ల సర్వీసును ప్రామాణికంగా తీసుకుంటారు. ఏటా మే 31వ తేదీని కటాఫ్ తేదీగా పరిగణించి సర్వీసును లెక్కిస్తారు. అయితే ఈ బదిలీలకు విద్యా సంవత్సరాలను బదిలీలకు ప్రామాణికంగా తీసుకోవాలని టీచర్లు కోరుతున్నారు.

# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరిగేలా నిబంధనలు సరళతరం: మంత్రి పి.నారాయణ

## - బిల్డర్లు, డెవలపర్లు నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలి



రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి నారాయణ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న దృశ్యం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రి పి.నారాయణ రెరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమన్నారు..దానికనుగుణంగానే నిబంధనలు సరళతరంమంత్రి నారాయణ చేస్తున్నామన్నారు విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్ లో ఉన్న రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి,రెరా ఛైర్మన్ కన్నబాబు,రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.క్రెడాయ్,నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు,డెవలపర్లు,ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు...ప్రతి దరఖాస్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు మంత్రి...ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

రెరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తురాదులను వేధింపులకు గురి చేస్తున్నట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.

# నగరంలో యువకుడి దారుణ హత్య

**నెల్లూరు క్రైం, జనవరి 6, ప్రభాతవార్త :** చిన్నపాటి వివాదం చిలికి చిలికి ముదిరి ఒక యువకుడి ప్రాణం పోయేలా చేసింది. వేదయపాలెం స్టేషన్ పరిధిలోని కొండాయపాలెం వద్ద సోమవారం తెల్లవారుజాము సమయంలో గంటా అభిషేక్ (22) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వేదయపాలెం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు గంటా ఉదయ్ కుమార్, గంటా అభిషేక్‌లు అన్నదమ్ములు. వీరి నివాసం పక్కనే గంప దాసు అతని కుటుంబ సభ్యులు నివసిస్తుంటారు. మద్యానికి బానిసైన దాసు తరచూ వీధిలో గట్టిగట్టిగా కేకలు వేస్తూ ఉంటాడు. ఈ కోవలోనే ఆదివారం అర్ధరాత్రి దగ్గరగా కేకలు వేస్తున్న దాసును ఉదయ్ కుమార్ మందులించాడు. ఈ సమయంలో వారి మధ్య మాట పెరిగి స్వల్ప ఘర్షణకు దారి తీసింది. అప్పటికి సద్దుమణిగినట్లు కనిపించినప్పటికీ దాసు తన బంధువులైన శ్రీనివాసులు, శ్రీకాంత్ లను వెంటపెట్టుకొని వచ్చి వారితో పాటు అక్కడే ఉన్న తన అత్త, భార్యలతో కలిసి మారణాయుధాలతో ఉదయ్ కుమార్ అభిషేకు, వారి స్నేహితుడు ప్రవీణ్ కుమార్ పై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్ర గాయాల పాలైన అభిషేక్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయ్ కుమార్ కు స్వల్ప గాయాలు కాగా తీవ్ర గాయాల పాలైన ప్రవీణ్ కుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# భక్తుల ఆరోగ్యభద్రతే టిటిడి ప్రథమ లక్ష్యం

## - అదనపు ఇఒ చౌదరి

**తిరుమల.జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే యాత్రికుల ఆరోగ్యభద్రతకు భరోసా కల్పించడం టిటిడి ప్రథమ లక్ష్యమని ,తిరుమలలోని హోటళ్ళ యజమానులు భక్తులకు నాణ్యతాప్రమాణాలతో ఆహారం అందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి చెప్పారు. హోటళ్ళ యజమానులతో సోమవారం సాయంత్రం తిరుమలలో సమావేశం నిర్వహించారు. తిరుమలలోని అన్ని హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు నాణ్యత,పరిశుభ్రత, శుచికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, దుకాణాదారులందరికీ ఎన్ఓసి



జాబితా సిద్ధంచేయాలని, చెక్‌లిస్ట్ ఇవ్వాలని అన్నారు. యాత్రాకుల భద్రతే ప్రధాన అజెండాగా టిటిడి ఖ్యాతిని నిలబెట్టాలని వెంకయ్యచౌదరి పునరుద్ఘాటించారు.

# పుస్తకం పఠనం ద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సిద్ధిస్తుంది

## మంత్రి కందుల దుర్గేష్





పుస్తక ప్రియుల పాదయాత్రలో మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** పుస్తక పఠనం ద్వారా సంపూర్ణ విజ్ఞానం వస్తుందని, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సిద్ధిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.గత అయిదురోజులుగా విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహిస్తోన్న 35వ పుస్తక మహోత్సవాన్ని సోమవారం మంత్రి దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా చెరుకూరి రామోజీరావు పేరుతో ఏర్పాటు చేసిన సాహిత్య వేదికపై పుస్తకంతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. అంతకుముందు సిద్ధార్థ కళాశాల ప్రాంగణం నుండి ఇందిరాగాంధీ స్టేడియం వరకు కొనసాగిన పుస్తక ప్రియుల పాదయాత్రలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. పుస్తక పాదయాత్రలో పాల్గొన్న తొలి మంత్రిని అని చాలా మంది అన్నారని తెలుపుతూ బయటి ప్రపంచానికి పుస్తక పఠన ఆవశ్యకతను తెలిపేందుకు నడవడం తన విద్యుక్త కర్తవ్యమన్నారు. తద్వారా పుస్తక పఠనంపై పలువురికి ఆసక్తి కలుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పుస్తక పఠనం తగ్గిపోతున్న క్రమంలో ముప్పును గ్రహించి రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో పుస్తక మహోత్సవం నిర్వహించాల్సిన అవసరం ఉందన్న మంత్రి దుర్గేష్ తక్షణమే ఆ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. భాష, కళలు, సంస్కృతి పట్ల ప్రత్యేక అభిమానమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో భాషా వికాసం, కళా, సాంస్కృతిక వికాసం, పుస్తక వికాసం జరుగుతుందని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు. ఇందుకు ప్రతి ఒక్కరం సహకరిద్దామని పిలుపునిచ్చారు.అద్భుతంగా చదివే లక్షణమున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కు పలు పుస్తకాలు బహుకరించి ఘనంగా నిర్వాహకులు సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పుస్తక మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో, వస్తున్న సాంకేతిక విప్లవంలో కంప్యూటర్లు, ఫోన్లు తదితర పరికరాల రూపంలో ప్రపంచం అరచేతిలో ఆవిష్కరించబడుతోందన్న మాట వాస్తవమన్నారు. అయినప్పటికీ ఏదేని ఒక విషయానికి సంబంధించిన సమగ్ర సమాచారం రావాలన్నా, పూర్వాపరాలు తెలియాలన్నా, విశ్లేషించాలన్నా, సంపూర్ణ అవగాహన కల్పించే విషయంలో పుస్తకాన్ని తలదన్నే పరికరం రాలేదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. నూటికి నూరు శాతం పుస్తకాలు బాగా చదివే వారికి సంపూర్ణ విజ్ఞానం వస్తుందన్నారు. ఏ రంగంలోని వ్యక్తులైనా పుస్తకాలు బాగా చదివి ఉంటే వారి విజ్ఞానం, సమస్యను గ్రహించే పద్ధతి, ఆ సమస్యకు పరిష్కారం చూపించే నేర్పు భిన్నంగా ఉంటుందని ఉదహరించారు. పుస్తకాలు బాగా చదివే వ్యక్తులు అద్భుతంగా రాణించారని పేర్కొన్నారు. ఉదాహరణకు తానే పుస్తకాలు చదవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకున్న విషయాన్ని విద్యార్థులకు వివరించారు. పుస్తక పఠనం మానేస్తే చరిత్ర సమాప్తమవుతుందని, పుస్తక పఠనం కొనసాగించడం ద్వారా చరిత్ర అంతకంతకూ పెరుగుతుందని తెలిపారు. పుస్తక పఠనానికి వయసుతో సంబంధం లేదన్నారు. డిజిటల్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ విద్య అవసరమే కానీ వాటితో పాటు పుస్తకపఠనం అలవరుచుకోవాలని, ఆకలింపు చేసుకునే విధానాన్ని అలవరుచుకోవాలని తద్వారా భవిష్యత్ లో ఏ రంగంలోనైనా నాయకత్వ లక్షణాలు పుణికిపుచ్చుకున్న వాళ్లవుతారని తెలిపారు.భవిష్యత్ లో ఏదేని కంపెనీలో ఉద్యోగం కోసం వెళ్లినప్పుడు గ్రూప్ డిస్కషన్ అనే ప్రక్రియలో ఏదైనా విషయాన్ని చెప్పదలుచుకుంటే కచ్చితంగా పుస్తకం చదివిన నేపథ్యం ఉంటేనే రాణించగలుగుతారన్నారు. వ్యక్తిత్వాన్ని నిర్మించే పుస్తకాలు చదవడం ద్వారా ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని సూచించారు. దేశాన్ని ఉత్తమంగా మలుపుతిప్పే పౌరులుగా ఎదగాలన్నదే తమ కోరిక అని మంత్రి పేర్కొన్నారు.

# ప్రధాని మోడీ పర్యటనలకు వందల కోట్లు వృథా!

## రాష్ట్రానికి ప్రధాని ఏం చేశారు?: పిసిసి ఉపాధ్యక్షుడు శివాజీ

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన కోసం రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తగలేస్తోందని ఏపీసీసీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ ఆరోపించారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగుల జీతాలకే డబ్బులు లేవంటూనే రాష్ట్రానికి ఏ ఒక్క మేలు చేయని మోదీ మెప్పు కోసం సీఎం, డిప్యూటీ సీఎంలు వెంపర్లాడటం దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకించి ఉత్తరాంధ్ర ప్రజానీకానికి మోదీ ఏం ఒరగబెట్టబోతున్నారు? ఓ పక్క ఆంధ్రులకు గర్వకారణమైన వేలాదిమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధిగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు సంస్థలకు దోచిపెట్టడానికి సిద్ధపడుతూ... అనకాపల్లి జిల్లాలో మరో స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం నయవంచన తప్ప మరొకటి కాదు. జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, ముడిసరుకు కొరతతో ఉత్పత్తి తగ్గిందని, ప్లాంట్ దివాలా తీసే స్థాయిలో ఉందని, కేంద్రం తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాలని విశాఖ స్టీల్ కార్మికులు 1400 రోజులుగా ఉద్యమాలు చేస్తుంటే... ముఖ్యమంత్రి చంద్రబాబు గారు మోదీతో మిట్టల్ స్టీల్ గురించి చర్చించడం మన దౌర్భాగ్యం. మిట్టల్ పెట్టబోయే ప్లాంట్ కి ఇనుప ఖనిజం కొరత లేకుండా చూడాలట. ఇదెక్కడి న్యాయం? విశాఖ స్టీల్‌కు సొంత గనులు ఇవ్వాలని ఏన్నాడైనా డిమాండ్ చేశారా? విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు, రైతుల నుంచి సారవంతమైన భూములను కొట్టేసేందుకు కుట్రలు జరుగుతున్నాయి. మోదీకి అనుకూల కార్పొరేట్ సంస్థలకు చౌకగా అమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయి. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ లేదంటూనే రూపాయి సహాయం చేయకుండా ప్లాంట్ ను చంపేసే కుట్ర కేంద్రం చేస్తూనే ఉంది. 243 మంది పనిచేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్ కు రూ.15వేల కోట్ల సహాయం అందించిన మోదీకి .. 26 వేల మంది పనిచేసే విశాఖ స్టీల్ ను ఆదుకోవడానికి మనసు రావడంలేదు. ఇద్దరు ఎంపీలున్న జేడీఎస్ పార్టీ రూ.15వేల కోట్లు నిధులు రాబట్టుకుంటే.. ఢిల్లీలో ఎన్డీఏ సర్కారు ఏర్పాటు కు కారణమైన టీడీపీ జనసేన పార్టీలు మోదీకి సలాం కొట్టడం మన దౌర్భాగ్యం. 18 మంది ఎంపీలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నారు. ఇది నిజంగా సిగ్గు చేటు.

# పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అమరావతి చాప్టర్ నూతన అధ్యక్షురాలిగా డా. జి అనిత

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా - అమరావతి చాప్టర్‌కు నూతన ఛైర్మన్ గా అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్, నాగార్జున యూనివర్శిటీ ఎన్నికైనారు. డా. జి. అనిత, సోమవారం ఆన్ లైన్ పద్దతిలో జరిగిన పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అమరావతి చాప్టర్ సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది.ఈ ఎన్నికల్లో డా. జి. అనిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి వై బాబ్జీ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన పి ఆర్ యస్ ఐ అమరావతి చాప్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో జె రాజేంద్ర కుమార్( కె యల్ యూనివర్శిటి) వైస్ ఛైర్మన్ గా, కౌటిల్య సోషియో పొలిటికల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారుకందాడై పార్థసారధి కార్యదర్శిగా ఎంపికయ్యారు. కార్పొరేట్ కమ్యూనికేషన్స్, డివిజనల్ మేనేజర్, పి బషీర్ జాయింట్ సెక్రటరీగా, , రీసెర్చి స్కాలర్, నాగార్జున యూనివర్శిటీ వారు కోశాధికారిగా ఓలివా ఎరమల ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మధురవాణి, రవిశంకర్, శయన శుశీల్ కుమార్ డా. టైటస్ నిర్మల్ కుమార్ ఎన్నికయ్యారు ఇక ఫౌండర్ ఛైర్మన్, అమరావతి చాప్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ వియస్ ఆర్ నాయుడు సలహాదారుగా నియమితులైనారు. నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వి యస్ ఆర్ నాయుడు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రాజధాని క్షేత్రంలో పి ఆర్ యస్ ఐ చాప్టర్ ప్రారంభం నుండి నేటి వరకూ ఎంతో పురోగతి సాధించిందని తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించామని అయితే కోవిడ్ కారణంగా ఏర్పడిన ఇబ్బందులతో పురోగతి లో కొంత వెనుకబడ్డామని వివరించారు. నూతన కార్యవర్గ సభ్యులు పి ఆర్ యస్ ఐ ను సరికొత్త శిఖరాలను చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, వాణిజ్య సంస్థలలో పి ఆర్ ప్రాముఖ్యత పెంచేందుకు కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.

# దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి

**ఇంద్రకీలాద్రి, జనవరి 6, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్ హరినాథ్ దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116లను సోమవారం విజయవాడకు చెందిన మార్తి అలేఖ్య పేరిట విరాళంగా మార్తి రామబ్రహ్మం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం హైదరాబాద్‌కు చెందిన శ్రీ తుంబుర సంగీతాలయం ఆచార్యులు దుర్గామైత్రేయి నేతృత్వంలో అలివేణి, రేఖ, వాణి, అరుణ, రేణుక, వీణ, పద్మావతి లు వక్రతుండ మహాకాయ, గణేశ రారావేణు, తందనాన, మహాకనకదుర్గ, శ్యామలేమీనాక్షి, నిత్యానందకరి, నీలకందర దేవ, వరలీల గాన, తలంబ్రాల, దేవదేవ లకు అద్భుత వీణానాదంపై పలికించి దుర్గమ్మవారికి నీరాజనాలందించారు.



హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# ప్రజాసేవే ముఖ్యం.. పదవులు కాదు

## - ప్రజలకు సరైన సేవ అందించలేక వైదొలిగా - మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి

**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త:** రాజకీయాలలో పదవులు శాశ్వతం కాదని, ప్రజా సేవ చేస్తేనే ప్రజ గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకోవచ్చని మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ, నెల్లూరు జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తన హయాంలో నెల్లూరు జిల్లాలో అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలను వివరించారు. నెల్లూరులోని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశానని, ఆత్మకూరులో వంద పడకల ఆసుపత్రి, రెండు రెవెన్యూ డివిజన్లతో పాటు జిల్లాలో రెండు మున్సిపాలిటీల స్థాపనలను ఆయన ప్రస్తావించారు. నేను ముఖ్యమంత్రి హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీ, ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. పదవులు పొందడం, కోల్పోవడం నుదుటి రాతే తప్ప మన చేతుల్లో లేదని, పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని ఆయన అన్నారు. తనకు ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే సీటు ఇవ్వబోతున్నారన్న ప్రచారాన్ని ఖండించారు. తన హోదాకు తగిన ప్రశ్నలు అడగాలని సూచించారు. జీవితంలో ఏ పదవి శాశ్వతం కాదు, కేవలం మాజీ అనేది మాత్రమే శాశ్వతం అని చమత్కరించారు. తగిన సమయంలో బీజేపీ నాయకులుగా ప్రజల ముందుకు వస్తామని, జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్ విభజన త్వరలోనే జరగనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. కృష్ణా జిలాల విషయంలో గతంలోనే చంద్రబాబును కలిసి చర్చించానన్నారు. నేను ముఖ్యమంత్రి పదవి ఎవరిని అడగలేదని, దాని కోసం ఎవరికి కప్పు టీ కూడా ఇవ్వలేదని నల్లారి తెలిపారు. పదవి వచ్చినప్పుడు ప్రజలకు ఎలా మేలు చేయాలనేది ఆలోచించాలని, ప్రజలకు మేలు చేయాలనే తలంపుతోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని ఆయన ఉద్ఘాటించారు. పార్టీ బాగుంటుందని అనేక సార్లు అధిష్టానానికి వారు పెడచెవిన పెట్టారన్నారని, వాళ్లు వినకపోవడంతోనే నేను మీడియా ముందుకు వచ్చానని కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. నరేంద్ర మోడీని మూడు నెలల ముందు కలిసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని ఆయన తెలియజేశారు. ఇప్పటికి కృష్ణా జలాలకు సంబంధించి ఇరు రాష్ట్రాలకు సమస్య ఉందని, ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం ఒక వరమని చెప్పారు. పోలవరం పనులను త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. 23 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల 20వేల ఎకరాల కొత్త ఆయకట్టు, 900 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి పోలవరంతోనే సాధ్యం అవుతుందని అన్నారు. పక్క రాష్ట్రాలతో త్వరగా ఒప్పందాలు పూర్తి చేసుకోవాలని, కృష్ణా జలాల్లో ఏపీ, తెలంగాణాలకు జరిగిన అన్యాయంప నేను సీఎంగా ఉన్నప్పుడు సుప్రీంకోర్టులో స్టే తెచ్చానని, ఆ స్టే ఇప్పటికి అలాగే ఉందని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్ర ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసిక్టుగా కృష్ణా జలాల వినియోగంపై దృష్టి సారించాలని నల్లారి సూచించారు. అమరావతిని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఎంత వేగంగా అభివృద్ధి చేస్తే అంతకంటే వేగంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్దంగా ఉందన్నారు.

7-1P g7exHMNWJQE.qxd:7-1P g7exHMNWJQE.qxd 01/01/01 9:06 AM Page 1





క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి

## సామాజిక ఆలోచన విధానంలోను సృజనాత్మకత అత్యవసరం

### - క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటి

**విజయవాడ,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక ఆలోచన విధానంలోను సృజనాత్మకత అత్యవసరమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటి అన్నారు. వర్తమాన జీవన విధానంలో మార్పులకు అనుగుణంగా గతంలోని కళారూపాలకు, సాహిత్య ప్రక్రియలకు వర్తమానంలో దోహదపడే రీతిలో సృజన ఉండాలన్నారు. ఇవి భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయంగా ఉండాలన్నారు. కర్ణాటకలో పర్యటిస్తున్న తేజస్వి పొడపాటి కన్నడ కల్చర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ధరణిదేవి మాలగట్టి ఇతర జాయింట్ డైరెక్టర్స్ ,అకాడమీ ఛైర్పర్సన్స్ తో సమావేశమయ్యారు.

## బిఆర్ఎస్కు రూ.41 కోట్లు విరాళం ఇచ్చిన గ్రీన్కో కంపెనీ

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్రెడ్డి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ఫార్ములా–ఈ రేస్ స్పాన్సర్ కంపెనీ గ్రీన్ కో అనే కంపెనీ 41 కోట్లు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీఆర్ఎస్ పార్టీకి విరాళంగా ఇచ్చిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్రెడ్డి ఆరోపించారు. సోమవారం సిఎల్పిలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ దోపిడి ని కప్పిపుచ్చుకోవడం కోసం రైతు భరోసాపైన కేటీఆర్ తప్పుడు ప్రచారం చేసున్నడని ఆయన ఆరోపించారు. కేటీఆర్ అనే కేడి, 420 అని ఆయన ముఖ్యమంత్రి పదవికి కనీస మర్యాద ఇవ్వకుండా మాట్లాడుతున్నాడని అన్నారు. కెటిఆర్కు రైతులపై ప్రేమలేదు, ఫార్ములాఇ రేసు విచారణను పక్క దోవ పట్టించేందుకు రైతు ధర్నాలకు బిఆర్ఎస్ పిలుపునిచ్చిందని ఆయన విమర్శించారు. రాష్ట్రాన్ని పదేళ్ల ఆర్థికంగా నాశనం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతోనే రూ.12వేలు రైతు భరోసా కింద ఇస్తున్నామని తెలిపారు. రైతుబిడ్డ కావడంతోనే రైతులు రేవంత్రెడ్డికి అండగా నిలబడి ఆయనను ముఖ్యమంత్రి చేసుకున్నారని అన్నారు.

## అంబేద్కర్ను అవమానించిన కేంద్రమంత్రి అమిత్షా

### మాల సంఘాల జెఎసి ఛైర్మన్ చెన్నయ్య

### బిజెపి కార్యాలయాలను ముట్టడించిన నేతలు



**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాతను కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ను అవహేళన చేశారని, మంత్రిగా పార్లమెంటు సభ్యునిగా కొన సాగే నైతిక అర్హత లేదని తక్షణమే మంత్రి మండలి నుంచి వైదొలగాలని మాల సంఘాల జెఏసి ఛైర్మన్ జి చెన్నయ్య డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్లో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ను అవమానించిన తీరుకు నిరసనగా మాల సంఘాల జెఏసి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బిజెపి కార్యాలయాల ముట్టడిలో భాగంగా సోమవారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని మాల సంఘాల జెఏసి ఛైర్మన్ జి చెన్నయ్య నాయకత్వంలో పెద్ద ఎత్తున మాల సంఘాల నాయకులు కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అమిత్షా క్షమాపణ చెప్పే వరకు బిజెపిపై అంబేద్కర్ వాదుల పోరాటం కొనసాగుతుందన్నారు. బిజెపి అంబేద్కర్ను రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తుంటే కొందరు అంబేద్కర్ వాదులమని చెప్పుకునేవారు లోలోన సంకలు గుద్దుకుంటున్నారని వారి గొంతులు మూగబోయాయి ఎందుకని ఆయన ప్రశ్నించారు.




ప్రసంగిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ

## కల్లుగీత కార్మికుల హామీల అమలు కోసం 20న నిరసనలకు పిలుపు

### వృత్తి పెన్షన్ రూ.4 వేలు, ఎక్స్గ్రేషియా రూ.10 వేలకు పెంచాలి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 6, ప్రభాతవార్త:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పెద్దఎత్తున ఆందోళనలు చేయాలని నిర్ణయించినట్లు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ అన్నారు. ఇందులో భాగంగా ఈ ఈనెల 20 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసనలు చేయాలని సోమవారం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఎం.వి.రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచం పదివేల మందికి ఇచ్చారని మిగతా వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదం జరిగిన వారికి ఎక్స్గ్రేషియా నెల రోజుల లోపు ఇస్తామని చెప్పి సంవత్సరమైనప్పటికీ ఇవ్వలేదని వీటిని వెంటనే ఇవ్వాలన్నారు. నెక్లెస్రోడ్లోని నీరా కేఫ్ను టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని, నందనంలోని నీరా ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించి వారికి కూడా సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించి 22 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే ఆర్థిక సహాయం నిలిపివేశారని వాటిని కొనసాగించాలని అన్నా రు. వృత్తి పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 వేలకు పెంచుతామని, ద్విచక్ర వాహనాలు ఇస్తామన్న ఎన్నికల హామీని అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 20న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తామని అన్నారు.

# బిజెపి, కాంగ్రెస్లకు సైతం గ్రీన్కో ఎన్నికల బాండ్లు

### బిఆర్ఎస్కు ఇచ్చిన రూ.41 కోట్ల విరాళం క్విడ్ప్రోకో అంటూ సర్కారు ఆరోపణలు : మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణలో ఫార్ములా ఈ-రేస్ కేసులో మరో ట్విస్ట్ నెలకొంది. ఈ కేసుకు సంబంధించి సంచలన విషయాలను తెలంగాణ సర్కార్ బయటపెట్టింది. ఇందులో క్విడ్ ప్రోకో జరిగినట్టుగా ప్రభుత్వం ఆరోపించింది. బీఆర్ఎస్కు రూ.41 కోట్లను ఎన్నికల బాండ్ల రూపంలో గ్రీన్ కో సంస్థ ముట్టచెప్పినట్టు వెల్లడించింది. గ్రీన్ కో కంపెనీ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి కోట్ల రూపాయల లబ్ధి చేకూరినట్లు వెల్లడించింది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో రూ.41 కోట్లను గ్రీన్ కో కంపెనీ చెల్లించిందని, గ్రీన్ కో, దాని అనుబంధ సంస్థలు బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో చందాలు ఇచ్చినట్లు సమాచారం. రేసుకు సంబంధించిన చర్చలు మొదలయినప్పటి నుంచే ఎన్నికల బాండ్లను గ్రీన్ కో సంస్థ కొనుగోలు చేసినట్లు వెల్లడించింది.

2022, 8 ఏప్రిల్ నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లను కొనుగోలు చేసినట్లు సమాచారం. కాగా, గ్రీన్కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.

గ్రీన్కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చిందని,. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగిందని అన్నారు.. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్కో బాండ్లు ఇచ్చిందన్న విషయాన్ని కెటిఆర్ గుర్తు చేశారు.. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయిందని, దీంతో మరుసటి ఏడాది రేస్ స్పాన్సర్షిఫ్ నుంచి తప్పుకుందని వివరించారు.

అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని పేర్కొన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుందని కెటిఆర్ నిలదీశారు దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె విరమణ

### ఉపముఖ్యమంత్రి భట్టితో అసోసియేషన్ నేతల చర్చలు.. సమ్మె విరమణ తాత్కాలికమే

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత 28 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు, సిబ్బంది సమ్మెను విరమించారు. సోమవారం ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కతో సమగ్ర శిక్షా ఉద్యోగులతో అసోసియేషన్ నేతలు జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు ఎస్ఎస్ఏ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి తెలిపారు. సోమవారం ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, టీజీవో ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నేతలతో వారి సమస్యలపై చర్చలు జరిపారు. వారి సమస్యల్లో పే స్కెల్ అమలు గురించి కేబినెట్ సబ్ కమిటీ అతి తొందరలోనే నిర్ణయం తీసుకుంటుందని భట్టీ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. దాంతోపాటు మిగిలిన అంశాలు వెంటనే విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, ఎస్ఎస్ఏ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్కి పంపించి ఆమోదయోగ్యం అయ్యేలా చేస్తామని.. సమ్మె కాలంలో వేతనం ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని.. తప్పకుండా త్వరలోనే మా న్యాయమైన డిమాండ్లన్నిటిని పరిష్కరిస్తారని ఉప ముఖ్య మంత్రి అన్నారని.. ప్రతి సమస్యను ప్రభుత్వం పరిష్కరిస్తుందని నమ్ముతూ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి తెలిపారు. చర్చల్లో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ చారి, ముఖ్య సలహాదారులు శ్రీధర్ రెడ్డి, పాషా, కోశాధికారి దుర్గం శ్రీనివాస్ తెలిపారు.

### ఎక్స్ వేదికగా విద్యాకమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి కౌంటర్

## విద్యను సర్వనాశనం చేసింది కెసిఆరే!

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యను సర్వనాశనం చేసింది మాజీ ముఖ్య మంత్రి కేసీఆరేనని తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. బీఆర్ఎస్ నేత మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై ఆకునూరి మురళీ ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడితో కాదని.. బీఆర్ఎస్కు విద్యను అప్పగించాలంటూ ఆ పార్టీ నాయకుడు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా కౌంటర్ వేశారు. బీఆర్ఎస్కు విద్యను అప్పచెప్పాలా? విద్యను సర్వనాశనం చేసింది కేసీఆర్ కాదా? అని మండిపడ్డారు. కేసీఆర్ పాలన స్వర్ణయుగమా? మరి నీ పాత స్టేట్మెంట్లు చూడు ఒకసారి.. జోకర్ అవుతున్నావు ప్రవీణ్ నీవు.. అంటూ చురకలంటించారు. గింతగనం దిగజారుతావు అనుకోలేదని.. ఐపీఎస్ పరువు నిలబెట్టు అని హితవు పలికారు ఆకునూరి మురళీ. అధికారం కొరకు గిట్లాంటి అబద్ధపు చెత్త రాజకీయాలు చెయ్యాలా? ఎవడి దగ్గర నేర్చుకుంటున్నావు ఈ ఫాల్తూ రాజకీయాలు.. నవ్వుకుంటున్నారు ఎట్లాంటి ప్రవీణ్ ఎట్లా అయ్యిండని.. ఎక్స్ వేదికగా కౌంటర్ ఇస్తూ మండిపడ్డారు. ఈ మాటలు చెప్పినందుకు నా మీదకు అబద్దాలతో దింపు నీ పింకీ సోషల్ మీడియా పెయిడ్ బ్యాచ్ను అంటూ కూడా మురళి అదే ఎక్స్ పోస్టులో వ్యంగ్యాస్త్రాలు వేశారు.

## భారతీయ ప్రమాణాల బ్యూరోతో ఎన్ఐటి వరంగల్ ఎంఓయు

### వర్చువల్గా పాల్గొన్న కేంద్ర వినియోగదారుల శాఖ మంత్రి ప్రహ్లాద్జోషి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** భారతీయ ప్రమాణాల రూపకల్పన, పరిశోధనలో సాంకేతిక విద్యార్థులను భాగం చేసేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బిఐఎస్)తో ఎన్ఐటీ వరంగల్ అవగాహన ఒప్పందం చేసుకుంది. సోమవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ 78వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆన్లైన్ వేదికగా పాల్గొన్న కేంద్ర వినియోగదారుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, వినియోగదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖారే, బిఐఎస్ డిజి ప్రమోద్ కుమార్ తివారీ సమక్షంలో బిఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ పివి శ్రీకాంత్, ఎన్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యాధర్ సుభూధి ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బిఐఎస్ డైరెక్టర్ పివి శ్రీకాంత్ మాట్లాడతూ.. 78 ఏళ్లుగా భారతీయ ప్రమాణాల రూప కల్పనలో బిఐఎస్ విశేష సేవలందిస్తుందని.. ఐఎస్ఐ మార్కు, బంగారు ఆభరణాలకు హాల్మార్కు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు రిజిస్ట్రేషన్ మార్కుల ద్వారా వినియోగ దారులకు భరోసా నిస్తోందన్నారు. ప్ర మాణాల గురించి విద్యా ర్థులకు విస్తృత అవగా హన కల్పించేందుకు, సాంకేతిక పరిశోధనల్లో భాగం చేసేందుకు దేశవ్యాప్తంగా ప్రఖ్యాత విశ్వవిద్యాలతో బిఐఎస్ ఒప్పందం చేసుకుం టుందన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఎన్ఐటి విద్యార్థులకు ప్రమాణాల రూపకల్పనతో పాటు సాంకేతిక కమిటీల్లో సభ్యులుగా చేరేందుకూ అవకాశం కల్పిస్తామన్నారు. కళాశాల కేంద్రంగా పరిశోధనలు చేసేందుకూ సహకరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీనివాసాచార్య, రతీష్ కుమార్, వేణు వినోద్, శిరీష్, శ్రీనివాసరావు, బీఐఎస్ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, ఎస్పీఓ అభిసాయి ఇట్ట తదితరులు పాల్గొన్నారు.




# యేడాదిలోనే రూ.53వేల కోట్లు ఖర్చు చేశాం

### బిఆర్ఎస్ పదేళ్లలో వ్యయం చేసింది రూ. 85వేల కోట్లే!

### భువనగిరి ఎంపి చామల కిరణ్కుమార్రెడ్డి ఇష్టాగోష్టి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క యేడాదిలోనే 53వేల కోట్లు ఖర్చుచేశామని బిఆర్ఎస్ మాత్రం పదేళ్ళలో రూ.85 వేల కోట్లు వ్యయం చేసిందని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్రెడ్డిఅన్నారు. న్యూఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ కాంగ్రెస్ నిబద్ధతకు ఇదే నిదర్శనమని బిఆర్ఎస్ ఏడాదికి ఖర్చు చేసింది సగటున రూ. 7 వేల కోట్లు దాటలేదని ఆయన అపహాస్యంచేశారు. బడా బాబులకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ది చేకూర్చేందుకే కొండలు గుట్టలకు రైతుబంధు పథకం కింద నగదును బ్యాంకు ఖాతాల్లో వేసి 20 వేల కోట్లు వృధా చేశార ఆవేదన చెందారు.హామీల అమలు చేయలేకపోవడానికి బిఆరెస్ చీకటి జీవోలే కారణమని ఆయన ఆపాదించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీసేలా కెసిఆర్ 10 ఏళ్ల పాలన సాగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ బిఆర్ఎస్ కు రైతులపై మాట్లాడే అర్హతలేదు.రూ.55 కోట్లు అక్రమంగా విదేశీ కంపెనీకి పంపిస్తే, ఈడీ విచారణకు పిలిస్తే కేటీఆర్ డ్రామాలు ఆడుతున్నాడు.సోషల్ మీడియాలో చిల్లర ప్రచారాలు. రేవంత్ రెడ్డి నిజాం నవాబు లా వ్యవహరించడం లేదు, మా మంత్రులు నిలబడలేదని ఇష్టరీతిన ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులను మీ ఇంటి కాడ అటెండర్లుగా చూశారు, మా సీఎం రేవంత్ ఆ సంస్కృతి కాదు.సోషల్ మీడియా ద్వారా సీఎం ను చిన్నబుచ్చే కుట్ర కేటీఆరే చేస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లోని యాంకర్లకు సీఎంలు ఎవరో తెలవని స్థితిలో ఉన్నారా?రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని చామల కిరణ్ ధీమావ్యక్తం చేశారు.

అబద్ధపు ప్రచారాలను గమనించాలని కోరారు. కేంద్రం సాగు చేసే రైతులకు ఎన్ని ఎక రాలు ఉన్న ఇచ్చేది 6 వేలు మాత్రమే అని ఆయన గుర్తుచేశారు.

రైతుల పై బీజేపీ నేతలకు ప్రేమ ఉంటే రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలను మోడీని ఒప్పించి దేశమంతా అమలు చేయిం చాలని ఆయన డిమాండ్ చేశారు.రాజకీయ నేతలు రాజకీయాలు చేసేందుకు చెప్పే ప్రచారాలను నమ్మకుండ ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరారు.20 వేల కోట్లు రోడ్లకు, పాడవు బద్ధ భూములకు, బిల్డింగ్ లకు ఎందుకు ఇచ్చారో కేటీఆర్ చెప్పాలి అని నిలదీశారు. ప్రజలే కేటీఆర్ కు గుణపాఠం చెప్తారు.వరి వేస్తే ఉరి అని నిబంధనలు పెట్టిన

## సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిప్ దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పెంపు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఇబిసి, దివ్యాంగ విద్యార్థుల ఉపకార వేతనాలు, బోధన రుసుములకు సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల గడువు పొడిగిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్షిప్లు, బోధన రుసుముల నిమిత్తం మార్చి 31వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోచ్చని పేర్కొన్నారు. కాగా 2024–25 విద్యాసంవత్సరానికి సంబంధించి సెప్టెంబరు 1 నుండి డిసెంబరు 31వ తేదీ వరకూ ఈపాస్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈసారి దరఖాస్తులు తక్కువగా వచ్చినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి 7,44,060 మంది రెన్యువల్ విద్యార్థులు ఉంటే, దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగిసిన నాటికి 4,08,171 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కొత్తగా వివిధ కోర్సుల్లో చేరిన వారు రాష్ట్ర వ్యాప్తంగా 4,83,254 మంది విద్యార్థులు ఉండగా, వారిలోనూ కేవలం 1,39,044 మందే కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.దీంతో సాంఘిక సంక్షేమ శాఖ దరఖాస్తు గడువును మార్చి 31వరకూ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

## కెటిఆర్వి వేల కోట్ల అవినీతి కుంభకోణాలు

### లాయర్లతో ఇడి విచారణకు వెళ్లినా.. కవితకు తప్పని జైలు

### మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్రెడ్డి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** మున్సిపల్ మంత్రిగా కెటిఆర్ వేల కోట్ల అవినీతి కుంభకోణాలు చేయడమే కాకుండా ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో రూ. 600 కోట్ల కుంభకోణంలో ఆయనకు కీలకపాత్ర ఉందని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్రెడ్డి ఆరోపించారు. సోమవారం సిఎల్పి కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో కేటీఆర్ ఇమడలేకపోతున్నాడని విమర్శించారు. కేటీఆర్ స్వయంప్రకాశిత నేతకాదు, కేటీఆర్ గోల్డెన్ స్పూన్ రాజకీయ నాయకుడు.. ఇతరులపైన ఆధారపడి కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారుని ఎద్దేవా చేశారు. ఎసిబి కేసును లొట్టపీసు కేసు అన్న కేటీఆర్కు విచారణలో పక్కన లాయర్ ఎందుకు? అని యెన్నం నిలదీశారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో అనేక ఉల్లంఘనలు ఉన్నాయని అన్నారు. ఫార్ములా అవినీతిపై విచారణ జరిపించాలని హరీశ్రావు అసెంబ్లీలో చేసిన డిమాండ్ ఆధారంగానే చర్యలు మొదలయ్యాయని గుర్తుచేశారు. ఇంటిపైన డ్రోన్ ఎగురవేసినందుకు అప్పట్లో రేవంత్రెడ్డిని 14రోజులు జైలు పంపించారని తెలిపారు. సిరిసిల్ల లో కేటీఆర్ అనుచరులు ఆక్రమించుకున్న భూములు వెనక్కి ఇస్తున్నారు. కవిత వెంట లాయర్లు విచారణకు ఢిల్లీ వెళ్లినా ఆమె తీహార్ జైలుకు వెళ్లక తప్పలేదని గుర్తుచేశారు.చట్టానికి లోబడి కేటీఆర్ విచారణకు హాజరుకావాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

## వర్గీకరణకు బిసిల మద్దతు కొండంత శక్తి

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, జనవరి 6,ప్రభాతవార్త:** వర్గీకరణను బిసిల మద్దతు తెలపడం వల్ల తమకు కొండంత శక్తిని ఇస్తుందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా బిసి కళానేతలు, నిరుద్యోగ కళాకారులు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే శక్తులపైనే మన పోరాటమని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. బీసీ సామాజిక వర్గం అండగా నిలవడం తమకు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం ఎవరికి వ్యతిరేకంగా సాగలేదని కేవలం మాదిగలు మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలనేది తమ లక్ష్యమన్నారు. పోరాడి వర్గీకరణను సాధించుకున్నప్పటికీ అమలు చేయించుకోలేని స్థితిలో ఉండడం ఆవేదన కలిగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్గీకరణ దిశగా జరుగుతున్న పోరాటాన్ని కొందరు తప్పుడు ధోరణిలో ప్రచారం చేస్తున్నారని అయినప్పటికీ వర్గీకరణ ను సాధించుకునే వరకు తమ పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు. తమ లక్ష్యాలను సాధించుకునేందుకు ఫిబ్రవరి 7న వెయ్యి గొంతుకలు లక్ష డబ్బులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

# ఆందోళన వద్దు.. మేమున్నాం

### ప్రజావాణి ఫిర్యాదుదారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్

### మూడు వారాల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ

### తొలిరోజు ఉదయం 11 నుంచి రాత్రి వరకు సాగిన గ్రీవెన్స్.. మొత్తం 83 ఫిర్యాదుల స్వీకరణ

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రతి సోమవారం తలపెట్టిన ప్రజా వాణిలో భాగంగా మొదటి రోజు మొత్తం 83ఫిర్యాదులు అందాయి. ఉదయం 11 గంటలకు మొదలైన గ్రీవెన్స్ రాత్రి వరకూ సాగింది. కమిషనర్ రంగనాథ్ నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. మొదటగా కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారులకు టోకెన్లు అందజేసి విజిటింగ్ రూంలో కూర్చోబెట్టి వరుస క్రమంలో ఫిర్యాదుల స్వీకరణ చేపట్టారు. ఒకొక్క ఫిర్యాదు దారుడితో సుమారు 5నుంచి 10నిమిషాల వరకు కమిషనర్ మాట్లాడారు. సమస్య ఏమిటి..? ఏ ప్రాంతానికి చెందింది..? తెలుసుకుని అప్పటికప్పుడే స్థానిక అధికారులతో మాట్లాడి సమస్యను వివరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఔటర్ రింగ్రోడ్డు పరిధి దాటి ఇతర జిల్లాల నుంచి కూడా ఫిర్యాదులు రాగా తమ పరిధిలో లేదని నచ్చజెప్పి వెనక్కి పంపించారు. ప్రతి ఫిర్యాదుపై అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్ళి వారం రోజుల్లో ఆఫిర్యాదుకు సంబంధించిన పూర్తి నివేదిక కావాలంటూ ఆదేశాలు జారీ చేశారు.

**ప్రతి ఫిర్యాదుకు 3 వారాల గడువు..**

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ప్రతిఒక్కరికి 3వారాల గడవు ఇవ్వాలని ఆతర్వాత మీఫిర్యాదుపై స్పందన ఉంటుందంటూ కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు. నేరుగా హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ఈసందర్భంగా సామాన్యుల నుంచి ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులు, ఆర్మీ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఇలా అన్ని వర్గాల నుంచి నేరుగా కమిషనర్కి ఫిర్యాదులు అందజేశారు.

**చెరువులు, పార్కులు, రహదారుల కబ్జాపైనే..**

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల్లో ఎక్కువగా చెరువులు, పార్కులు,రహదారుల కబ్జాపైనే ఉన్నాయి. ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కొంతమంది స్థానికులు కాజేస్తున్నారంటూ అందుకు సంబంధించిన ఆధారిత పత్రాలతో ఫిర్యాదులు చేవారు. పలుప్రాంతాల్లో పాత లే ఔట్లను పక్కన పెట్టి.. ఫోర్జరీ లే ఔట్లతో పార్కులను, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాజేసినట్లు ఫిర్యాదు చేశారు. తనకు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలంతో పాటు.. పార్కు స్థలాన్ని కూడా స్థానికంగా ఉన్న ఓ మహిళ కాజేసిందని.. స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని 1971లో ఇండో -పాక్ వార్లో నేరుగా పాల్గొన్న విశ్రాంత సైనికుడు పి. సీతారామరాజు ఫిర్యాదు చేశారు. జవహర్నగర్లో ప్రభుత్వ భూమిని నోటరీ చేసి అమ్మేస్తున్నారని.. మొత్తం 6 వేలఎకరాలకు గాను 2500 ఎకరాలు మాత్రమే మిగిలి ఉందని.. దీనిని కూడా ప్లాట్లు చేసి అక్రమ లే ఔట్తో అమ్మేస్తున్నారని తాజాగా 15 ఎకరాల స్థలాన్ని స్థానికంగా ఉన్న వ్యక్తి కాజయాలనిప్రయత్నిస్తున్నారని ముఖేష్కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ నాలాకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని 60 గజాల ప్లాట్లు చేసి



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్


అమ్మేస్తున్నారని.. వరద నీరు వచ్చి చేరే లోతట్టు ప్రాంతంలో పేదవారు ఇల్లు కొనుక్కొని మోసపోతున్నారని.. వెంటనే ఆపాలంటూ ఉప్పల్ నియోజకవర్గం చిలకానగర్ కార్పొరేటర్ భర్త ప్రవీణ్ ముదిరాజ్ హైడ్రా కమిషనర్కు ఫిర్యాదు చేశారు. మియాపూర్ పరిసర ప్రాంతాల్లోని బక్షికుంట, రేగుల కుంటలను సుందరీకరిస్తే ఆయా చెరువుల్లోకి మురుగు నీటిని వదిలేస్తున్నారని చందానగర్కు చెందిన ప్రజా సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. అక్కడ ఉన్న గేటెడ్ కమ్యూనిటీకి చెందిన వారు ఎస్టీపీ(సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) ద్వారా మురుగును శుభ్రం చేయకుండానేరుగా చెరువులోకి వదిలేయడంతో రూ. కోట్లు ఖర్చు చేసి కాపాడిన చెరువు మళ్లీ దుర్గంధంగా మారుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు.

7-1pg10.qxd:7-1pg10.qxd 01/01/01 7:11 AM Page 1



# బ్రిస్బేన్ ఓపెన్ టోర్నీ విజేత సబలెంకా

**ఢిల్లీ:** గత ఏడాదిని ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌తో ముగించిన బెలారస్ టెన్నిస్ స్టార్ సబలెంకా కొత్త ఏడాదిని టైటిల్‌తో ఆరంభించింది. బ్రిస్బేన్‌లో ముగిసిన మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూ టీఏ) బ్రిస్బేన్ ఓపెన్-500 టోర్నీలో టాప్ సీడ్ సబలెంకా విజేతగా నిలిచింది. హోరాహోరీగా సాగిన సింగిల్స్ ఫైనల్లో సబలెంకా 4-6, 6-3, 6-2తో ప్రపంచ 107వ ర్యాంకర్, రష్యాకు చెందిన క్వాలిఫయర్ పొలీనా కుదెర్మెతోవాపై గెలిచింది. విజేతగా నిలిచిన సబలెంకాకు 1,92,475 డాలర్ల ( భారత్ కరెన్సీలో 1 కోటీ 65 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీతోపాటు 500 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కుదెర్మెతోవాతో జరిగిన తుదిపోరులో సబలెంకా తొలి సెట్టు కోల్పోయినా, నెమ్మదిగా తేరుకొని ఆ తర్వాత వరుసగా రెండు సెట్లను సొంతం చేసుకుంది. 1 గంట 47 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సబలెంకా ఐదు ఏస్లు సంధించింది. తన సర్వీసును మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీసును ఆరు సార్లు బ్రేక్ చేసింది. కుదెర్‌మెతోవా ఆరు ఏస్‌లు సంధించినా, తొమ్మిది డబుల్ ఫాల్ట్‌లు చేసి మూల్యం చెల్లించుకుంది. టోర్నీ మొత్తంలో కేవలం ఒక సెట్టును కోల్పోయిన సబలెంకా తాజా విజయంతో కెరీర్‌లో 18వ సింగిల్స్ టైటి ల్సును దక్కించుకుంది. సీజన్ తొలి గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సబలెంకా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది.



టైటిల్‌తో సీజన్ ప్రారంభించిన టెన్నిస్ స్టార్

## ఎటిపి టెన్నిస్ టోర్నీలో మెయిన్ డ్రాకు సుమిత్ అర్హత

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌లోని ఏఎస్‌బీ క్లాసిక్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టోర్నీలో భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నాగల్ మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. అక్లాండ్‌లో జరిగిన అర్హత రౌండ్ పోరులో నాగల్ 76 (5), 63తో ఫ్రాన్స్‌కు చెందిన అడ్రియన్ మనారినోపై అద్భుత విజయం సాధించాడు. ఏటీపీ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం 98వ ర్యాంక్‌లో ఉన్న నాగల్ తనకంటే మెరుగైన ర్యాంక్ (66)లో ఉన్న అడ్రియన్‌ను మట్టి కరిపించాడు. ఇటీవల పలు జరిగిన పలు టోర్నీల్లో మొదటి రౌండ్లలోనే నిష్క్రమించిన నాగల్, సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు ముందు మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.





## ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు

### కెప్టెన్‌గా స్మృతి మంధాన

**ఢిల్లీ:** భారత్, ఐర్లాండ్ మధ్య రాజ్‌కోట్‌లో మహిళల మూడు వన్డే సిరీస్ జరగనుంది. ఈ మహిళల వన్డే మ్యాచ్‌లన్నీ రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో జరుగుతాయి. జనవరి 10 నుంచి రాజ్‌కోట్‌లో భారత్, ఐర్లాండ్ మధ్య సిరీస్ జరగనుంది. ఆ తర్వాత చివరి రెండు మ్యాచ్‌లు జనవరి 12, 15 తేదీల్లో జరగనున్నాయి. ఐర్లాండ్‌తో జరిగే వన్డేల సిరీస్‌కు భారత మహిళా జట్టు ఖరారైంది. స్మృతి మంధాన కెప్టెన్సీలోని ఈ సిరీస్‌కు దీప్తి శర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, స్టార్ బౌలర్ రేణుకా సింగ్ ఠాకూర్‌లను ఈ సిరీస్‌కు దూరంగా ఉంచారు. భారత్ ఇటీవల స్వదేశంలో వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. వీరి స్థానంలో సయాలీ సత్‌ఘరే కొత్త ముఖాన్ని చేర్చారు. ముంబైకి చెందిన ఈ ఆల్‌రౌండర్, గత ఏడాది ఇండియా ఎతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. సయాలీతో పాటు రాఘవి బిషప్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసే అవకాశం ఉంది. వెస్టిండీస్‌తో ఆడిన టీమిండియా ఆటగాళ్ల నుంచి హర్మన్‌ప్రీత్, రేణుక మాత్రమే తప్పుకున్నారు. గత నెలలో వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ మోకాలికి గాయమైంది. ఈ గాయం కారణంగా ఆమె తొలి రెండు టీ20 మ్యాచ్‌లు ఆడలేకపోయింది. ఆమె మూడో టీ20లో తిరిగి జట్టులోకి వచ్చింది. ఆ తర్వాత 3 మ్యాచ్‌ల సిరీస్‌లో జట్టుకు నాయకత్వం వహించింది. కాగా ఈ ఏడాది మహిళల ప్రపంచ కప్-2025కి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. దీనికి ముందు స్వదేశంలో రెండు వన్డే సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో ఐర్లాండ్ మొదటిది. ఆ తర్వాత ఫిబ్రవరిలో జరిగే మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆటగాళ్లు బిజీ కానున్నారు. ఇక జూన్, జూలైలో టీ20, వన్డే సిరీస్‌ల కోసం ఇంగ్లండ్‌లో పర్యటించాల్సి ఉంది. తదుపరి సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ని కలిగి ఉంది. దీని తర్వాత ప్రపంచ కప్‌నకు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అక్టోబర్‌లో ఈ టోర్నీ జరగాల్సి ఉంది. ఇక భారత మహిళల క్రికెట్ జట్టులో స్మృతి మంధాన (కెప్టెన్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, ఉమా చెత్రీ (కీపర్), రిచా ఘోష్ (కీపర్), తేజల్ హస్బానిస్, రాఘవి బిష్త్, మిన్ను మణి, ప్రియా మిశ్రా, తనుజా కన్వర్, టిటాస్ సాధు , సైమా ఠాకోర్, సయాలీ సత్ఘరే ఉన్నారు.

# జీరోలైన స్టార్ ప్లేయర్స్

## సిడ్నీ ఘోర వైఫల్యంపై పోస్టుమార్టం

## టీమిండియా ఓటమికి బాధ్యులెవరు?

**ఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కీలకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీలో ఆస్ట్రేలియా 3-1 తేడాతో విజయం సాధించింది. ఈ సిరీస్‌ను నిలబెట్టుకోవడంలో టీమిండియా ఘోరంగా విఫలమైంది. జట్టు పేలవ ప్రదర్శనకు బ్యాటింగ్ విభాగమే ప్రధాన కారణం. మొత్తం సిరీస్‌లో టీమిండియా పేసర్లు ఇచ్చిన ఫైట్‌ను బ్యాటింగ్ విభాగం ఇవ్వలేదు. తద్వారా ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌ను వరుసగా



మూడోసారి గెలుచుకోవడంలో భారత జట్టు విఫలమైంది. ఈసారి సిడ్నీ టెస్టులో వైఫల్యంపై పోస్టుమార్టం జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓపెనర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. జైస్వాల్, కేఎల్ రాహుల్ రెండు ఇన్నింగ్స్‌లోనూ శుభారంభం అందించలేకపోయారు. యశస్వి 10, 22 పరుగులు చేయగా, రాహుల్ 4, 13 పరుగులు మాత్రమే చేశారు. కాగా, ఈ సిరీస్‌లో రాహుల్ ఓపెనర్‌గా ఆకట్టుకోగా, అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు యశస్వి. అతడు ఐదు టెస్టుల్లో 391 పరుగులు చేశాడు. స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా సిడ్నీలో అట్లర్ ఫ్లాప్ అయ్యాడు. ఈ మ్యాచులో 17, 6 పరుగులు మాత్రమే చేసి ఆస్ట్రేలియాకు ఆధిపత్యం చెలాయించే అవకాశం ఇచ్చాడు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో కోహ్లీ సెంచరీ చేసినా, ఆ తర్వాత నిలకడను కొనసాగించలేకపోయాడు. ఈ క్రమంలో సిరీస్లో 23.75 సగటుతో 190 పరుగులు మాత్రమే చేశాడు. ఈ యావరేజ్ కోహ్లీ ఆటతీరు క్షీ ణించడాన్ని చూపిస్తోంది. న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా కోహ్లీ ఆకట్టుకోలేదు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ సిడ్నీలో రెగ్యులర్‌గా ఆడకపోవడం చర్చనీయాంశమైంది. అయితే ప్లేయింగ్ ఎలెవన్లో రోహిత్ స్థానంలో వచ్చిన శుభమన్ గిల్ అద్భుతంగా ఏమీ రాణించలేకపోయాడు. వన్ డౌన్ తర్వాత మొదటి ఇన్నింగ్స్‌లో 20 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 13 పరుగులు మాత్రమే చేశాడు. శుభమన్ విఫలమవడంతో భారత జట్టులో ఒత్తిడి మరింత పెరిగింది. మూడు టెస్టులు ఆడే అవకాశం లభించినా కానీ 93 పరుగులు మాత్రమే చేశాడు. ఇక అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సిడ్నీలో పూర్తిగా విఫలమయ్యాడు. బంతితో లేదా బ్యాట్‌తో ఎలాంటి ప్రత్యేక ముద్ర వేయలేకపోయాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 13 పరుగులు చేశాడు. మూడో రోజు జడేజా కేవలం 5 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా నిష్ఫలంగా మారిపోయాడు. ఆయన మొత్తం 26 పరుగులు మాత్రమే చేశాడు. మూడో రోజు నాల్గో ఇన్నింగ్స్‌లో ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను భారత్ బాగా కోల్పోయింది. అతడు ఫిట్‌గా లేనందున బౌలింగ్‌కు దూరంగా ఉంటంతో, ఆస్ట్రేలియా తన లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. రెండో రోజు లంచ్ విరామం తర్వాత బుమ్రా మైదానంలోకి రాలేదు. మరుసటి రోజు బ్యాటింగ్‌కు వచ్చిన ఖాతా తెరవలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు తీశాడు. బుమ్రా తన మొత్తం ఆస్ట్రేలియా పర్యటనలో ఈ సిరీస్‌లో 32 వికెట్లు పడగొట్టాడు. ఇది అత్యధికం. పెర్త్ టెస్టులో జట్టుకు నాయకత్వం వహించగా, భారత్ 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. రోహిత్ గైర్హాజరీలో బుమ్రా సిడ్నీలో తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పుడు వీటన్నింటినీ భారత్ క్రికెట్ బోర్డు పరిశీలనలోకి తీసుకుని టీమిండియాలో పలు కీలక మార్పులు చేసే దిశగా కసరత్తు చేస్తోంది.



## దేశవాళీ వన్డే టోర్నీ చివరి లీగ్‌లో..


## విజయంతో ముగించిన హైదరాబాద్

### 8 వికెట్ల తేడాతో అరుణాచల్ ఓటమి

**ఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్‌ను హైదరాబాద్ జట్టు విజయంతో ముగించింది. అహ్మదాబాద్‌లో జరిగిన గ్రూప్ సిచివరి లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ 8 వికెట్ల తేడాతో అరుణాచల్‌ప్రదేశ్ జట్టును ఓడించింది. టాస్‌గెలిచిన హైదరాబాద్ బౌలింగ్ ఎంచుకోగా తొలుత బ్యాటింగ్‌కు దిగిన అరుణాచల్‌ప్రదేశ్ 28.3 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. హైదరాబాద్ ఎడంచేతి వాటం స్పిన్నర్లు తనయ్ త్యాగరాజన్ 32 పరుగులిచ్చి 5 వికెట్లు, గంగం అనికేత్ 14 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి అరుణాచల్‌ప్రదేశ్‌ను దెబ్బ కొట్టారు. మరో వికెట్ పేసర్ చామా మిలిందుకు లభించింది. అరుణాచల్ జట్టుతో సిద్ధార్థ్ బలోడి (29; 5 ఫోర్లు), ధ్రువ్ సోని (20; 3 ఫోర్లు), బిక్కీ కుమార్ (15; 3 ఫోర్లు) మినహా ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. 97 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ 12 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసి గెలిచింది. తన్మయ్ అగర్వాల్ (19 బంతుల్లో 22; 3 ఫోర్లు, 1 సిక్స్), కనాలా నితేశ్ (16 బంతుల్లో 15; 2 ఫోర్లు) అవుటయ్యారు. పట్కొరి నితేశ్ (31 బంతుల్లో 29 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్), హిమతేజ (12 బంతుల్లో 21 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్సులు) అజేయంగా నిలిచారు. తనయ్ త్యాగరాజన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. కాగా ఎనిమిది జట్లున్న గ్రూప్ సిలో హైదరాబాద్ జట్టు 7 మ్యాచ్‌లు ఆడగా, 4 ఇంటిలో గెలిచి, 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. 16 పాయింట్లతో 4వ స్థానంలో నిలిచి నాకౌట్ దశకు అర్హత సాధించలేకపోయింది. నాగాలాండ్, పుదుచ్చేరి, కర్ణాటక, అరుణాచల్‌ప్రదేశ్ జట్లపై నెగ్గిన హైదరాబాద్, ముంబై, సౌరాష్ట్ర, పంజాబ్ జట్ల చేతుల్లో ఓడిపోయింది. ఓవరాల్‌గా ఈ టోర్నీలో హైదరాబాద్ తరపున బ్యాటింగ్ విభాగంలో అరవెల్లి అవనీశ్‌రావు 241 పరుగులు, 1 సెంచరీ, 2 అర్థ సెంచరీలు, తన్మయ్ అగార్వాల్ 227 పరుగులు, 2 అర్థ సెంచరీలు, వరుణ్‌గౌడ్ 203 పరుగులు, 1 సెంచరీ, 1 అర్థ సెంచరీ చేసి ఆకట్టుకున్నారు. ఇక హైదరాబాద్ జట్టు బౌలింగ్ విషయానికి వస్తే చామా మిలింద్ 12 వికెట్లు, తనయ్ త్యాగరాజన్ 11 వికెట్లు పడగొట్టగా, అనికేత్, శరణు నిశాంత్, ముదస్సిర్ 7 వికెట్లు చొప్పున దక్కించుకున్నారు.

# ఐటీ ఉద్యోగులకు టాప్ 2 కంపెనీల షాక్

**ముంబై, జనవరి 6:** దేశంలో రెండవ అతిపెద్ద ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ వార్షిక వేతనాల పెంపును ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి వాయిదా వేసింది. బెంగళూరుకు చెందిన ఈ కంపెనీ చివరి సారిగా 2023 నవంబరులో జీతాల పెంపును అమలు చేసింది. సాధారణంగా సంవత్సరం ప్రారంభంలో అమలు కావాల్సిన వేతన పెంపు ఆలస్యం కావడం ప్రపంచ డిమాండ్ వాతావరణంలో ప్రత్యేకించి ఐటి సేవల రంగంలో విస్తృత అనిశ్చితిని ప్రతిబింబిస్తోంది. బలహీనమైన విచక్షణ వ్యయం, క్లయింట్ బడ్జెట్ల ఆలస్యం, కొనసాగుతున్న స్థూల ఆర్థిక అనిశ్చితితో ఐటి కంపెనీలు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి వాతావరణంలో పోటీ కంపెనీలపై హెచ్‌సిఎల్ టెక్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఎల్అండ్‌టి టెక్ సర్వీసెస్ కూడా ఖర్చులను తగ్గించుకునేందుకు, లాభదాయకతను కొనసాగించడానికి రెండవ త్రైమాసికంలో జీతం ఇంక్రిమెంట్‌లను దాటవేశాయి. నాలుగవ త్రైమాసికంలో అక్టోబరు 17న దశల వారీగా వేతనాల పెంపుదలకు ప్లాన్ చేస్తున్నట్లు ఇన్ఫోసిస్ తెలిపింది. అందులో కొంత భాగం జనవరిలో



అమలులోకి వస్తుందని, మిగిలినది ఏప్రిల్‌లో అమలులోకి వస్తుందని రెండవ త్రైమాసిక ఫలితాల తర్వాత విలేకరుల సమావేశంలో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జయేష్ సంఘ్‌రాజ్కా తెలిపారు. రెండవ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ నికర లాభం త్రైమాసికానికి 2.2శాతం పెరిగి రూ.6,506 కోట్లకు చేరుకుంది. తక్కువ ఆన్‌సైట్ ఖర్చులు, మెరుగైన వినియోగ రేట్లు, మెరుగైన కార్యాచరణ సామర్థ్యాల కారణంగా మార్జిన్‌లు 10 బేసిస్ పాయింట్ల మేర మెరుగయ్యాయి. సాధారణంగా ఐటి రంగంలో పనిచేసే ఉద్యోగులకు మంచి జీతాలు ఉంటాయి. అయితే ఇక్కడ కూడా ఉన్నతస్థాయి అధికారులకు, ప్రారంభ స్థాయి ఉద్యోగులకు మధ్య వేతనాల పెంపు విషయంలో భారీ వ్యత్యాసాలు ఉన్నాయి.

# ఇన్వెస్టర్ల సంపద రూ.12 లక్షల కోట్లు ఆవిరి

**ముంబై, జనవరి 6:** దలాల్ స్ట్రీట్‌లలో మరోసారి వైరస్ భయాలు మొదలయ్యా యి. దేశంలో హెచ్ఎంపీవీ కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాలు ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీల ను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 250కి చేరింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ నెలను దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీ ణించి రూ.439 లక్షల కోట్లకు చేరింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్ఎంపీవీని గుర్తుచేసుకున్న తరుణంలో సూచి పతనమయింది. అనంతరం భారీ నష్టాల్లోకి ఇదే 17081.62 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సూచి, చివరికి 1258.12



పాయింట్లు నష్టపోయి 77,964.99 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీసైతం 388.70 పాయింట్లు నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 3 పైసలు క్షీ ణించి రూ.85.82గా ఉంది. టైటాన్, సన్‌ఫార్మా షేర్లు మినహా అన్ని కంపెనీల షేర్లూ నష్టాల్లో ముగి సాయి. టాటా స్టీల్, ఎన్‌టిపిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొ రేషన్ షేర్లు విభాగం నష్టపోయాయి. బంగారం చెన్ను 2845 వద్ద కొనసాగుతోంది. చైనాలో వెలుగుచూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదుకావడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బెంగళూరులో 2, గుజరాత్‌లో ఒక కేసు నమోదైనట్లు వార్తలు రావడం కలకలం రేపింది. ఈ వార్తలు ప్రధానంగా సూచీలను పడేశాయి.ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. ఆ రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న చైనా సహా దేశాలపై టారిఫ్ భయం. దీంతో జపాన్ నిక్కీ, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. హెచ్‌ఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, టాటా స్టీల్ పతనమయ్యాయి.

# సిమెంట్‌పై జిఎస్‌టిని 18శాతానికి తగ్గించాలి

**న్యూఢిల్లీ, జనవరి 6:** దేశంలో నిర్మాణ రంగంలో సామగ్రి వినియోగం పెంచేందుకు ప్రభుత్వం సిమెంట్ జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతం తగ్గించాలని జేకే లక్ష్మీ సిమెంట్ విడుదల చేసింది. వచ్చే నెలలో ప్రవేశపెట్టబోయే 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో దీనికి సంబంధించిన విధానపరమైన చర్యలు కంపెనీ ప్రెసిడెంట్, డైరెక్టర్ అరుణ్ శుక్లా చెప్పారు. దేశీయంగా నిర్మాణాలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు సిమెంట్ తయారీ పెంచాల్సిన అవసరం ఏర్పడింది. ఇది సగటున 78 శాతం వార్షిక రేటుతో పెరుగుతుందని ఆయన తెలిపారు. ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన అరుణ్ శుక్లా, సిమెంట్‌పై జీఎస్టీని తగ్గించాలనే డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. భారత ఆర్థికవ్యవస్థ తోడ్పడే ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు సిమెంట్ అవసరం. ప్రస్తుతం ఉన్న సిమెంట్ వినియోగాన్ని పెంచాలని, అందుకోసం అమలు చేయాల్సిన అత్యధిక జీఎస్టీ నుంచి 18 ఏళ్లకు పరిమితం చేయడం జరిగిందని అరుణ్ శుక్లా వివరించారు. సిమెంట్ కాంక్రీట్ రోడ్లు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. భవిష్యత్తులో ఇవి తారు రోడ్ల కంటే ఎక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా మారనున్నాయని ఆయన అన్నారు. కాబట్టి పాలసీ విధానాల్లో మార్పులు చేసి సిమెంట్ వినియోగాన్ని పెంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.




# పర్సనల్ లోన్‌పై మారిన రూల్స్

**న్యూఢిల్లీ, జనవరి 6:** బ్యాంకింగ్ సేవలు డిజిటలైజేషన్ వేగంగా జరగటంతో ప్రజలకు ప్రస్తుతం లోన్స్ నుంచి పెట్టుబడుల వరకు అన్ని ఆర్థికపరమైన అంశాలు నిమిషాల్లో పూర్తి చేసుకుంటున్నారు. ఈ క్రమంలో చాలా మంది సులువుగా రుణ సౌకర్యాలను పొందుతున్న సంగతి తెలిసిందే. తాజాగా పర్సనల్ లోన్స్‌కి సంబంధించిన రూల్స్‌లో రిజర్వు బ్యాంక్ కీలక మార్పులను చేసింది. దీని వల్ల ఏకకాలంలో అనేక పర్సనల్ లోన్స్ పొందుతున్న వ్యక్తులకు ఇబ్బందులు పెరగవచ్చని తెలుస్తోంది. మార్చబడిన రూల్స్ ప్రకారం రుణం ఇచ్చే బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు అటువంటి ఖాతాదారుల క్రెడిట్ బ్యూరో రికార్డులను 15 రోజుల్లోగా అప్‌డేట్ చేయాల్సి ఉంటుందని రిజర్వు బ్యాంక్ వెల్లడించింది. గతంలో ఫైనాన్షియల్ సంస్థలు వీటిని నెలకు ఒకసారి అప్ డేట్ చేసేవి. ప్రస్తుతం కొత్త నిబంధనలు రుణగ్రహీతల నష్టాన్ని బాగా అంచనా వేసేందుకు దోహదపడుతోందని ఆర్బీఐ వెల్లడించింది. పర్సనల్ లోన్స్ విషయంలో ఒకటి కంటే ఎక్కువ రుణాలను కలిగి ఉన్న వ్యక్తి సదరు ఈఎంఐలు వేరువేరు తేదీల్లో ఉంటాయి. ఈ క్రమంలో వాయిదా చెల్లించటంలో విఫలమైనప్పుడు దీనికి సంబంధించిన సమాచారాన్ని నెలకు ఒకసారి క్రెడిట్ రికార్డుల్లోకి ఎక్కించటం ద్వారా ఆర్థిక సంస్థలు సమాచారాన్ని పొందటానికి 40 రోజులు సమయం పడుతుంది. దీనివల్ల వ్యక్తులు ఈ సమయంలో మరో ఫైనాన్స్ సంస్థ నుంచి ఈ కాలంలో రుణం పొందే అవకాశం ఉన్నందున ఆర్థిక సంస్థలపై ప్రభావం ఉంటుందని రిజర్వు బ్యాంక్ భావిస్తోంది. అందుకే తరుచుగా పర్సనల్ లోన్స్ తీసుకునే వ్యక్తుల విషయంలో వివరాలను 15 రోజులకు ఒకసారి అప్‌డేట్ చేయటం వల్ల జాప్యాలు తగ్గి డిఫాల్టర్ల వివరాలను బ్యాంకులు లేదా ఫైనాన్స్ సంస్థలు వెంటనే పొందటానికి వీలు ఉంటుందని, తద్వారా సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోగలవని రిజర్వు బ్యాంక్ భావిస్తోంది. వాస్తవానికి రుణాలను అందించే ఆర్థిక సంస్థలకు ఇది పెద్ద ప్రయోజనంగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే చాలా మంది రుణగ్రహీతలు పాత రుణాలను చెల్లించటం కోసం కొత్తగా మరో సంస్థ నుంచి రుణాన్ని పొందుతుంటారు. దీనిని ఎవర్ గ్రీనింగ్ అని పిలుస్తుంటారు. ఇలాంటి వ్యక్తులు రుణ చెల్లింపుల విషయంలో డిఫాల్ట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.




# స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ ఐపిఒ షురూ

**ముంబై, జనవరి 6:** స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ కంపెనీ ఐపీవో సోమవారం సాధారణ పెట్టుబడిదారుల కోసం తెరుచుకుంది. అయితే కేవలం కొన్ని గంటల్లోనే షేర్ల కొనుగోలుకు భారీగా దరఖాస్తులు రావటంతో తొలిరోజే పెట్టుబడిదారుల నుంచి భారీగా డిమాండ్ కనిపించింది. మొదటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు బెట్టింగ్‌ల సంఖ్య కంటే 5 రెట్లు ఎక్కువ పొందింది. ఇదే క్రమంలో గ్రేమార్కెట్లో కంపెనీ షేర్ల పనితీరును పరిశీలిస్తే ఒక్కో షేరుపై రూ.140 ప్రీమియం ధర పలుకుతోంది. జనవరి 8 వరకు బెట్టింగ్ వేసే ఇన్వెస్టర్ల కోసం అందుబాటులో ఉండనుంది. తాజాగా కంపెనీ తన ఐపీవో కోసం షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.133 నుంచి రూ.140గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కంపెనీ తన ఐపీవో లాట్ పరిమాణాన్ని 107 షేర్లుగా నిర్ణయించింది. ఐపీవోలో పాల్గొనాలనుకుంటున్న ఇన్వెస్టర్లు ఒక లాట్ కొనుగోలు కోసం కనీసం రూ.14,980 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి తన మూలధన అవసరాల కోసం రూ.410.05 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. అయితే ఇందులో రూ.210 కోట్లను తాజా ఈక్విటీ ద్వారా రైజ్ చేయాలని నిర్ణయించగా.. మిగిలిన మొత్తాన్ని ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించటం ద్వారా రైజ్ చేయాలని చూస్తోంది.




# వాణిజ్యం

## ఎంఎస్‌ఎంఇలకు తక్షణ రుణపరపతి

**న్యూఢిల్లీ, జనవరి 6:** ప్రభుత్వ బ్యాంక్ యాజమాన్యంలోని పంజాబ్ అండ్ సింధ్ తన డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా క్రెడిట్ సౌకర్యాలను పెంచాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల నుంచి ఎంఎస్ఎం రంగానికి రూ.25 లక్షల వరకు తక్షణ రుణ వసతి ప్రారంభించాలని యోచిస్తోంది. బ్యాంక్ ఇప్పటికే డిజిటల్ హోమ్ లోన్, వెహికల్ లోన్ స్కీమ్‌లను ప్రవేశపెట్టింది. ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 15 నిమిషాల్లోనే సూత్రప్రాయ ఆమోదం ఇస్తోంది. దీన్ని ఎంఎస్‌ఎంఈ రంగానికి కూడా విస్తరించనుంది. రిటైల్ విజయవంతంగా తక్షణ రుణ సదుపాయాన్ని అందిస్తాం. దీని తర్వాత మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎంఎస్‌ఎంఈ)లకు రూ.25 లక్షల వరకు రుణ పరిమితితో అం




దించాలని కోరుకుంటున్నాం. ఈ ఆటోమేటెడ్ లోన్ విధానం ద్వారా ప్రాసెసింగ్, దశలో మాన్యువల్ జోక్యాన్ని తొలగిస్తుంది. వేగంగా, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరుస్తుందని పంజాబ్ అండ్ సింధ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి మెహ్రా చెప్పారు. ఈ ప్రక్రియ అమలుకు అవసరమైన చర్యలు దాదాపు సిద్ధమయ్యాయి. ఈ నెలాఖరు నుంచి అందుబాటులోకి తీసుకొస్తామని రవి మెహ్రా అన్నారు. వచ్చే నెల నుంచి డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) అందించడం, రెన్యూవల్ ప్రక్రియను ప్రారంభించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రెడిట్ కార్డు కింద ఒక రైతుకు పూచీకత్తు రూ.2 లక్షల వరకు ఆయన రుణాలివ్వనున్నట్లు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps